
8వ పేజీలో...


## ప్రభుత్వాసుపత్రులలో సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలి

జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

గురువారం 23, జనవరి 2025 16 పేజీలు





# పంచాయతీ ఎన్నికల్లో ఒంటరి పోరుకు..

# బీజేపీ సమాయత్తం

2 లో..

- కొనసాగుతున్న మండల అధ్యక్షుల ఎన్నిక
- ప్రభుత్వ వైఫల్యాలపై విస్తృత ప్రచారం
- స్థానిక ఎన్నికల్లో బీసీలకు ప్రాధాన్యత
- కేంద్ర ప్రభుత్వ పథకాలపై విస్తృత ప్రచారం
- ఆధిపత్యం నిలుపుకునేందుకు ఆరాటం

ప్రభాతవార్త, నడిగూడెం(సూర్యాపేట)

పట్టణ ప్రాంతాల్లో బలపడ్డ బిజెపి గ్రామీణ ప్రాంతాల్లో సైతం ఆధిపత్యాన్ని నిలుపుకునేందుకు పట్టు సాధించేందుకు అన్ని రకాల ప్రయత్నాలు చేస్తుంది. జరిగిన అసెంబ్లీ, లోక్సభ ఎన్నికల్లో ఓటింగ్ సరళిని పరిశీలిస్తే ఫలితాలు అనంతరం బిజెపికి ఓటింగ్ శాతం పెరిగింది. ఈ క్రమంలోనే జరగబోయే స్థానిక సమరంలో సత్తా చాటేందుకు బిజెపి గ్రామాల్లో విస్తృత ప్రచారాలను ప్రారంభించింది. గ్రామాల్లో పార్టీ జెండాను ఎగరవేసే ధ్యేయంతో పక్కా ప్రణాళికతో ముందుకు సాగుతున్నారు. ఇప్పటికే మండల బిజెపి అధ్యక్షుల ఎన్నిక జరుగుతుంది. ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా 50 శాతం మేరకు అధ్యక్షులు ఎన్నిక పూర్తి చేశారు. మండల స్థాయిలో పూర్తిస్థాయి కార్యవర్గాన్ని ఎన్నిక చేసి స్థానిక సమరంలో సత్తా చాటేలా వ్యూహాత్మకంగా బిజెపి పావులు కదుపుతుంది. గ్రామపంచాయతీ ఎన్నికలు పూర్తికాగానే వరుస ఎన్నికలు జరిగే అవకాశాలు ఉండడంతో బిజెపి ఎక్కువచోట్ల గెలుపొందేలా ఫోకస్ పెట్టింది. కేంద్ర ప్రభుత్వము ప్రవేశపెట్టి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను స్థానిక ఎన్నికల్లో విస్తృతంగా ప్రచారం చేసి ఓట్లు పొందేందుకు ప్రయత్నిస్తుంది.

# విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన విద్యను అందించాలి

### ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

భువనగిరి రూరల్ జనవరి 22 ప్రభాతవార్త:

పట్టణ కేంద్రంలోని వేద ప్లే స్కూల్ ను సందర్శించిన ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని క్రమశిక్షణతో కూడిన విద్యను అందించాలని అన్నారు. బుధవారం యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి దర్శన నేపథ్యంలో భువనగిరికి విచ్చేసిన


2వ పేజీలో...

నిజామాబాద్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పట్టణ కేంద్రంలోని వేదా ప్లే స్కూల్ ని సందర్శించి యాజమాన్యం అవలంబిస్తున్న కొత్త విద్య విధానం గురించి అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో మాట్లాడుతూ వారి ఆటపాటల పట్ల ఆకర్షితులై

# సంక్షేమ పథకాలకు దరఖాస్తు చేసుకోండి

### పథకాలకు అర్హుల ఎంపిక నిరంతర ప్రక్రియ

ప్రభాతవార్త, నడిగూడెం(సూర్యాపేట)

ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలుగు సంక్షేమ పథకాలకు దరఖాస్తు చేసుకో వాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందు లాల్ పవర్ ప్రజలను కోరారు. బుధవారం జిల్లాలోని చివ్వేంల


2వ పేజీలో...

# గ్రామసభలో.. రచ్చ..రచ్చ


2 లో..

- -ఎమ్మెల్యేకు తప్పని నిరసన సెగలు
- -అర్జీలపై నిలదీస్తున్న ప్రజలు
- -సోషల్ మీడియాకు జాబితాలు చిక్కకుండా అప్రమత్తం అయిన అధికారులు
- -రక్షకభటుల రక్షణలో గ్రామసభలు

**భువనగిరి, ప్రభాతవార్త :** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న గ్రామసభలు రెండవ రోజు సైతం యాదాద్రి భువనగిరి జిల్లాలో కొన్ని గ్రామసభలు రచ్చ రచ్చ అయ్యాయి. ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఆరు గ్యారెంటీ స్కీముల అమలులో భాగంగా లబ్ధిదారులను ఎంపిక చేయడానికి నిర్వహిస్తున్న గ్రామసభల్లో అర్హులైన లబ్ధిదారుల పేర్లు అధికారులు వెల్లడిస్తున్న జాబితాలో గల్లంతైన సంఘటనలపై పలువురు లబ్ధిదారులను నిలదీస్తే సరైన సమాధానం చెప్పలేక క్షేత్రస్థాయిలోని అధికారులు చేతులెత్తేస్తున్నారు.

ఫలితంగా బుధవారం యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలోని గుండాల మండలం సీతారాంపురం, తుర్కలాషాపురం, అడ్డ గూడూరు మండలం, చౌళ్లరామారం, బీబీ నగర్ మండలం నెమరగోముల, రాఘవాపురం, భువనగిరి మండలం కూనూరు, అనంతారం, గౌస్నగర్, ఆత్మకూరు(ఎం) మండలంలో కూరెళ్ల, పల్లెర్ల, పల్లెపహాడ్, రాజాపేట మండలంలోని సింగారం, రామన్నపేట మండలం తెనంపల్లి, యాదగిరిగుట్ట మండలంలో బహుపేటలో నిర్వహించిన గ్రామసభల్లో లబ్ధిదారుల పేర్లు అధికారులు ప్రకటించిన జాబితాలో భారీ ఎత్తున గల్లంతు కావడంతో కోపోద్రుదులై

## స్థానిక సమరంలో.. ఒంటరి పోరుకు బిజెపి సమాయత్తం

(మొదటి పేజీ తరువాయి..)

ఈ మేరకు కార్యాచరణ ప్రణాళికను పార్టీ రూపొందించింది. అంతేకాకుండా కాంగ్రెస్ అమలు చేస్తామన్న 6 గ్యారంటీల్లో చోటు చేసుకున్న అవకతవకలను విస్తృతంగా గ్రామాల్లో ప్రచారం చేయనున్నారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ గృహాలు, రేషన్ కార్డుల జారీ తదితర పథకాలలో పారదర్శకత లోపిస్తుందని బిజెపి నాయకులు ఆరోపణలు చేస్తున్నారు. ఎక్కువ శాతం అర్హులకు అందడం లేదని రేషన్ కార్డులు కూడా అర్హత లేని వారికి ఇస్తున్నారని గ్రామసభల్లో ప్రకటిస్తున్న జాబితాలను చూస్తే అర్థమవుతుందని బిజెపి నాయకులు బహిరంగంగా విమర్శిస్తున్నారు. సదరు లోపాలను ప్రజలకు వివరించేందుకు సమాయత్తమవుతున్నారు. గ్రామాల్లో నిర్వహిస్తున్న గ్రామ సభల్లో అక్కడక్కడ నిరసన సెగలు జరుగుతున్న సంగతి తెలిసిందే. ప్రకటించిన జాబితాలో అర్హుల పేర్లు లేవని ఆందోళనలకు ప్రజలు దిగుతున్నారు. ఈ నేపథ్యంలో బిజెపి జరుగుతున్న పరిణామాలను గమనిస్తూ పథకాల అమలులో లోపాలను ప్రజలకు తెలియపరిచేందుకు సిద్ధమవుతున్నారు. స్థానిక ఎన్నికల్లో సత్తా చాటాలంటే ప్రభుత్వ వైఫల్యాలను విస్తృత ప్రచారం చేయాలని బిజెపి నిర్ణయించింది. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 12 నియోజకవర్గాలు ఉన్నాయి. ఆయా నియోజకవర్గాలలో పార్టీ శ్రేణులు పక్కా ప్రణాళికతో స్థానిక ఎన్నికల్లో పోటీకి దిగి విజయం సాధించాలని ధీమాతో ఉన్నారు. సూర్యాపేట జిల్లాలో 475 గ్రామపంచాయతీలు 23 జెడ్పిటిసిలు 235 ఎంపీటీసీలు ఉన్నాయి. నల్లగొండ జిల్లాలో 844 గ్రామపంచాయతీలు 31 జడ్పిటిసిలు 350 ఎంపీటీసీలు ఉన్నాయి. యాదాద్రి భువనగిరి జిల్లాలో 427 గ్రామపంచాయతీలు 17 జెడ్పిటిసిలు 177 ఎంపీటీసీలు ఉన్నాయి. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 19 మున్సిపాలిటీలు ఉన్నాయి. స్థానిక పోరులో బిజెపిని ముందు వరుసలో నిలిపేందుకు చేస్తున్న కృషి ఏ మేరకు ఫలిస్తుందో వేచి చూడాలి. కేంద్ర ప్రభుత్వము ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తుంది. సదరు పథకాలను ఇప్పటికే గ్రామాల్లో ప్రచారం చేస్తున్న నాయకులు ఎన్నికల నాటికి ప్రజల్లోకి తీసుకెళ్లాలని వారిని చైతన్యపరిచి ఓట్లు వేయించుకోవాలని చర్యలు తీసుకుంటున్నారు. ఇది ఇలా ఉండగా మండల స్థాయి నుండి జాతీయ స్థాయి వరకు అధ్యక్షులు ఎన్నిక ప్రక్రియ కొనసాగుతుందని కేంద్రమంత్రి బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి స్పష్టం చేసిన సంగతి తెలిసిందే. అధ్యక్షులు ఎన్నికల్లో మహిళలకు బలహీన వర్గాలకు ప్రాధాన్యత కల్పిస్తున్నారు. మహిళలు, బీసీలు పెద్ద సంఖ్యలో ఉండడంతో ఓట్లు వేయించుకునేందుకు ఎన్నికలలో లబ్ధి పొందేందుకు ప్రాధాన్యత కల్పిస్తున్నట్లు బిజెపి పార్టీ అధిష్టానం ప్రకటించింది. 33 శాతం బీసీలకు అధ్యక్ష పదవులను బిజెపి ఇస్తుంది. అన్ని వర్గాలకు మండల, జిల్లా, రాష్ట్రస్థాయిలో కార్యవర్గాల ఎన్నికల్లో ప్రాధాన్యత కల్పిస్తూ స్థానిక సమరానికి సిద్ధమవుతున్నట్లు పార్టీ అధిష్టానం తేల్చి చెప్పింది. అసెంబ్లీ ఎన్నికల్లో కూడా బీసీలకు సముచిత ప్రాధాన్యత బిజెపి కల్పించింది. అధికారంలోకొస్తే బీసీని ముఖ్యమంత్రి చేస్తామని కూడా ప్రకటించింది. కానీ అధికారంలోకి రాకపోయినప్పటికీ వివిధ స్థాయిల్లో బీసీలకు ప్రాధాన్యత కల్పిస్తూ బిజెపి ముందుకు సాగుతుంది. జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకున్న బిజెపి ఒంటరిగానే పోటీ చేసి సత్తా చాటేందుకు పావులు కదుపుతుంది. అధికార పార్టీ అభ్యర్థులకు గట్టి పోటీచేలా బిజెపి అభ్యర్థులను రంగంలో దింపేందుకు ఇప్పటినుంచి సన్నాహాలు చేస్తుంది. గ్రామాల్లో పార్టీ కొంత బలహీనంగా ఉన్నప్పటికీ జరగబోయే ఎన్నికల్లో మాత్రం పుంజుకునేలా గట్టి పోటీ ఇచ్చేలా శతవిధాలా ప్రయత్నిస్తుంది. గ్రామస్థాయిలో పార్టీ పటిష్టంగా ఉన్నప్పుడే జిల్లా రాష్ట్ర జాతీయస్థాయిలో పటిష్టపడే అవకాశం ఉంటుంది. ఈ క్రమంలోనే ఒంటరి పోరు చేసి తమ ఓట్ల బలం ఎంతో నిరూపించుకునేందుకు బిజెపి క్షేత్రస్థాయిలో కృషి చేస్తుంది.

## గ్రామసభలో రచ్చ రచ్చ

(మొదటి పేజీ తరువాయి..)

నిజమైన లబ్ధిదారులు జీర్ణించుకోలేక అధికారుల వైఖరిపై నిప్పులు చెరిగారు. మంగళవారం ఏ గ్రామంలో అయితే ఇందిరమ్మ ఇండ్లు, ఆత్మీయ భరోసా, రైతు భరోసా, రేషన్‌కార్డుల లబ్ధిదారుల వివరాలను సదరు గ్రామసభలు నిర్వహించే ప్రదేశాలలో వెల్లడిస్తే సోషల్ మీడియాలో అనర్హుల పేర్లే అధికారులు ఎంపిక చేశారని చక్కర్లు కొడుతుండడంతో పరిస్థితి చెయ్యి దాటిపోతుందన్న సమాచారం ప్రభుత్వానికి చేరడంతో బుధవారం నిర్వహించిన గ్రామసభల్లో జాబితాలు వెల్లడించకుండా కార్యాచరణ రూపొందించింది. వాస్తవంగా గ్రామసభల్లో అర్హులైన లబ్ధిదారుల పేర్లను ఎంపిక చేయాల్సిన అధికారులు గతంలో ప్రజాపాలన పేరిట స్వీకరించిన ధరఖాస్తులతో పాటు రేషన్‌కార్డుల కోసం ధరఖాస్తులు చేసుకున్న లబ్ధిదారుల వివరాలతో కూడిన జాబితాలను తీసుకువచ్చి ప్రజలకు వివరిస్తూ మమ కనిపించే కార్యక్రమం చేయడంతో మరింత గందరగోళ పరిస్థితులు దారి తీసిన సంఘటనలో యాదాద్రి భువనగిరి జిల్లాలో అనేకం ఉన్నాయి. వాస్తవంగా రేషన్‌కార్డుల్లో ఎంతమంది అర్హులు ఉన్నారో .. అధికారులకు చేరిన జాబితాలో గుర్తించకుండా లబ్ధిదారుల వివరాలనే చదివి గ్రామసభల నుంచి అధికారులు కొన్ని గ్రామాల నుంచి నిష్క్రమించాల్సిన పరిస్థితులు చోటుచేసుకోక తప్పలేదు.

మరికొన్ని గ్రామాల్లో నిలువ నీడ లేని లబ్ధిదారుల తీరు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు జాబితాలో చోటు దక్కకపోవడమే కాకుండా డాబాలు, ప్రభుత్వ ఉద్యోగుల కుటుంబాలకు చెందిన వివరాలే చోటుచేసుకున్న వైనంపై నిలదీస్తే సరైన సమాధానాలు చెప్పకపోతుండడంతో కొన్ని మండలాల్లో నిర్వహించిన గ్రామసభల్లో ఉధృత వాతావరణానికి దారి తీయడంతో పోలీసులు రంగ ప్రవేశం చేసి పరిస్థితిని చక్కదిద్దాల్సిన వాతావరణం నెలకొంది. భువనగిరి మండలం అనంతారం గ్రామంలో నిర్వహించిన గ్రామసభల్లో స్థానిక ఎమ్మెల్యేకు సైతం ప్రజల నుంచి సంక్షేమ పథకాలు పొందడానికి గుర్తించిన జాబితాలో అర్హులైన పేర్లు గల్లంతయ్యాయని నిలదీయడంతో నిరసన సెగలు ఎదురయ్యాయి. బుధవారం జిల్లా వ్యాప్తంగా 141 గ్రామసభలు నిర్వహించగా ... అందులో గ్రామీణ ప్రాంతాల్లో 114, అర్బన్ ప్రాంతంలో 27 గ్రామసభలు నిర్వహించారు. ఇందులో సుమారుగా రేషన్‌కార్డుల కోసం 9400, ఇందిరమ్మ ఇండ్ల కోసం 13000, రైతు భరోసా కోసం 740, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ప్రయోజనాలు కోసం సుమారు 4వేల మంది లబ్ధిదారులు గ్రామసభల్లో ధరఖాస్తులు చేసుకున్నట్లు సమాచారం. పరిస్థితి చెయ్యి దాటిపోకముందే అర్హులైన లబ్ధిదారుల వివరాలతో క్షేత్రస్థాయిలో గ్రామసభలు నిర్వహించడానికి వెళ్ళే అధికారుల చేతికి ఇచ్చి గ్రామసభ నిర్వహిస్తే ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యం నెరవేరడంతో పాటు సంక్షేమ ఫలాలు అర్హులైన లబ్ధిదారుల దరికి చేరుతాయని పలువురు అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు.

## విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన విద్యను అందించాలి

(మొదటి పేజీ తరువాయి..)

సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని క్రమశిక్షణతో కూడిన విద్యను వారికి అర్థమయ్యే రీతిలో బోధించాలని యాజమాన్యానికి సూచించారు. పాఠశాల యాజమాన్యం అవలంబిస్తున్న నూతన విద్యా విధానం పట్ల యాజమాన్యాన్ని అభినందించారు. అనంతరం పాఠశాల యాజమాన్యం ఆమని శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ వెల్దుర్తి నిఖిత, పాఠశాల యాజమాన్యం పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలకు దరఖాస్తు చేసుకోండి

(మొదటి పేజీ తరువాయి..)

మండలంలో వట్టి ఖంపహాడ్ గ్రామం పంచాయతీ కార్యాలయంలో జరిగిన ప్రజా పాలన గ్రామసభలో కలెక్టర్ తేజస్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, నూతన రేషన్ కార్డుల కొరకు దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. గ్రామసభల వద్ద స్పెషల్ దరఖాస్తులు అందజేస్తున్నారని దానిలో ఓపికగా వివరాలు పూర్తిచేసి మాకు అందజేయాలని కలెక్టర్ తెలిపారు. ఇప్పుడు గ్రామ సభలో చదివిన పేర్లు గతంలో దరఖాస్తులు పెట్టుకున్న వారి పేర్లని ,ఇంకా ఎవరైనా సంక్షేమ పథకాల కోసం దరఖాస్తు చేసుకోవాలనుకునే వారు దీనిలో పేరు రాని వాళ్ళు దరఖాస్తు చేసుకునే అవకాశం ప్రభుత్వం కల్పించిందని కావున ప్రజలు అధైర్య పడకుండా దరఖాస్తులు అందజేయాలని కలెక్టర్ కోరారు. ప్రజలకు పథకాలపై ఎలాంటి అపోహలున్న వెంటనే అధికారులను తెలిపి నివృత్తి చేసుకోవాలని తెలిపారు. గతంలో జరిగిన ప్రజా పాలన కార్యక్రమంలో ఇందిరమ్మ ఇళ్లకు 269, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కు 17 మంది, కొత్త రేషన్ కార్డు కొరకు 212 మంది, రైతు భరోసా కు 26 మంది లబ్ధిదారులు దరఖాస్తు చేసుకున్నారని, ఈరోజు జరిగిన గ్రామసభలో మరల ఇందిరమ్మ ఇళ్లకు 28 మంది, కొత్తగా దరఖాస్తులు చేసుకున్నారని ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కు 53 మంది, కొత్తగా దరఖాస్తులు చేసుకున్నారని నూతన రేషన్ కార్డుల కొరకు 12 మంది, దరఖాస్తులు చేసుకున్నారని రైతు భరోసాకు 2 రైతులు కొత్తగా దరఖాస్తు చేసుకున్నారని కలెక్టర్ తెలిపారు. ఇక్కడకు రాలేకపోయిన వారు ఇంకా ఎవరైనా సంక్షేమ పథకాల కొరకు దరఖాస్తులు చేసుకోవాల అనుకునేవారు మండలాల్లో ప్రజా పాలన సేవా కేంద్రాలలో కూడా వాటి దరఖాస్తులు అందజేయవచ్చని తెలిపారు. ప్రజా పాలన గ్రామసభలు విజయవంతంగా నిర్వహించడం పట్ల జిల్లా కలెక్టర్ హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో వేణుమాధవ్, మండల స్పెషల్ ఆఫీసర్ జగదీశ్వర్ రెడ్డి, తాసిల్దార్ కృష్ణయ్య, విలేజ్ స్పెషల్ ఆఫీసర్ సంతోష్, ఏఈఓ వెంకటరెడ్డి, పంచాయతీ సెక్రటరీ రమేష్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ శ్రీను అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

**: మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు**

చౌటుప్పల్, జనవరి 22 ప్రభాతవార్త



ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు అన్నారు. ప్రజా పాలనలో భాగంగా బుధవారం రెండో రోజు మున్సిపాలిటీలోని 2,5,8,14,16 వార్డుల్లో ప్రత్యేక గ్రామ సభలను ఏర్పాటు చేశారు. 16వ వార్డులో నిర్వహించిన వార్డు సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి నాయకత్వంలో చౌటుప్పల్ మున్సిపాలిటీలోని ప్రతి పథకానికి అర్హులైన వారికి లబ్ధి చేకూర్చేందుకు పాటుపడుతున్నామన్నారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల కు నిజమైన లబ్దిదారులను ఈ వార్డు సభల ద్వారా ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో ప్రజల సంక్షేమాన్ని విస్మరించడంతో నేటికీ పేదలు ప్రభుత్వ సంక్షేమ పథకాలకు దూరంగా ఉన్నారన్నారు. అధికారంలోకి వచ్చిన నాటి నుంచి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తూ పేదలకు బరోసా కల్పించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కిందన్నారు. రెండో రోజు జరిగిన సమావేశాల్లో మున్సిపల్ కమిషనర్ కోమటిరెడ్డి నర్సింహారెడ్డి, కౌన్సిలర్లు ఎండి.బాబా షరీఫ్, కొయ్యడ సైదులుగౌడ్, కాసర్ల మంజుల శ్రీనివాస్‌రెడ్డి, సందగళ్ల విజయ సతీష్‌గౌడ్, మాజీ ఎంపిపి చిక్కా నర్సింహా, షాదీకాణా చైర్మన్ ఎండి.కరీం, నాయకులు పాశం సంజయ్‌బాబు, గుండెబోయిన ఐలయ్య, గోపనబోయిన మహేష్, కానుగుల వెంకటయ్య, కానుగు శేఖర్ ముదారాజ్, ఎండి.ఖలీల్, అన్నుబాయి, ఊడుగు శ్రీనివాస్‌గౌడ్, చిలువేరు శ్రీశైలం,14వ వార్డు ఇంచార్జి రవీందర్, వార్డు ఆఫీసర్ ధనమ్మ, ఇందిరమ్మ కమిటీ సభ్యులు కాంశెట్టి చంద్రశేఖర్, దొడ్డి గణేష్, తండ లక్ష్మమ్మ, ఊడుగు అర్చన, రమేష్, బిల్ కలెక్టర్ మల్లికార్జున్ తదితరులున్నారు. అదే విధంగా మండలంలోని పెద్దకొండూరు, గుండ్లబావి, నేలపట్ల, అల్లాపురం, తూఫ్రాన్‌పేట, దామె, మసీదుగూడెం, ధర్మోజిగూడెం గ్రామాల్లో ప్రజా పాలన ప్రత్యేక గ్రామసభలను నిర్వహించారు. తూఫ్రాన్‌పేటలో నిర్వహించిన ప్రజా పాలన లబ్దిదారుల ఎంపిక గ్రామ సభల్లో చౌటుప్పల్ ఎసిపి పటోళ్ల మధుసూదన్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వనియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి తాడూరి వెంకట్‌రెడ్డి,

## అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు

గ్రామ సభలలో రేషన్ కార్డు కోసం ఇతర పథకాల కోసం
ప్రజలు అప్లికేషన్ లు పెట్టుకోవాలి
ఊట్కూరి వేమన్ రెడ్డి



**కొండమల్లేపల్లి, జనవరి 22 ప్రభాతవార్త :** కొండమల్లేపల్లి మండల పరిధిలోని అన్ని గ్రామ పంచాయతీ లలో మంగళవారం నుంచి శుక్రవారం వరకు జరిగే గ్రామ సభలలో గ్రామ పంచాయతీ నందు గ్రామసభను నిర్వ హించడం జరుగుతుంది. ఈ గ్రామసభలలో రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,ఇందిరమ్మ ఇండ్లు,కొత్త రేషన్ కార్డులు,పిల్లల పేర్ల నమోదు కొరకు గురించి గ్రామసభను నిర్వహించడం జరుగుతుంది. కొత్త రేషన్ కార్డు మరియు ఇందిరమ్మ ఇండ్ల లిస్ట్ లో పేరు రానివారు ఈ గ్రామ సభనందు. కొత్త రేషన్ కార్డు మరియు ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించిన అప్లికేషన్లను అధికారులకు అందజేయాలని మంగళవారం పత్రిక ప్రకటనలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వేమన్ రెడ్డి తెలియజేశారు. దేవరకొండ శాసనసభ్యులు బాలునాయక్ ఆదేశాల మేరకుకాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అందరూ గ్రామాల వారీగా ప్రజలందరికీ అందుబాటులో ఉండి దరఖాస్తులు అందించే సమయంలో ప్రజలకు సహాయ సహకారాలు అందించాలని వారు కోరారు.

## లబ్ధిదారుల ఎంపికను సమర్ధంగా నిర్వహించేందుకు వార్డు సభలు

*హాలియా, ప్రభాతవార్త, జనవరి 22:*



ప్రజాపాలనలో పారదర్శకతనుపెంపొందించుటకు, లబ్ధిదారుల ఎంపికను సమర్ధంగా నిర్వహించడానికి వార్డు సభలను నిర్వహిస్తున్నట్లు హాలియా మున్సిపాలిటీ కమిషనర్ రామదుర్గారెడ్డి అన్నారు. బుధవారం మున్సి పాలిటీలోని 2, 6, 10 వ వార్డులలో వార్డు సభలను నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలు అధిక సంఖ్యలో హాజరై తమ సమస్యలను, అబి ప్రాయాలను వ్యక్తపరిచారు. మున్సిపాలిటీ అందిస్తున్న ఈ అవకాశాన్ని ప్రజల సద్వినియోగం చేసుకొని తమ అవసరాలను సమస్యలను అధి కారులకు తెలియజేయాలని కోరారు. అదేవిధంగా అనుముల మండలంలోని పులిమామిడి, రామడుగు, శ్రీనాథపురం, పాలెం, చింతగూడెం, మారేపల్లి, యాచారం గ్రామాల్లో కూడా గ్రామసభలను నిర్వహించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు చింతల చంద్రారెడ్డి, గౌని రాజా రమేష్ యాదవ్, చింతల దీప్తి, కోఆప్షన్ సభ్యులు, వార్డు అధికారులు, మున్సిపాలిటీ సిబ్బంది పాల్గొన్నారు.

## అమీనాబాద్ రసభసగా గ్రామ ప్రజలు ప్రశ్నించడంతో వెనుతిరిగిన అధికారులు

ఇష్టానుసారంగా లిస్టు తయారు చేశారని గ్రామస్తులు ఆగ్రహం

**అనంతగిరి జనవరి 22 ప్రభాత వార్త:** మండల పరిధిలోని అమీనాబాద్



గ్రామంలో బుధవారం రైతు భరోసా,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,ఇందిరమ్మ ఇల్లు,రేషన్ కార్డుల కొరకు అధికారులు గ్రామసభ నిర్వహించిన గ్రామసభ గందరగోళంగా మారింది.అసలైన అర్హులకు కాకుండా ఏ విధంగా సర్వే చేసి లిస్ట్ ఫైనల్ చేశారో అని ప్రజలు ప్రశ్నించడంతో అధికారులు అయో మయానికి గురయ్యారు.లబ్ధిదారుల లిస్టు చదువుతుండగా గ్రామ సభకు వచ్చిన ప్రజలు అసలైన అర్హులకు కాకుండా ఇష్టానుసారంగా లిస్టును తయారు అన్నీ ఉన్న వారికే ప్రభుత్వ ఫలాలు ఏ విధంగా ఇస్తారని యువకులు, మహిళలు ప్రశ్నించడంతో అధికారులు అయోమయానికి గురయ్యారు.అధికారులు ఏం సమాధానం చెప్పకపోవడంతో గ్రామసభ కాస్త గందరగోళంగా మారింది.

## వార్డు సభను సద్వినియోగం చేసుకోవాలి

...కౌన్సిలర్ శిరీష మోహన్ నాయక్



**నాగార్జునసాగర్ ప్రభాతవార్త జనవరి 22** నందికొండ మున్సిపాలిటీలో ని 3వ వార్డులో గురువారం నాడు వార్డు సభను ప్రభుత్వ బాలికల పాఠశాలలో నిర్వహిస్తున్నా మని వార్డు సభ్యులు సద్వినియోగం చేసు కోవాలని మూడవ వార్డువార్డు కౌన్సిలర్ శిరీష మోహన్ నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు.వార్డు సభలో కొత్త రేషన్ కార్డుల కోసం నూతన ఇందిరమ్మ ఇళ్ల కోసం, మీసేవ కేంద్రాల్లో రేషన్ కార్డుల్లో పేర్లు యాడ్ చేసుకున్న వారిని వార్డు సభలో ప్రకటిస్తారన్నారు.ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, సభ్యులు వచ్చేటప్పుడు వారి ఆధార్ కార్డు జిరాక్స్ మరియు పాస్ ఫోటో తమ వెంట తెచ్చుకోవాలని సూచించారు.

## ఎస్,పి,ఎఫ్,సిబ్బంది క్రీడా పోటీలను ప్రారంభించిన ఎస్సై సంపత్ గౌడ్

*నాగార్జునసాగర్ ప్రభాతవార్త జనవరి 22*



నాగార్జునసాగర్ డ్యాం ఎఫ్ పి ఎఫ్ సిబ్బంది క్రీడా పోటీలను ప్రారం భించిన విజయపురి టౌన్ ఎస్ఐ సంపత్ గౌడ్,బుధవారం నాగార్జునసాగర్ పైలన్ కాలనీ డిఏవి పాఠశాల ప్రాంగణంలో వాలీబాల్ క్రీడ పోటీలు,హిల్ కాలనీ బీసీ గురుకుల పాఠశాల ప్రాంగణంలో క్రికెట్ క్రీడా పోటీలను సాగర్ డ్యాం ఎస్ పి ఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించనున్నారు ఈ కార్యక్రమాని స్థానిక ఎస్సై ప్రారంభించారు,ఈ సందర్భంగా నాగార్జునసాగర్ డ్యాం ఆర్ఐ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఎస్ పిఎఫ్ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ పథకాన్ని ఆవిష్కరించిన అనంతరం క్రీడా పోటీలను నిర్వహిస్తున్నామని అన్నారు,ఈ కార్యక్రమంలో ఎస్ఐ రఘుబాబు,ఏ ఎస్ఐలు,ఎస్ పి ఎఫ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎం జె ఎఫ్ కోదాడ నియోజకవర్గ నూతన కమిటీ ఎన్నిక

*కోదాడ, జనవరి 22, ప్రభాతవార్త:*



కోదాడ నియోజకవర్గ ఎం జె ఎఫ్ నూతన కమిటీ ఎన్నిక స్థానిక ఆర్ అండ్ బి అతిథి గృహంలో బుధవారం ఎం జె ఎఫ్ రాష్ట్ర నాయకులు పడిశాల రఘు సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి తోటపల్లి నాగరాజు ఆధ్వర్యంలో జరిగింది . ఎస్సీ ఏబిసిడి వర్గీకరణ ధ్యేయంగా.. ఫిబ్రవరి 7వ తారీకు జరిగే లక్ష డప్పులు వేల గొంతుకల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతూ, కోదాడ నియోజకవర్గ ఎం జె ఎఫ్ నూతన కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కమిటీలో కోదాడ నియోజకవర్గ అధ్యక్షునిగా చెరుకుపల్లి శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శిగా తమలపాకుల లక్ష్మీనారాయణ. ఉపాధ్యక్షులుగా చీమ చంద్రశేఖర్, మాతంగి సురేష్ . కోశాధికారిగా మందుల రాంబాబు, సహాయ కార్యదర్శిగా ,కుడుముల శివ, ఎంజెఎఫ్ కోదాడ ప్రచార కమిటీ అధ్యక్షుడిగా ఏపూరి సునీల్ రత్నాకర్ ,ఉపాధ్యక్షులుగా కలకొండ బుచ్చి రాములు కార్యదర్శిగా నేలమర్రి శ్రీకాంత్ గౌరవ సలహాదారులుగా బంక వెంకటరత్నం ,తోళ్ల గురునాథం లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన కమిటీకి రాష్ట్ర నాయకులు పడిశాల రఘు నియామక పత్రాలను అందజేశారు. అనంతరం నూతన కమిటీని పూలమాలలతో. శాలువులతో సత్కరించారు. ఈ కార్య క్రమంలో ఆళ్ళూరు చరణ్ , సృజన్, సన్నీ డేవిడ్, తదితరులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

## అనారోగ్యంతో మాజీ ఎంపీపీ ఎడవల్లి రంగ సాయి రెడ్డి మృతి

మృతి పట్ల రాజకీయ నాయకుల ప్రగాఢ సంతాపం.



**నిడమనూరు ప్రభాతవార్త జనవరి22** నిడమనూరు మండలం తుమ్మడం గ్రామ నివాసి నిడమనూరు మాజీ ఎంపీపీ కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు ఎడవల్లి రంగసాయిరెడ్డి అనారోగ్యంతో బుధవారం తెల్లవారు జామున నాలుగు గంటలకు హైదరాబాద్ హాస్పటల్లో మృతి చెందారు. ఆయన గ్రామం నిడమనూరు మండలం లోని తుమ్మడం గ్రామంలోని ఎడవల్లి రంగసాయిరెడ్డి నివాసంలో ఉంచి న పార్థివ దేహానికి నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జై వీర్ రెడ్డి, మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, మాజీ సీఎల్పీ నేత మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి పూలమాలవేసి పార్టీ జెండాను కప్పి శ్రద్ధాంజలి ఘటించారు. ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం అంత్యక్రియల్లో పార్థివ దేహాన్ని పాడేపట్టి అంత్యక్రియల్లో పాల్గొన్నారు. నివాళులు అర్పించిన వారిలో ఎమ్మెల్సీ ఎం సి కోటిరెడ్డి, నాగార్జునసాగర్ మాజీ ఎమ్మెల్యే భగత్, మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే నల్లబోతు భాస్కరరావు, జూలకంటి రంగారెడ్డి, మాజీ శాసనమండలి చైర్మన్ నేతి విద్యాసాగర్ రావు, ఎడవల్లి విజేందర్రెడ్డి, చేకూరి హనుమంతరావు బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ పాండురంగారెడ్డి, నిడమనూరు వ్యవసాయ మార్కెట్ చైర్మన్ అంకతి సత్యం, ఎడవల్లి వల్లపు రెడ్డి, మహేందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి శివ మారయ్య, మాజీ జెడ్పీటిసి రామేశ్వరి మట్టా రెడ్డి, గడ్డం గోవిందరెడ్డి, కర్ణాటి లింగారెడ్డి, మీ రెడ్డి కృష్ణ వివేక్ రెడ్డి, మేరెడ్డి వెంకటరమణ, పగిళ్ల శివ, ఉన్నం చిన్న వీరయ్య పలువురు మండలంలోని మాజీ సర్పంచులు, మాజీ ఎంపిటిసిలు, వివిధ పార్టీ ల నాయకులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు వివిధ గ్రామాల నుంచి నాయకులు, అభిమానులు, రంగ సాయి రెడ్డి మృతి పట్ల ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు తదితరులు పాల్గొన్నారు.

## అనాధ ఆశ్రమంలో అన్నదానం

*కోదాడ, జనవరి 22, ప్రభాతవార్త:*



వేడుకల పేరిట డబ్బును వృధా చేయకుండా ప్రతి ఒక్కరూ పుట్టినరోజు, పెళ్లిరోజు వేడుకలను పేదలకు ఉపయోగపడే విధంగా సేవా కార్యక్రమాలు నిర్వహించి ఇతరులకు ఆదర్శంగా నిలవాలని మున్సిపల్ చైర్మన్ సామినేని ప్రమీల,రమేష్ అన్నారు. బుధవారం స్థానిక శనగల రాధాకృష్ణ మానసిక వికలాంగుల అనాధ ఆశ్రమంలో అమెరికాలో ఉంటున్న కోదాడకు చెందిన తొగరు నవీన్, జ్యోతిల కుమార్తె ప్రాజ్ఞ పుట్టినరోజు సందర్భంగా మేనమామ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు బరపటి కోటేశ్వరరావు తో కలిసి అనాధ పిల్లల మధ్య కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వీరిని ఆదర్శంగా తీసుకొని అనాధ పిల్లలకు చేయూతనిచ్చేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇమ్రాన్, నాగుల్, మనీ, సత్తార్, రాజేష్ సంస్థ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలు నిరంతర ప్రక్రియ

*కోదాడ ,జనవరి 22 ,ప్రభాతవార్త:*

ప్రభుత్వ సంక్షేమ పథకాలు నిరంతర ప్రక్రియ అని జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు అన్నారు. బుధవారం కోదాడ మండలం ద్వారకుంట గ్రామంలో ప్రజాపాలన గ్రామ సభలో ఆర్ డి ఓ సూర్యనారాయణ తో కలిసి ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా అధికారులు కృషి చేయాలని సూచించారు. జనవరి 26 నుండి అమలు చేయబోయే రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇళ్ళు, నూతన రేషన్ కార్డులు మంజూరు లాంటి నాలుగు సంక్షేమ పథకాల గురించి ప్రజలకి తెలియజేసి, వారి అభిప్రాయాలను సేకరించి లబ్ధిదారులను గుర్తించేందుకు ఈ గ్రామ సభలు ఏర్పాటు చేయటం జరిగిందని జాబితాలో పేర్లు లేకపోతే ఆందోళన చెందకుండా గ్రామ సభలో దరఖాస్తు చేసుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు. నేడు నిర్వహించిన ప్రజాపాలన గ్రామ సభలో రైతు భరోసా పథకం కొరకు 26 కొత్త దరఖాస్తులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా



కొరకు 120 దరఖాస్తులు, కొత్త రేషన్ కార్డులు కొరకు 108 దరఖాస్తులు ,ఇందిరమ్మ ఇండ్ల కొరకు 129 కొత్త దరఖాస్తులు వచ్చాయని ఇట్టి దరఖాస్తులు క్షేత్ర స్థాయిలో పరిశీలించిన తర్వాత అర్హులని జనవరి 26 నుండి గుర్తిస్తామని ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమం లో తహసీల్దార్ వాజీద్ అలీ , ఎంపిడిఓ వి వి రామచంద్రరావు, మండల వ్యవసాయ అధికారి రజిని , గ్రామ ప్రత్యేక అధికారి రవి,ఏ ఈ ఓ మహేష్,,పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు సిబ్బంది పాల్గొన్నారు.

## అర్హులందరికీ పథకాలు వర్తింప చేయాలి

గ్రామ సభలో డిమాండ్

**నడిగూడెం, జనవరి 23, ప్రభాతవార్త** మండలం లోని రత్నవరం గ్రామ సభ కార్యక్రమం బుధవారం నిర్వహించారు. గ్రామంలో రైతు భరోసా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కొత్త రేషన్ కార్డ్స్ ఇందిరమ్మ ఇండ్లు అర్హులైన పేర్లను అధికారులు చదవగా అదే గ్రామానికి చెందిన అర్హులైన వారి పేర్లు లిస్టులో రాలేదని,అన్ని ఉన్న వారికే లిస్టులో పేర్లు రాస్తున్నారని గ్రామ సభలో ప్రజలు అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు.అధికారులు సర్వే చేయకుండా ఏరకంగా లిస్టులో ఉన్నవారి పేర్లు నమోదు చేశారని ప్రశ్నించారు. దీనిపై ఎమ్మార్వో సరిత గ్రామ ప్రజలకు వివరణ ఇచ్చారు. ఇప్పుడున్న లీస్ట్ పరిమితం కాదని అర్హులైన ప్రతి ఒక్కరు దరఖాస్తులు చేసుకోవాలని గ్రామ ప్రజలను కోరారు. అదేవిధంగా దరఖాస్తులు చేసిన ప్రతి ఒక్కరి పేరు ఆన్లైన్లో



నమోదు చేస్తామని లిస్టులో పేర్లు రానివారు ఎవరు బాధపడొద్దని ప్రతి ఒక్కరికి న్యాయం జరిగేలాగా కృషి చేస్తామని అన్నారు అలానే అర్హులైన ప్రతి ఒక్కరికి న్యాయం చేయాలని బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు పోలంపల్లి వెంకటేశ్వర్లు మరియు గ్రామ బిఆర్ఎస్ నాయకులు కోరటం జరిగింది ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ శ్రీను, ఎస్సై అజయ్ కుమార్ ఏపీఎం రామలక్ష్మి, ఏఈఓ మోనిక,గ్రామస్తులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరు సంక్షేమ పథకాలకు దరఖాస్తు చేసుకోవాలి

ఆర్డిఓ సూర్యనారాయణ



**మునగాల జనవరి 22 ప్రభాతవార్త** అర్హులైన ప్రతి ఒక్కరు ప్రభుత్వ సంక్షేమ పథకాలకు దరఖాస్తు చేసుకోవాలని కోదాడ ఆర్డిఓ సూర్యనారాయణ అన్నారు. బుధవారం మండల పరిధిలోని మాధవరం, నర్సింహాపురం, ముకుందా పురం, కృష్ణానగర్, రేపాల, సీతానగరం గ్రామాలలో ప్రజా పాలన రెండవ రోజు గ్రామసభలు నిర్వహించారు.మాధవరం గ్రామసభలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలులో ఏలాంటి తప్పులు జరగకుండా క్షేత్రస్థాయిలో అధికార యంత్రాంగం తగిన జాగ్రత్త చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రస్తుతం గ్రామ సభలో విడుదల చేసినజాబితాలో ఏమైనా అభ్యంతరాలు ఉంటే వాటిని స్థానిక ప్రజలు అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్న వారికే కాకుండా ఇప్పటివరకు దరఖాస్తు చేసుకోని వారు కూడా ప్రస్తుతం నిర్వహిస్తున్న గ్రామ సభలలో దరఖాస్తు చేసుకోవచ్చని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి శిరీష, తహసీల్దార్ ఆంజనేయులు, ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్, ఎంపీఓ దార శీను, ఆర్ఐ రామారావు, ఏపీఓ శైలజ, పంచాయితీ కార్యదర్శులు పలుశాఖల అధికారులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ నిర్మూలనపై అవగాహన

*నడిగూడెం, జనవరి 22, ప్రభాతవార్త.*



స్థానిక సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో బుధవారం గంజాయి డ్రగ్స్ నిర్మూలనపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఎస్సై అజయ్ కుమార్ మాట్లాడుతూ గంజాయి నిర్మూలనలో విద్యార్థులు ప్రధాన భూమిక వహించాలన్నారు. గంజాయి సేవిస్తున్నట్లు అమ్ముతున్నట్లు సమాచారం ఉంటే వెంటనే 100కు సమాచారం ఇవ్వాలన్నారు. విద్యార్థులు గ్రామాల్లో ప్రజలను చైతన్య పరచాలన్నారు. యువత డ్రగ్స్ కు బానిసలు కాకుండా జాగ్రత్త పడాలన్నారు. భవిష్యత్తును అంధకారం చేసుకోవద్దు అన్నారు. విద్యార్థుల సందేహాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ చింతలపాటి వాణి, సిబ్బంది పాల్గొన్నారు.


## రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలి

*మునగాల జనవరి 22 ప్రభాతవార్త*




ఈనెల 25 వ తారీకు నుంచి 28వ తారీకు వరకు సంగారెడ్డి పట్టణంలో జరుగు సిపిఎం పార్టీ తెలంగాణ రాష్ట్ర నాలుగో మహాసభలను జయప్రదం చేయాలని జిల్లా రైతు సంఘం ఉపాధ్యక్షులు దేవరం వెంకటరెడ్డి కోరారు. మంగళవారం మునగాల గ్రామ కమిటీ ఆధ్వర్యంలో మహాసభల పోస్టర్ ఆవిష్కరించడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికలకు ముందు ఇచ్చిన వాగ్దానాన్ని అన్నింటిని అమలు చేయాలని డిమాండ్ చేశారు .గ్రామసభల పేరుతో కాలయాపన చేయకుండా గతంలో ప్రజా పాలనలో దరఖాస్తులు చేసుకున్నారన్నారు.వాటిలో అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందేలా చూడాలని కోరినారు రైతులందరికీ రైతు భరోసా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ కార్యదర్శిలు కిన్నెర వెంకన్న గడ్డం వినోద్ గోపాలం వెంకులు నెమ్మది ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు

కోదాడ వార్త



## అర్హులందరికీ పథకాలు అందుతాయి

*నడిగూడెం, జనవరి 22, ప్రభాతవా ర్త*



మండలంలోని వివిధ గ్రామాలలో గ్రామసభలు బుధవారం నిర్వహించారు. నడిగూడెం, తెల్లబెల్లి, సిరిపురం, రామచంద్రాపురం, కరివిరాల, కేశవాపురం తదితర గ్రామాలలో 4 పథకాలకు సంబంధించి లబ్ధిదారుల వివరాలను చదివి వినిపించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ సరిత, ఎంపీడీవో సయ్యద్ ఇమామ్ మాట్లాడుతూ అర్హులందరికీ పథకాలు అందుతాయన్నారు. జాబితాలో పేర్లు లేని వారు దరఖాస్తులు చేసుకోవాలన్నారు. పలుచోట్ల ప్రజలు జాబితాలో తమ పేర్లు లేవని అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. దరఖాస్తు చేసుకుంటే తర్వాత జాబితాలో పేర్లు పొందుపరుస్తామని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ విజయ కుమారి, అధికారులు పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిభ సాటిన బేతవోలు విద్యార్థి

*చిలుకూరు జనవరి 22 ప్రభాతవార్త*



రాష్ట్రస్థాయి ఆంగ్ల ఒలంపిక్ యార్డ్ కు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బేతవులు విద్యార్థి ఎంపికైనట్లు గురవయ్య తెలిపారు సూర్యాపేట జిల్లా స్థాయిలో జరిగిన ఆంగ్ల ఒలంపిక్ యార్డ్ కు ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయికి బేతవోలు విద్యార్థి సిహెచ్ నవదీపు ప్రతిభను కనబరిచినట్లు ఆయన తెలిపారు ఈ సందర్భంగా బేతవులలో జరిగిన అభినందన కార్యక్రమంలో ఎంఈఓ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఆంగ్లపై జిల్లాస్థాయిలో చిలుకూరు మండలాన్ని ప్రథమ స్థానంలో నిలపాలని ఆయన కోరారు ఈ సందర్భంగా విద్యార్థిని అభినందించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జ్ హెచ్ఎం మరియు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

## అధికారుల నిర్లక్ష్యంతో ప్రభుత్వ లక్ష్యం పక్కదారి పడుతుంది

అమీనాబాద్ మాజీ సర్పంచ్ డా.ముత్తినేని కోటేశ్వరరావు



**అనంతగిరి జనవరి 22 ప్రభాత వార్త:** అధికారుల నిర్లక్ష్నయ కారణంగా ప్రభుత్వ లక్షయం పక్కదారి పడుతుందని అమీనాబాద్ మాజీ సర్పంచ్ డా.ముత్తినేని కోటేశ్వరరావు ఓ ప్రకటన ద్వారా అన్నారు.బుధవారం మండల పరిధిలోని అమీనాబాద్ గ్రామంలో నిర్వహించిన ప్రజాపాలన గ్రామసభలో వెలువడిన పేర్ల జాబితాపై ఆయన అసహనం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ళ,రైతు భరోసా,ఇందిరమ్మ భరోసా పతకాల పేర్ల జాబితాను అధికారు లఅవగాహన లేపంతో సర్వేలు నిర్వహించి పేదలకు అన్యాయం చేసేవిధంగా ఉందని ఆయన ఆరోపించారు.పూర్తి స్థాయిలో సర్వే చేసి అర్హులకు కేటాయించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు.ప్రభుత్వ పథకాలు పేదలకు అందే విధంగా పూర్తి బాధ్యత అధికారులే వహించాలని ఆయన డిమాండ్ అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం పేదల పక్షాన నిలబడుతుందని,మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి,స్థానిక ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి సహకారంతో గ్రామంలో అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలను అందజేసే విధంగా కృషి చేస్తామన్నారు.

# ఓటర్ నమోదు పై ప్రత్యేక అవగాహన కలిగించాలి

*భువనగిరి, జనవరి 22 ప్రభాతవార్త :*

భారత ఎన్నికల సంఘం, న్యూ ఢిల్లీ గారి ఆదేశానుసారం ఈ నెల 25 న 15 వ జాతీయ ఓటర్ దినోత్సవం సందర్భంగా ఓటర్ నమోదు కార్యక్రమం పై ప్రజలందరికి అవగాహన కల్పించాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) జి. వీరా రెడ్డి గారు అన్నారు.బుధవారం అదనపు కలెక్టర్ ఛాంబర్ ఓటర్ దినోత్సవం పురస్కరించుకొని జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టరు (రెవెన్యూ) గారు మాట్లాడుతూ 15వ జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ఓటును మించి ఏమి లేదని, నేను ఖచ్చితంగా ఓటు వేస్తాను" అనే నినాదంతో జాతీయ ఓటర్ల దినోత్సవం జరపవలసినదిగా తెలియజేస్తూ ఈ నెల 25 న ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఓటర్ దినోత్సవం పై వివిధ కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జిల్లాలోని ప్రతి పౌరుడు తమ ఓటు హక్కు ను వినియోగించుకోవాలని, 18 సంవత్సరాలు నిండిన ప్రతి వ్యక్తి ఓటర్ లిస్ట్ లో పేరు నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్య ఓటు హక్కులపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ప్రజలందరికి ఓటు హక్కు విలువను గుర్తుచేసి, ఓటరుగా తమ పేరును నమోదు చేసుకోవడంలో ఉన్న ప్రాధాన్యతను ప్రజలకు తెలియజేయాలని,ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు చాలా ముఖ్యమైనదని,ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవడం ద్వారా సమాజాభివృద్ధి కి తోడ్పాటును అందించాలని



అన్నారు.జిల్లాలో ఓటర్ నమోదు ప్రక్రియపై సందేహాలు ఉన్నవారు లేదా సమాచారం కావాలనుకుంటే, టోల్ ఫ్రీ నెంబర్ 1950 కు కాల్ చేసి వివరాలను తెలుసుకోవచ్చునని తెలిపారు. ఓటు ఒక పౌరుని హక్కు మాత్రమే కాదని, అది బాధ్యత కూడని,అందరూ చైతన్యవంతులై తమ పేరు ఓటరు జాబితాలో ఉండేలా చూసుకోవాలని అదనపు కలెక్టర్ కోరారు.ఈ కార్యక్రమంలో భువనగిరి ఆర్డిఓ కృష్ణా రెడ్డి , జిల్లా ఇంటర్ మిడియేట్ ఎడుకేషన్ అధికారి రమణి , జిల్లా యూత్ క్రీడల అధికారి ,జిల్లా విద్యాశాఖ కార్యాలయ సహాయ సంచాలకులు, తహశీల్దారు, భువనగిరి, తహశీల్దార్, ఆలేరు ఎన్నికల విభాగం సి సూపరింటెండెంట్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.




## సంతోష్ డిగ్రీ కళాశాల విద్యార్థుల ప్రభంజనం

*మోత్కూర్ జనవరి 22 ప్రభాతవార్త.*

మహాత్మా గాంధీ డిగ్రీ యూనివర్సిటీ విడుదల చేసిన ఫలితాలలో మోత్కూర్ మున్సిపాలిటీ కేంద్రానికి చెందిన శ్రీ సంతోషి డిగ్రీ కళాశాల విద్యార్థ నీ విద్యార్థులు ప్రభంజనం సృష్టించి ప్రథమ సంవత్సరం ద్వితీయ సంవత్సరం తృతీయ సంవత్సరం ఫైనల్ డిగ్రీ ఫలితాలలో మంచి ఫలితాలు సాధించినట్లు కళాశాల ప్రిన్సిపల్ సిహెచ్ సత్యం గౌడ్ తెలిపారు బుధవారం ఆయన మోత్కూర్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రథమ సంవత్సరం ఎంపీసీఎస్లో పంజాల ధనరాజు 8.24తో బీకాం కంప్యూటర్లో 8.96తో బద్దం షణ్ముఖ ప్రభు బి ఏ లో 7.68తో కే సరిత థర్డ్ ఇయర్ ఫలితాలలో ఎంపీసీఎస్ గ్రూపులో 8.96తో సూర్యండ్ల రాజేశ్వరి 9.40తో మహమ్మద్ ఆయిష్ ఫోర్త్ సెమిలో ఎంపీసీఎస్ లో 8.32తో గజ్జి దివ్య 9.40 తో ఎల్సు సామ్యశ్రీ విద్యార్థిని విద్యార్థులు ప్రతిభ కనబరిచి మంచి ఫలితాలు సాధించినట్లు కరస్పాండెంట్ తెలిపారు ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ పారునంది సూరిబాబు శర్మ ప్రిన్సిపాల్ బి విజయ్ కుమార్ అధ్యాపకులు అభినందనలు తెలిపారు

## అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు

*భువనగిరి జనవరి 22 ప్రభాతవార్త:*



అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడం జరుగుతుందని భువనగిరి జిల్లా శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి తెలిపారు.బుధవారం భువనగిరి మండలం అనంతారం లో నిర్వహించిన ప్రజా పాలన జిల్లా కలెక్టర్, స్థానిక శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి తో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా స్థానిక శాసన సభ్యులు మాట్లాడుతూ ఈ నెల 26 నుండి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలు అమలు చేయనున్నందున ఆయా పథకాల క్రింద అర్హులుగా గుర్తించబడిన వారి ముసాయిదా జాబితాను గ్రామ సభలో చదివి వినిపించారు.గ్రామ సభలలో లబ్ధిదారులు జాబితాలో పేర్లు రాని వారుఎలాంటి ఆందోళనకు గురి కావలిసిన అవసరం లేదని, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు తదితర పథకాల కోసం వచ్చిన ప్రతి దరఖాస్తు పరిశీలించి అర్హులందరికీ లబ్ధి చేకూరుస్తామని అన్నారు.ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద ప్రజా పాలనలో భాగంగా భూమి లేని వ్యవసాయ కూలీ కుటుంబాలకు సంవత్సరానికి రూ.12,000 వేల రూపాయల చొప్పున అందించడం జరుగుతుందని తెలిపారు.ఉపాధి హామీ పథకంలో నమోదు చేయబడి, 202324 ఆర్థిక సంవత్సరంలో కనీసం 20 రోజులు పని చేసిన గుంట భూమి లేని వ్యవసాయ కూలీ కుటుంబానికి ఈ ఆర్థిక సహాయం అందించడం జరుగుతుందని అన్నారు. ప్రజా పాలన గ్రామ సభ లో అర్హులైన లబ్ధిదారుల నుంచి దరఖాస్తులను స్వీకరించడం జరుగుతుందని అన్నారు. వ్యవసాయ యోగ్యమైన భూమికి ప్రతి రైతుకు ప్రభుత్వం రైతు భరోసా పథకం కింద ఎకరానికి 12,000 రూపాయలు చొప్పున పెట్టుబడి సాయం అందిస్తుందని అన్నారు. కొత్త రేషన్ కార్డులు జారీ చేయడం, అలాగే కుటుంబ సభ్యుల పేర్లను చేర్చడం లేదా తొలగించడం జరగలేదని అన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం అర్హులైన వారికి కొత్త రేషన్ కార్డులను జారీ చేయడాన్ని ప్రధాన లక్ష్యంగా పెట్టుకుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో జడ్పీ సీఈఓ శోభారాణి, రెవిన్యూ డివిజనల్ అధికారి కృష్ణా రెడ్డి, ఎంపీడీఓ శ్రీనివాస్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలు ప్రజాపాలన గ్రామసభలలో రస బస

*ఆత్మకూరు(ఎం) జనవరి 22 ప్రభాత వార్త:*



తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టా త్మకంగా చేపట్టిన గ్రామస ్భలను మండలంలోని మోదుగుంట, పల్లె పాడు, పల్లెర్ల, కూరెళ్ల , మొరి పిరాల, పోతిరెడ్డిపల్లి గ్రావ ాలలో బుధవారం నిర్వహించిన ప్రజా పాలన గ్రామసభలు గందరగోళంగా అధికారులను నిలదీత మధ్య కొనసాగింది. గ్రామస్తులు మాట్లాడుతూ ఆర్థికంగా అన్ని ఉన్నవారికి ఈ పథకాలు వస్తున్నవని, ప్రభుత్వం నిరుపేదలను గుర్తించకపోవడం దుర్మార్గమని అధికారుల ముందు ఆందోళన వ్యక్తం చేశారు. పల్లెర్ల,కూరెళ్లలో అర్హులైన వారికి పథకాల జాబితాలో పేరు లేకపోవడంతో అధికారులను నిలదీశారు.దీంతో గ్రా మపంచాయతీలో ఏర్పాటు చేసిన గ్రామ సభ కొంతసేపు రసాభాసగా ఏర్పడింది.అలాగే మొరిపిరాల,పల్లెపాడు గ్రామసభలలో అదనపు కలెక్టర్ వీరారెడ్డి పాల్గొని చొరవ తీసుకొని అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు ప్రభుత్వం అందిస్తుందాన్ని,మీరు పథకాల అమలకు దరఖాస్తు చేసుకొని సహకరించాలని అన్నారు. గత అర్హత జాబితా పై కొంతమంది అభ్యంతరం తెలియజేయగా వాటిని విచారించి గ్రామ ప్రజలు పథకాలకు దరఖాస్తు చేసుకుంటున్నారని తెలిపారు.

## అబద్ధపు హామీలతో గద్దెనెక్కి రాష్ట్ర ప్రజలను మోసం చేస్తున్నారు

*భువనగిరి రూరల్ జనవరి 22 ప్రభాతవార్త*

:యాదాద్రి ఆలయం అబివృద్ది లో భాగంగా యాదగిరిగుట్ట కింద్ర ఉన్న పెండింగ్ లో పనులు ప్రభుత్వం వెంటనే పూర్తి చేయాలని నిజామాబాద్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. బుదవ్నార భువనగిరిలోని బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ మూసి లోకి కాలుష్య వ్యర్థలు అరవై ఏండ్లుగా ప్రవహిస్తూ ఉంటే గత ప్రభుత్వలు ఏమి చేశారు చెప్పాలని ప్రశ్నించారు. మూసి ప్రక్షాళన చేయకుండా మూసి పరివాహక ప్రాంతంలో ఉన్న పేద ఇండ్లను కూల్చే ప్రక్షాళన చేస్తున్నారని.మూసి ని గోదావరి తో అనుసంధానం చేయడానికి 1700 కోట్లతో ప్రణాళికలు సిద్ధం చేశారన్నరు.7500 కోట్లు రూపాయల తో మల్లన్న సాగర్ నీళ్లు తీసుకొని రావడానికి ప్రజా ధనం దుర్వినియోగం చేస్తున్నారన్నారని మండి పడ్డారు.మూసిని ఏటీఎంగా మార్చుకొని వచ్చిన డబ్బులను ఢిల్లీకి పంపిస్తున్నారని అన్నారు. జరుగుతున్న పరిణామాలను దృష్టిలో ఉంచుకొని ప్రజలు ప్రజాక్షేత్రంలో తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. బిఆర్ఎస్ పార్టీకి అరవై లక్షల మంది సైన్యం ఉన్న పార్టీ అని పార్టీ కార్యాలపై దాడులు చేసే సంస్క ృతి మా నాయకుడు నేర్పలేదని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నాయకుల్లారా మా జోలికి వస్తే ఖబడ్దార్ హెచ్చరించారు. గ్యారంటీలలో భాగంగా దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి అన్ని ఇస్తాం అన్న కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామ సభలు ఎందుకు పెడుతున్నారన్నారు. ప్రతి ఒక్కటీ కోత పెట్టేందుకు కాలయాపన చేస్తున్నారని ఎద్దేవా చేశారు.బిఆర్ఎస్ పార్టీ కొనుగోలు చేసిన ధాన్యం లో పది శాతం ధాన్యం కొనుగోలు చేయలేదని,ప్రజలందరూ డాట నమోదు చేసుకోని 26వ తేదీ తర్వాత అర్హుల జాబితాలో పేరు లేకపోతే ప్రభుత్వ, ప్రజా ప్రతినిధులను ఎక్కడికక్కడ నిలదీయలని పిలుపునిచ్చారు.కాళేశ్వరం నుంచి నీళ్లు విడుదల చేయకుండా రైతుల పంటలను ఎండ బెడతారా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్ ఆనవాళ్లు లేకుండా చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారని, మేధావులంతా



ఆలోచించాలని అన్నారు.తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పై ప్రజల తిరుగుబాటు మొదలైందని, కాంగ్రెస్ పార్టీ పెడుతున్న గ్రామసభలు తీవ్ర గందరగోళంగా మారాయని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత వ్యాఖ్యానించారు. నల్లగొండ జిల్లాలో జీరో ఫ్లోరైడ్ అని పార్లమెంట్ లో ప్రకటించినట్లు చెప్పారు. నల్లగొండ జిల్లాలో కేసీఆర్ చేసిన పనులు అద్భుతమన్నారు. మూసీనది కాలుష్యానికి కారణం కాంగ్రెస్ పార్టీ అని, మూసీ నదిని శుద్ధి చేయాలని కేసీఆర్ నడుం బిగించినట్లు చెప్పారు. ఉమ్మడి నల్లగొండ అభివృద్ధి కోసం 36 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేశామని, 42 వేల కోట్ల రూపాయలతో ప్రజలకు సంక్షేమ పథకాలు అందించాచేశామని కేసీఆర్ అని, ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ మూసీని ఏటీఎంగా మార్చుకుని, ప్రక్షాళన పేరుతో కోట్ల ప్రజాధనం లూటీ చేయడానికి కుట్ర పన్నుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పరిపాలన సౌలభ్యం కోసం కొత్త జిల్లాల ఏర్పాటు చేశామని, ఉమ్మడి నల్లగొండలో 3 మెడికల్ కాలేజీలను ఏర్పాటు చేశామని, అద్భుతమైన కలెక్టరేట్ లను కట్టామని చెప్పారు. ఉమ్మడి నల్లగొండ అభివృద్ధి కోసం 36 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేశామని, 42 వేల కోట్ల రూపాయలతో ప్రజలకు సంక్షేమ పథకాలు అందించామని వెల్లడించారు. రాష్ట్రం నుంచి కాంగ్రెస్ పార్టీని తరిమికొట్టే రోజులు వచ్చాయని, కాంగ్రెస్ అంటేనే ప్రజలు భయపడే రోజులు వచ్చాయన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు పైళ్ల శేఖర్ రెడ్డి, గాదరి కిషోర్, చిరుమర్తి లింగయ్య, మాజీ డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి, మాజీ జడ్పిటిసిలు, ఎంపిటిసిలు, సర్పంచులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నా పేరేదంటూ గ్రామసభలు రచ్చ ర చ్చ

*వలిగొండ జనవరి 22 ప్రభాతవార్త :*

లబ్ధిదారుల జాబితాలో నా పేరు ఏదంటూ బుధవారం మండలంలోని వివిధ గ్రామాలలో జరిగిన గ్రామసభలు రచ్చ రచ్చ గా కొనసాగాయి. ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్నా కానీ అధికారుల నిర్లక్ష్య ధోరణితో లబ్ధిదారుల జాబితా అంతా తప్పే అని అసలైన లబ్ధిదారులు ఆందోళన చెందుతున్నారు. గ్రామ సభల్లో అధికారుల వ్యవహార శైలిపై లబ్ధిదారులు మాట్లాడుతూ సర్వే చేసేటప్పుడు ఎవరికి ఇల్లు ఉంది, ఎవరికి భూమి ఉంది,ఎవరు ఉపాధి కూలీలు, ఎవరు ప్రభుత్వ ఉద్యోగం చేస్తున్నారు, ఎవరు ఏ పని చేస్తున్నారో సర్వే చేయకుండా తప్పులతడక తయారుచేసి గ్రామసభల్లో వినిపించడంపై ఆశ్చర్యపోయారు.. రెండవ రోజు మండలంలోని గోపరాజు పల్లి, గుర్నాథ్ పల్లి, చేర్చిపల్లి, లోతుకుంట, యం తుర్కపల్లి, మాందాపురం, ముద్దాపురం, నాగారం, పులిగిల్ల, సంగం,టేకుల సోమారం గ్రామాలలో గ్రామ సభలు నిర్వహించడం జరిగింది. సభల్లో మండల స్పెషల్ ఆఫీసర్ జగన్నాథ రావు, తాసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి, ఆర్ఐలు కరుణాకర్ రెడ్డి, మనోహర్, పంచాయతీ కార్యదర్శులు, అధికారులు, ఆయా గా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

# అవగాహన లేమితో రసాభాసగా మారిన గ్రామసభ

..ప్రత్యేక టీం అధికారి గైహాజరు పై మండిపడ్డ గ్రామస్తులు

**మునుగోడు జనవరి 22 ప్రభాతవార్త** అవగాహన లేమితో రసాభాసగా గ్రామసభ నిర్వహించడంతో గ్రామస్తులు అధికారులపై తిరగబడిన ఉదాంతం మండలంలోని చీకటిమామిడి గ్రామపంచాయతీ పరిధిలో బుధవారం జరిగిన గ్రామసభలో చోటుచేసుకుంది. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేపట్టిన నాలుగు సంక్షేమ పథకాలపై గ్రామసభ నిర్వహించారు. అందుకు మండలంలో నాలుగు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి ప్రత్యేక అధికారులను నియమించిన విషయం విధాతమే. కానీ చీకటి గ్రామపంచాయతీ ప్రత్యేక బృందానికి టీం అధికారిగా నిర్వహించిన మండల తహసిల్దార్ ఎం. నరేందర్ గ్రామ సభకు హాజరు కాకపోవడంతో గ్రామస్తులకు అధికారుల మధ్య పంచాయతీ నెలకొంది. గ్రామసభలో రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డు, ఇందిరమ్మ ఇండ్లు ప్రభుత్వం ద్వారా అర్హత కలిగిన లబ్ధిదారుల లిస్టును గ్రామసభలో అధికారులు చదువుతుండగా గ్రామస్తులు వారి వారి అభిప్రాయాలను వ్యక్తం చేశారు. ప్రశాంతంగా ఉన్న వాతావరణం ఒక్కసారిగా గ్రామస్తులు అడిగిన ప్రశ్నలకు సరైన అవగాహన లేక అధికారులు సమాధానం ఇవ్వకపోవడంతో ఘర్షణ వాతావరణానికి దారితీసింది. విషయం తెలిసిన మండల ఎస్సై ఇరుగు రవి సంఘటన స్థలానికి చేరుకొని ఘర్షణ వాతావరణాన్ని చల్లబరిచారు. అవగాహన లేమితో ఉన్న అధికారులపై మండిపడ్డారు. గ్రామసభలో గ్రామస్తులు అడిగిన



ప్రశ్నలకు సరైన సమాధానం చెప్పకుండా నిర్లక్ష్యం చేయడం వల్లనే కాంగ్రెస్ మరియు టిఆర్ఎస్ పార్టీ వర్గీయుల మధ్య ఘర్షణ మొదలైంది అన్నారు. ప్రజలకు సంక్షేమ పథకాలపై అవగాహన చేశారు. తదనంతరం గ్రామసభ ప్రశాంతంగా జరిగి నాలుగు సంక్షేమ పథకాలపై గ్రామస్తులు తీర్మానాలు ఆమోదం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రత్యేక అధికారి సతీష్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్, ఏఈఓ వెంకటేష్, టెక్నికల్ అసిస్టెంట్ అలువేలు, ఏ యస్ ఓ అశోక్, రెవిన్యూ జూనియర్ అసిస్టెంట్ నజీర్,పిల్డ్ అసిస్టెంట్ గండు లక్ష్మయ్య, అంగన్వాడి టీచర్లు, ఆశ వర్కర్లు, వివిధ పార్టీ రాజకీయ నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# యాదగిరిగుట్టను టెంపుల్ సిటీ ఆప్ దీ నేషన్‌గా తీర్చిదిద్దిన కేసీఆర్

-రాజకీయాలకు అతీతంగా మిగిలిన దేవస్థాన అభివృద్ధిని పనులు పూర్తి చేయాలి

-యాదగిరీషుని గిరిప్రదక్షణలో పాల్గొన్న ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత





**యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :** ప్రముఖ పుణ్యక్షేత్రం యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహా స్వామి వారి జన్మ నక్షత్రం స్వాతి సందర్భంగా స్వామి వారి గిరి ప్రదక్షిణలో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పాల్గొన్నారు. ముందుగా స్వామి పాదాల వద్ద కొబ్బరికాయ కోటి గిరిప్రదక్షణలో పాల్గొన్నారు. మెట్ల దారిలో కొండ పైకి చేరుకుని స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు వేద ఆశీర్వచనం చేసారు. ఆలయ ఈవో భాస్కరరావు స్వామి వారి ఫోటో ప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత మీడియాతో మాట్లాడుతూ .. యాదాద్రి లో స్వామి వారు పంచ నరసింహా స్వామి వారి గిరి ప్రదక్షిణ లో పాల్గొని స్వామి వారిని దర్శించుకోవడం సంతోషంగా ఉంది అన్నారు. ఈసందర్భంగా స్వామి వారి కృప తెలంగాణ రాష్ట్ర ప్రజలపై ఉండాలి అని స్వామి వారిని కోరుకుంటున్నానని, స్వామి ఆశీసులతో కేసీఆర్ యాదాద్రి ఆలయాన్ని ఇంత పెద్ద ఎత్తున వందల ఏండ్లు నిలిచి ఉండేలా నిర్మచడానికి కేసీఆర్‌కి స్వామి వారు శక్తిని ఇవ్వడం తెలంగాణ ప్రజల అదృష్టం అన్నారు. టెంపుల్ సిటీ ఆప్ దీ నేషన్‌గా అభివృద్ధి చేశారన్నారు. కేసీఆర్ యాదాద్రి ఆలయాన్ని రూ.1200 కోట్లతో చేసిన అభివృద్ధి లో పెండింగ్ లో వున్న పనులను రాజకీయాలు కు అతీతంగా భక్తులకు ఇబ్బంది లేకుండా ప్రస్తుత ప్రభుత్వం పూర్తి చేయాలని కోరారు.. తెలంగాణ ప్రజలు స్వామి వారి స్వతి నక్షత్రం రోజు గిరిప్రదక్షణలో పాల్గొని స్వామివారి క్రుపకు పత్రులు కావలి అన్ని రాష్ట్ర ప్రజలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ నాయకులు బూడిద బిక్షామయ్యగౌడ్, యాదగిరిగుట్ట మండల పార్టీ అధ్యక్షుడు కారే వెంకటయ్య ,యాదగిరిగుట్ట టౌన్ అధ్యక్షుడు పాపట్ల నరహరి,నాయకులు గడమీద రవి, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పైరవీలకు తావు లేకుండా లబ్ధిదారుల ఎంపిక

-పేర్లు నమోదు కాని వారు హెల్ప్‌డెస్క్ ద్వారా నమోదు చేయాలి

-ప్రతి ఒక్కరికి న్యాయం చేయడమే ప్రజాప్రభుత్వ ధ్యేయం

-ప్రభుత్వ విఫ్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య

**యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :** యాదగిరిగుట్ట పట్టణంలోని 5వ వార్డు లో నిర్వహించిన ప్రజాపాలన గ్రామ సభ రాష్ట్ర ప్రభుత్వ విఫ్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ముఖ్యఅతిథిగా హాజరై పరిశీలించారు. ఈ సందర్భంగా బీర్ల ఐలయ్య మాట్లాడుతూ ఎలక్షన్ సమయంలో హామీ ఇచ్చినటువంటి అభయ హస్తం 6 గ్యారంటీలను ఒక్కొక్కటిగా ఇంప్లిమెంట్ చేస్తు తెలంగాణలో ప్రతి పేద కుటుంబానికి సంక్షేమ పథకాలు అందాలనే ఉద్దేశంతో రైతులందరికీ రైతు భరోసా, భూమి లేని వ్యవసాయ కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇండ్లు లేని వారికి ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డు లేని వారికి రేషన్ కార్డులు ఈ నాలుగు పథకాలను ఇంప్లిమెంట్ చేయడం కోసం ఆలేరు నియోజకవర్గంలో ప్రతి గ్రామంలో ప్రజాపాలనలో గ్రామసభల ద్వారా లబ్ధిదారులను ఎంపిక చేయడం జరుగుతుందని, ఎలాంటి పైరవులకు తావు లేకుండా నేరుగా లబ్ధిదారులకు న్యాయం జరిగేలా గ్రామ సభలలో లబ్ధిదారులను సెలక్షన్ చేయడం జరుగుతుంది అన్నారు. ఇప్పటికీ ఎవరైనా మిస్ అయి ఉంటే వెంటనే హెల్ప్ లైన్ డెస్క్ ల ద్వారా వారి పేర్లు నమోదు చేసుకోవాలని తెలిపారు అర్హులైన రైతుల అందరికీ రైతు భరోసా తో పాటు భూమి లేని వ్యవసాయ కూలీలకు కూడా జాతీయ ఉపాధి హామీ పథకంలో 2023 - 24 సంవత్సరంలో కనీసం 20 రోజులు పని చేసి జాబ్ కార్డు ఉన్నవారికి సంవత్సరానికి రూ.12వేలు ఇందిరమ్మ ఆత్మ భరోసా ఇవ్వబోతున్నామని తెలిపారు. ప్రతి నియోజకవర్గానికి సంవత్సరానికి 3500 ఇందిరమ్మ ఇళ్లను ఇస్తూ ఐదు సంవత్సరాలలో ఇండ్లు లేని వారందరికీ ఇండ్లు ఇస్తామని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనడం చాలా సంతోషంగా ఉంది అన్నారు . కావున ఈ పథకాలు అన్నిటిని అర్హులైన వారు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు ప్రజాపాలన ద్వారా ఆలేరు నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి జరిగేలా కృషి చేస్తామన్నారు..ఈ కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్, యాదగిరిగుట్ట మున్సిపల్ చైర్మన్, యాదగిరిగుట్ట మున్సిపల్ కౌన్సిలర్లు, అధికారులు, డిఆర్డిఓ , యాదగిరిగుట్ట మున్సిపల్ కమిషనర్, ఐదవ వార్డు గ్రామ ప్రజలు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.







# ఛతీస్‌ఘడ్ ఎన్‌కౌంటర్‌లో చండూరు,పుల్లెంలవాసి మృతి

*చండూరు రూరల్,జనవరి22,ప్రభాతవార్త:*

ఛతీస్‌ఘడ్ ఎన్‌కౌంటర్‌లో నల్లగొండ జిల్లా చండూరు మండలం పుల్లెంల గ్రామానికి చెందిన మావోయిస్టు నాయకుడు పాక ముత్తయ్య అలియాస్ అనుమంతు మృతొ చెందినట్లు మంగళవారం సోషల్ మీడియా లో విస్తృతంగా ప్రచారం జరుగుతుంది.గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం పుల్లెంల గ్రామానికి చెందిన పాక చంద్రయ్య,ఎట్టెమ్మలకు ఆరుగురు సంతానం.అందలో హనుమంతు పెద్దవాడు కాగా ముగ్గురు చెల్లెడ్లు,ఇద్దరు తమ్ముళ్లు వున్నారు.ఛత్తీస్‌ఘడ్ గరియాబాద్‌లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో పాక హనుమంతు మృతి చెందినట్లు ప్రచారం జరుగుతుండటంతో ఆయన స్వగ్రామం పుల్లెంలలో విషాదఛాయలు నెలకొన్నాయి.హనుమంతు 7వ తరగతివరకు పుల్లెంల ప్రభుత్వ పాఠశాలలో చదువుకోగా,8వ తరగతి నుండి ఇంటర్ వరకు ప్రభుత్వ జూనియర్ కళాశాల నల్లగొండలో విద్యనభస్యసించారు.నాగార్జున డిగ్రీ కళాశాలలో 1981 సంవత్సరంలో కళాశాల విద్యార్థి సంఘాల ఎన్నికల్లో రాడికల్స్ స్టూడెంట్ యూనియన్ నాయకుడైన హనుమంతు ఏబివిపి నాయకుడు శ్రీనివాస్ హత్య అనంతరం మావోయిస్టు పార్టీలోకి వెళ్లిపోయారు.45 సంవత్సరాల క్రితం మావోయిస్టు పార్టీలోకి వెళ్ళిన హనుమంతు ఇప్పటివరకు అజ్ఞాతంలోనే గడిపారు. పాక హనుమంతు తల్లిదండ్రులు సంవత్సరం క్రితం చనిపోయారు.కాగా గతంలో కూడా ఈయన పాముకాటుకు గురై చనిపోయారని,రెండు సార్లు ఎన్‌కౌంటర్‌లో చనిపోయారని ప్రచారం జరిగింది. ఇప్పుడు ఆయన మృతిపై అధికారికంగా సమాచారం రావాల్సి ఉంది.

# అర్హులకు తప్పని తిప్పలు

....ధరఖాస్తుల పేరుతో కాలం వెళ్లదీస్తున్న కాంగ్రెస్ సర్కార్

.. రేవంత్ సర్కారుపై గ్రామసభల్లో పెల్లుబికిన జనాగ్రహం

**చండూరు,జనవరి22,ప్రభాతవార్త:** ధరఖాస్తుల పేరుతో రేవంత్ సర్కార్ కాలం వెళ్లదీస్తుందని, ఇది ప్రజా పాలన కాదు,పజా వ్యతిరేక పాలన అని భారతీయ యువమోర్చా రాష్ట్ర నాయకులు పిన్నింటి నరేందర్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లు,రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా తదితర పథకాల లబ్దిదారుల జాబితాను సిద్ధం చేయడంలో అధికారులు విఫలం అయ్యారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రజా పాలనపట్ల ప్రజలు ఎంత ఆగ్రహంతో ఉన్నారో ఇప్పటికైనా అర్థం చేసుకోవాలన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో ఆడంబరంగా నిర్వహిస్తున్న గ్రామసభల సాక్షిగా ప్రభుత్వంపై ప్రజల్లో నెలకొన్న వ్యతిరేకత తేటతెల్లమైందని కాంగ్రెస్ ఏడాది పాలనపై ఎద్దేవా చేశారు.సిఎం విదేశాల్లో,మంత్రులు పక్క రాష్ట్రాల్లో ఉంటే ప్రజలను ఎవరు పట్టించుకోవాలని ప్రశ్నించారు.మరోవైపు కార్యకర్తలకే పథకాలు ఇస్తామని అధికార పార్టీ ఎమ్మెల్యేలు,నాయకులు చెప్పడం సిగ్గు చేటన్నారు.తూతూ మంత్రంగా గ్రామ సభలు నిర్వహిస్తూ ప్రజలకు పథకాలు ఎగ్గొటండం కాదా అని విమర్శించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యులు నకిరేకంటి లింగస్వామిగౌడ్,బిజెవైఎం మాజి మండల అధ్యక్షులు ఆస్కాని శ్రీను సాగర్,తదితరులు పాల్గొన్నారు.



# క్రీడా సామాగ్రి పంపిణి

**చండూరు,జనవరి22,ప్రభాతవార్త:** లయన్స్‌క్లబ్ చండూరువారి ఆధ్వర్యంలో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థుల శారీరక మానసిక ధృఢత్వం కొరకు క్రీడా సామాగ్రిని పిఎంజెఎఫ్ లయన్ మదన్ మోహన్ రేపాల బహుకరించారు.ఈ సందర్భంగా ఆయనచేత యువత సాధికారత అంశంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ లయన్ సంగు జానయ్య, కార్యదర్శి లయన్ లతీఫ్‌పాషా,కోశాధికారి లయన్ వెంకట్‌రెడ్డి,లయన్ లవకుమార్,లయన్ నెల్లూరి శ్రీనివాస్ లయన్ పాపిరెడ్డి,లయన్ ప్రదీప్,లయన్ పిచ్చయ్య, పాఠశాల ప్రధానోపాద్యాయులు ఎడ్ల భిక్షం,ఉపాద్యాయిని ఉపాద్యాయులు పాల్గొన్నారు.

# వార్డులలో ప్రజాపాలన గ్రామ సభ నిర్వహించిన మున్సిపల్ చైర్మన్ రజిత శ్రీనివాస్

*నకిరేకల్ ప్రభాతవార్త జనవరి 22*

అర్హత గల పేదలందరికీ సంక్షేమ పథకాలు అందజేస్తామని నకిరేకల్ మున్సిపల్ చైర్మన్ రజిత శ్రీనివాస్ గౌడ్ తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ గాజుల సుకన్య శ్రీనివాస్ అన్నారు బుధవారం నాడు నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలో గల నాలుగు వార్డులలో నిర్వహించిన ప్రజా పాలన గ్రామసభలలో పాల్గొని రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజా పాలనలో భాగంగా రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇండ్లు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అటువంటి పథకాలకు అర్హులైన వారికి పారదర్శకంగా పథకాలను అందజేయడం జరుగుతుందని ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకొని వారు జాబితాలో పేర్లు రానివారు ఎలాంటి అపోహలను పెట్టుకోవద్దని గ్రామ సభలో గాని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన కేంద్రంలో గాని దరఖాస్తు చేసుకోవచ్చని చెప్పారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చౌ గోని రజిత శ్రీనివాస్ గౌడ్ మున్సిపల్ కమిషనర్ బాలయ్య మున్సిపల్ వైస్ చైర్మన్ మురారి శెట్టి ఉమారాణి కృష్ణమూర్తి తెలంగాణ మహిళ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ మరియు



నాలుగో వార్డ్ కౌన్సిలర్ గాజుల సుకన్య మాజీ ఎంపీపీ లింగాల వెంకన్న భానోత్ వెంకన్న పోతుల సునీత రవీందర్ యాసారపు లక్ష్మీ వెంకన్న చౌగోని రాము లు సైదులు మట్టపల్లి కవిత వీరేందర్ కందాల బిక్షం రెడ్డి భోగి కార్ పరమేష్ చెంచుల పరమేష్ బండపల్లి శ్రీనివాస్ చెంచుల యాదగిరి బండ గొర్ల సుజాత వెంకన్న మండల వెంకన్న తదితరులు పాల్గొన్నారు

## బాధిత కుటుంబానికి బియ్యం, నగదు అందజేత

*చిట్యాల రూరల్, జనవరి 22, ప్రభాతవార్త :*



చిట్యాల మండలంలోని గుండ్రాంపల్లి గ్రామానికి చెందిన సగ్గాల అశోక్ ద్వితీయ కుమార్తె సగ్గాల కావ్య ఈనెల 18న అనారోగ్యంతో మృతి చెందింది. బుధవారం కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు నమ్ముల విజయ్ కుమార్ గౌడ్ ఆపార్టీ నాయకులతో కలిసి బాధిత కుటుంబాన్ని పరామర్శించి, ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలిపారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ తరుపున రూ.8వేల నగదుతోపాటు 25కిలోల బియ్యాన్ని బాధిత కుటుంబా నికి అందజేశారు. ఈకార్యక్రమంలో నాయకులు దుబ్బ కుమార స్వామి, బండ అంజయ్య, దోర్నాల రామచంద్రం, మారగోని అంజయ్య, బస్సు మధుసూధన్, అంబాల ప్రవీణ్, మిద్దెల మధు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి హనుమాన్ యూత్ ఆర్థిక చేయూత



*చిట్యాల రూరల్, జనవరి 22, ప్రభాతవార్త :*

చిట్యాల మండలంలోని గుండ్రాంపల్లి గ్రామానికి చెందిన సగ్గాల అశోక్ ద్వితీయ కుమార్తె సగ్గాల కావ్య ఈనెల 18న అనారోగ్యంతో మృతి చెందగా ఆగ్రామానికి చెందిన హనుమాన్ యూత్ అసోసియేషన్ సభ్యులు బుధవారం రాత్రి మృతురాలి నివాసానికి వెళ్లి తల్లిదండ్రులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలిపారు. హనుమాన్ యూత్ తరుపున సభ్యులందరుకలిసి రూ.10వేలు నగదును ఆర్థిక సాయంగా అందజేసి ఉదారతను చాటుకున్నారు. ఈకార్యక్రమంలో హనుమాన్ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి ప్రసన్నరాజ్ సంతాపం

*కట్టంగూర్, జనవరి 22, ప్రభాతవార్త*



మండలంలోని పందెనపల్లి గ్రామానికి చెందిన అక్కెనపల్లి యాదయ్య తల్లి పార్వతమ్మ మృతి చెందటం ఆమె మృతదేహానికి టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నల్లగాటి ప్రసన్నరాజు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి ఆర్థిక సహాయం అందజేశారు.ఆయన వెంబటి మండల పార్టీ అద్యక్షులు ఊట్కూరి ఏడు కొండలు, కట్టంగూరు మాజీ పిఎసిఎస్ చైర్మన్ నూక సైదులు యాదవ్, పందెన పల్లి మాజీ సర్పంచ్ ముప్పిడి యాదయ్య, చిట్యాల రాజిరెడ్డి, శిశుపాల్ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ గంట ప్రవిన్, దేవరకొండ నరేష్, గద్దపాటి రమేష్, గద్దపాటి నర్సింహా, యాదగిరి, పంతులు యాదగిరి, సంగటి పెద్ద నర్సింహా, బాలసైదులు, రాజు, సతీష్, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచిన వల్లాల ఆదర్శ పాఠశాల విద్యార్థిని శ్రీవిద్య

*శాలిగౌరారం ప్రభాతవార్త జనవరి 22*



మంగళవారం రోజు నల్లగొండ జిల్లాలో, జిల్లా స్థాయిలో ఇంగ్లీష్ ఒలింపియాడ్ పోటీలు నిర్వహించారు, జిల్లా నలుమూలల నుండి వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొన్నారు,ఈ పోటీల్లో వల్లాల ఆదర్శ పాఠశాలకు చెందిన 9వ తరగతి విద్యార్థి శ్రీవిద్య జిల్లా ప్రథమ బహుమతి పొందారు,ఈ సందర్భంగా ఆంగ్ల విభాగాధిపతి చిత్తలూరి సత్యనారాయణ మాట్లాడుతూ ఈ ఆధునిక సమాజంలో ఆంగ్ల విద్య ఆవశ్యకత ఎంతో ఉందని,ఆ దిశగా మేము ప్రయత్నంచేస్తున్నామనడానికి ఇలాంటి ఫలితాలు నిరూపిస్తాయని పేర్కొన్నారు,ఈ సందర్భంగా శ్రీవిద్య ను పాఠశాల ప్రిన్సిపాల్ కృష్ణమోహన్ మరియు ఇంగ్లీష్ ఉపాధ్యాయులు చిత్తలూరి సత్యనారాయణ, సంధ్యారాణి మరియు ఇతర ఉపాధ్యాయ బృందం అభినందనలు తెలియజేశారు




## లిస్టులో పేరు లేకుంటే ఆందోళన చెందవద్దు

: ఎంఎల్ఏ వేముల వీరేశం



**చిట్యాల, జనవరి 22, ప్రభాతవార్త** గ్రామసభ ఆమోదంతోనే సంక్షేమ పథకాలు అమలు చేస్తామని ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. బుధవారం మున్సిపాలిటీలో జరిగిన ప్రజాపాలన గ్రామసభలో పాల్గొని మాట్లాడారు. లిస్టులో పేరు లేదని ఆందోళన చేయవద్దని అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందుతాయని తెలిపారు. ప్రతి గ్రామానికి కానీ స్వయంగా వచ్చి నిరుపేదలకు ఇండ్ల స్థలం మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. భూమి లేని వారికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అందిస్తామని తెలిపారు. కలెక్టర్ ఇలా త్రిపాటి మాట్లాడుతూ ఇప్పటివరకు నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో గ్రామ సభలో ప్రశాంతంగా కొనసాగుతున్నాయని తెలిపారు. కొత్త రేషన్ కార్డుల కోసం ప్రతిపాదనలు మాత్రమే కొనసాగుతున్నాయని రేషన్ కార్డులు మంజూరు కాలేదని తెలిపారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఉన్నా మండల అధికారులను జిల్లా అధికారులను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, వైస్ చైర్మన్ కూరెళ్ళ లింగస్వామి, కౌన్సిలర్లు బెల్లి సత్తయ్య, జడల పూలమ్మ చిన్న మల్లయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు

## బాధిత కుటుంబాలకు మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి పరామర్శ

*చిట్యాల రూరల్, జనవరి 22, ప్రభాతవార్త :*



చిట్యాల మండలంలోని నేరడ గ్రామానికి చెందిన సీపీఎం నాయకులు, ప్రజా నాట్య మండలి కళాకారుడు కామ్రేడ్ మందుగుల యాదయ్య, పెందోట అమ్మాయమ్మ ఇటీవల మృతిచెందారు. బుధవారం సీపీఎం కేంద్ర కమిటీ సభ్యుడు, మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు ఆపార్టీ శ్రేణులతో కలిసి నేరడలోని మృతుల నివాసాలకు వేర్వేరుగా వెళ్లి యాదయ్య, అమ్మాయమ్మ చిత్రపటాలకు పూలమాలలు వేసి అంజలి ఘటించారు. బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి, తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట ఆపార్టీ జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య, మండల నాయకులు కందగట్ల గణేష్, కల్లూరి క్షత్రయ్య, పోలోజు ఈశ్వరాచారి, చెన్నోజు పాండు పాల్గొన్నారు.

# కళల తేజం ముసిని అంజిబాబు

*దేవరకొండ, జనవరి 22, ప్రభాతవార్త:*

యూట్యూబ్ ఫోక్ యాక్టర్ గా నటించి తీసిన కొన్ని పాటలు ముసిని అంజి బాబుకు పేరు తీసుకు రావడంతో పాటు జనాలు మాట్లాడుకునేటట్టు చేశాయి. అందులోని మంచి డాన్స్ తో ఇప్పటికీ యూట్యూబ్ లో ఎక్కడో ఒక దగ్గర రోజు తన పాటలను వీడియోల ద్వారా ప్రేక్షకులు వింటూనే ఉన్నారు. ఆయన తీసింది కొన్ని పాటలే కానీ ఆయనకు దేవరకొండ నియోజకవర్గ ప్రాంతంతో పాటు తెలంగాణ స్థాయిలో మంచి పేరు తెచ్చిపెట్టినాయి. చివరికి మంగళవారం ఇంటర్నేషనల్ మల్టీ టాలెంటెడ్ పురస్కార్ అవార్డును అందుకునేటట్టు చేసినాయ్. యూట్యూబ్ ఫోక్ సాంగ్ హీరోగానే కాదు, వ్యాపారవేత్తగా, రియల్ ఎస్టేట్ వ్యాపారిగా, జర్నలిస్టుగా కూడా అంజిబాబు పేరు తెచ్చుకున్నాడు. తమ కళలను సైతం ప్రపంచానికి చూపించిండు. అంజి బాబు దేవరకొండ పట్టణంలో జన్మించి తన ప్రతిభ ను వ్యాప్తి చేస్తున్నాడు. అందుకే హైదరాబాద్ లో బీర్ల ఆడిటోరియంలో గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని మాస్టర్ కేశవ్ కరాటే అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇంటర్నేషనల్ అవార్డుల కార్యక్రమంలో భాగంగా మార్షల్ ఆర్ట్స్ కరాటే కుంఫు, వివిధ రంగాలలో ప్రత్యేక ప్రతిభను కనబరిచిన అర్హులను గుర్తించి స్పెషల్ కేటగిరిలో ఇంటర్నేషనల్ అవార్డులను అందించారు. అందులో భాగంగానే తన కళలకు ముద్ర వేసుకున్న అంజి బాబు మంగళవారం ఇంటర్నేషనల్ మల్టీ టాలెంటెడ్ పురస్కార్ అవార్డు అందుకున్నట్లు బుధవారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. ప్రతి ఒక్కరిలో ఏదో ఒక రంగంలో టాలెంట్ అనేది ఉంటుందని, దానిని కార్యాచరణలో పెడితే ఏ రంగంలోనైనా రాణించవచ్చని పేర్కొన్నారు. ఇంటర్నేషనల్ అవార్డు తన బాధ్యతను పెంచిందని చెప్పారు. తమను గుర్తించి అవార్డు రావడానికి సహకరించిన ఆయుష్ కరాటే అకాడమీ మాస్టర్ చైతన్యకు, ఇంటర్నేషనల్ అవార్డు అందించిన కేశవ్ కరాటే అకాడమీ ఫౌండర్ , కరాటే మాస్టర్ కేశవ్ గౌడ్ లకు ఈ సందర్భంగా ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు,



# ప్రభుత్వాసుపత్రులలో సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలి

జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి





**నల్గొండ ప్రభాతవార్త ప్రతినిధి జనవరి 22** బుధవారం నకిరేకల్ మండలం, ఓగోడు ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. వైద్య ఆరోగ్య కేంద్రానికి వస్తున్న రోగుల వివరాలను అవుట్ పేషెంట్, ఇన్ పేషెంట్ రిజిస్టర్ లను తనిఖీ చేశారు. అలాగే గర్భిణీ స్త్రీలకు ప్రతినెల చికిత్సలు నిర్వహించే ఏ ఎన్ సి రిజిస్టర్ సైతం పరిశీలించారు. పి హెచ్ సి లో ప్రసవాలు లేక పోవడంపై ఆమె మాట్లాడుతూ జీరో డెలివరీలు ఎందుకు ఉన్నాయని అడిగారు. ఇక్కడ డెలివరీలు నిర్వహిస్తున్నారా? సి సెక్షన్ చేస్తున్నారా? డాక్టర్లందరూ విధులకు హాజరవుతున్నారా అని వైద్య అధికారిని ప్రశ్నించారు. ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాలకు గ్రామీణ ప్రాంతాల నుండి పేద ప్రజలే ఎక్కువగా వస్తారని ,వారికి సరైన వైద్య సేవలనందించి వారి ప్రాణాలు కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వ డాక్టర్ల పైనే ఉందని అన్నారు. ఇందుకోసం ప్రభుత్వం డాక్టర్లు, సిబ్బందితోపాటు, లక్షల రూపాయలు వెచ్చించి సౌకర్యాలను సైతం కల్పిస్తున్నదని తెలిపారు. ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం స్థాయిలోనే సాధారణ ప్రసవాలను ప్రోత్సహించినట్లయితే మాత,శిశు సంరక్షణతో పాటు, మాతా శిశు మరణాలను తగ్గించవచ్చని, జిల్లా స్థాయి ఆస్పత్రులపై భారాన్ని తగ్గించవచ్చని అన్నారు. ఇందుకోసం ప్రభుత్వం తరఫున అవసరమైన అన్ని సౌకర్యాలను కల్పిస్తామని చెప్పారు. ఏలాంటి సమస్య లేకున్నప్పటికీ ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చిన రోగులను కావా లని ప్రైవేట్ ఆస్పత్రులకు పంపించినట్లు తమ దృష్టికి వస్తే అలాంటి డాక్టర్ల లైసెన్సు రద్దు చేస్తామని ఆమె హెచ్చరించారు. అత్యవసరమైతే తప్ప సమస్య ఉన్న కేసుల విషయంలోనే పై ఆసుపత్రులకు రెఫర్ చేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో డాక్టర్ యోగ ఎస్ వి డాక్టర్ శృత సిహెచ్ఓ నరసింహ చారి సురేష్ ప్రేమ్ కుమార్ పాల్గొన్నారు

# బోగస్ జాబితాలను ఎవరు నమ్మవద్దు

జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



**నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త జనవరి 22** ప్రభుత్వం తరఫున ఇప్పటివరకు ఎలాంటి అనుమతి పొందిన జాబితాలు విడుదల చేయలేదు.మండల స్థాయిలో మండల ప్రత్యేక అధికారి, జిల్లా స్థాయిలో జిల్లా కలెక్టర్ చెప్పిన, అనుమతించిన జాబితాలను మాత్రమే ప్రజలు నమ్మాలి జిల్లా కలెక్టర్ నల్గొండ జిల్లాలో కొన్ని గ్రామపంచాయతీలు ,మున్సిపల్ వార్డులలో ఆయా పథకాల కింద లబ్ధి పొందిన లబ్ధిదారుల వివరాల జాబితా అంటూ గ్రామాలు, సామాజిక మధ్యమాలలో సర్క్యులేట్ చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చింది ఇది ఎంత మాత్రం నిజం కాదు. ప్రజలు ఎవరు ఈ విషయాలను నమ్మవద్దు రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు గ్రామసభలలో ఆయా పథకాల కింద ఇంతకు ముందు దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుదారుల పేర్లు మాత్రమే చదువుతున్నాము ఇవి ఎట్టి పరిస్థితులలో ఆమోదించిన జాబితాలు కాదు. అంతేకాక ఇది తుది జాబితాలు కూడా కాదు ఆయా పథకాలకు గ్రామసభలలో మళ్లీ దరఖాస్తులు తీసుకుంటున్నాము ప్రజా పాలన సందర్భంగా సమర్పించిన దరఖాస్తులు, రాష్ట్ర ప్రజావాణిలో ,జిల్లా ప్రజావాణిలో సమర్పించిన దర ఖాస్తులు, కుటుంబ సర్వే సందర్భంగా సమర్పించిన దరఖాస్తులు, అలాగే ప్రస్తుతం గ్రామ సభల్లో సమర్పించిన దరఖాస్తులు ప్రజా పాలన మీసేవ కేంద్రాలలో సమర్పించిన అన్ని దర ఖాస్తులను క్రోడీకరించి, పరిశీలించిన మీదట మాత్రమే అర్హత జాబితాను తయారు చేయడం జరుగుతుంది అందువల్ల ప్రజలు ఎవరు ఇతరుల మాటలను నమ్మి మోసపోవద్దు.జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

# సంక్షేమ పథకాల అమలు నిరంతర ప్రక్రియ

ఎమ్మెల్యే వేముల వీరేశం





**చిట్యాల రూరల్, జనవరి 22, ప్రభాతవార్త :**పేదలకు సంక్షేమ ఫలాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పలు సంక్షేమ పథకాల అమలు ప్రక్రియ నిరంతరంగా జరుగుతుందని ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పలు సంక్షేమ పథకాలకు లబ్ధిదారుల ఎంపిక కోసం బుధవారం చిట్యాల మండలం వట్టిమర్తి గ్రామంలో జరిగిన ప్రజాపాలన గ్రామసభలో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు.. ఈ నెల 26 నుంచి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలుచేయనున్న రైతుభరోసా, ఇందిరమ్మ ఇళ్లు, ఆహారభద్రత కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల గురించి వివరించారు. దేశంలోనే మొదటిసారిగా భూమి లేని వారికి రూ.12వేలు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయిందన్నారు. సంక్షేమ పథకాల అమలుకు రాష్ట్ర ప్రభుత్వం క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహించి అర్హులను ఎంపిక చేసేందుకు గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జాబితాలో పేర్లు లేని అర్హులు ఆందోళన చెందాల్సిన పనిలేదని మరోసారి గ్రామపంచాయతీ, ఎంపీడీవో కార్యాలయాల్లో దరఖాస్తులు ఇవ్వాలని సూచించారు. లబ్ధిదారుల ఎంపికలో ఎలాంటి పొరపాట్లకు ఆస్కారం లేకుండా అధికారులు చూసుకోవాలని పేర్కొన్నారు. ప్రజలతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఓవృద్ధురాలు తనకు పెన్షన్ రావడం లేదని, రెండేళ్లుగా పక్షవాతంతో బాధపడుతున్నట్లు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా పెన్షన్ వచ్చేలా చూస్తానని బదులిచ్చారు. అదేవిధంగా గ్రామంలోని ఇళ్ల మీదుగా ప్రమాదకరంగా సాగుతున్న 11 కేవీ విద్యుత్ తీగలను మార్చి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని గ్రామస్తులు ఎమ్మెల్యేను కోరగా.. ఆయన వెంటనే స్పందించి విద్యుత్ తీగలను మార్చేందుకు చర్యలు చేపట్టాలని సంబంధిత ట్రాన్స్ కో ఏఈని ఆదేశించారు. అంతకుముందు గ్రామంలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం గ్రామంలోని ఉప్పలమ్మ దేవతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్పర్సన్ నర్రా వినోద మోహన్ రెడ్డి, ఎంపీడీవో ఎస్పీ జయలక్ష్మి, తహసీల్దార్ కృష్ణ నాయక్, గ్రామ ప్రత్యేకాధికారి నర్సింహా, పంచాయతీ కార్యదర్శి పరమేష్, ట్రాన్స్ కో ఏఈ రవీందర్ రెడ్డి, ఏఎన్ఎం నాగరాణి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గుడిపాటి లక్ష్మీనర్సింహా, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కాటం వెంకటేశం, మాజీ సర్పంచి బుర్రి రవీందర్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ సాగర్ల నరేష్ యాదవ్, గ్రామశాఖ అధ్యక్షుడు మేడి శ్రీను, పల్లపు భీమయ్య, మునుగోటి భాగ్యలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## నల్లగొండ వార్త

# అర్హులకు లబ్ధి చేకూర్చేందుకే గ్రామసభలు



మండల తహశీల్దార్ గుగులోతు ప్రసాద్

**కట్టంగూర్, జనవరి 22, ప్రభాతవార్త** అర్హులందరికీ లబ్ధి చేకూర్చేందుకే గ్రామాల్లో ప్రజా పాలన గ్రామ సభలను నిర్వహించడం జరుగుతుందని మండల తహసీల్దార్ గుగులోతు ప్రసాద్ పేర్కొన్నారు. బుధవారం మండలంలోని ఈదులూరులో జరిగిన గ్రామ సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ప్రజాపాలన గ్రామ సభల్లో ముసాయిదా జాబితాలను చదివి వినిపించి, చర్చించారు. అనంతరం తహశీల్దార్ గుగులోతు ప్రసాద్ మాట్లాడుతూ రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ రైతు భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల కొరకు గత ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్న వారి వివరాలను గ్రామ సభల్లో వివరించి, చర్చించడం జరుగుతుందని, ఇపుడు కొత్తగా దరఖాస్తు చేసుకున్న వాటిని తరువాత పరిశీలించడం జరుగుతుందన్నారు. దరఖాస్తులు స్వీకరించడం నిరంతర ప్రక్రియ అని తెలిపారు. అదేవిధంగా మండలంలోని రామచంద్రపురం లో జరిగిన గ్రామసభలో ఎంపీడీవో పెరుమాళ్ళ జ్ఞాన ప్రకాష్ రావు, మునుకుంట్లలో జరిగిన గ్రామసభలో మండల విద్యాధికారి అంబటి అంజయ్య, పందెనపల్లి జరిగిన గ్రామసభలో ఎంపీఓ చింతమల్ల చలపతి, ఎరసానిగూడెంలో జరిగిన గ్రామసభలో డిప్యూటీ తహశీల్దార్ జె.సుకన్య,బొల్లేపల్లిలో జరిగిన గ్రామసభలో మండల వ్యవసాయ అధికారి వై.గిరిప్రసాద్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ సిరిగిరి కుమార్ రెడ్డి లతోపాటు మండల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, రెవెన్యూ, గ్రామీణాభి .వృద్ధి సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

# అర్హులు దరఖాస్తు చేసుకోవాలి




**డిండి, జనవరి 22, ప్రభాతవార్త** మండల పరిధిలోని టీగౌరారం గ్రామపంచాయతీలో బుధవారం రోజు న గ్రామ సభ నిర్వహించడంతో గ్రామ ప్రజలందరూ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డుల ప్రక్రియ నిరంతర ప్రక్రియ కార్యక్రమానికి నోడల్ ఆఫీసర్ గా తాసిల్దార్ అంబటి ఆంజ నేయులు హాజరై మాట్లా డుతూ గ్రామ సభలో గ్రామ ప్రజలందరూ ఇంది రమ్మ ఇండ్ల జాబితాలో అర్హులై ఉండి పేరు రాని ప్రతి ఒక్కరూ దరఖాస్తు ఫారమ్ నింపి గ్రామ సభలో ఇవ్వాలని ఈ ప్రక్రియ నిరంతర ప్రక్రియ ఎవరు కూడా ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తాసిల్దార్ తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నాగేశ్వర్, సర్వేయర్ ముత్తయ్య పాల్గొన్నారు.

# నిబంధనలు ఎత్తివేయాలి

**మునగాల జనవరి 22 ప్రభాతవార్త** మండల పరిధిలోని రేపాల గ్రామంలో ఎంపీఓ దారా శ్రీనివాస్ గ్రామసభలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సోమపంగు జానయ్య వినతి పత్రం అందించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ పనిలో 20 రోజులు పనిచేసిన వారికే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇందిరమ్మ ఇండ్లు సంక్షేమ పథకాలు ఇస్తాననడం సరైనది కాదని దాన్ని ప్రభుత్వం నిబంధనలను వెనక్కితీసుకోవాలన్నారు. అర్హులైన నిరుపేదలందరికీ సంక్షేమ పథకాలు అందించాలని గ్రామసభలో కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు వ్యవసాయ కూలీలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాల దరఖాస్తుకు అవకాశం

ప్రభాతవార్త, నడిగూడెం(సూర్యాపేట)



ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా స్కీమ్స్ అర్హులైన ప్రతి ఒక్కరికి పథకాలు అందించాలన్న ఉద్దేశంతో కొత్తగా ధరఖాస్తులను మళ్లీ చేసుకోవడానికి ప్రభుత్వం మరో అవకాశం కల్పించింది. దీనిలో భాగంగా సూర్యాపేట జిల్లాలో మంగళవారం గ్రామ, వార్డ్ సభలు నిర్వహించగ మొత్తం 475 గ్రామ పంచాయితీలు ఉండగా 142 గ్రామ సభలు, 05 మున్సి పాలిటీ పరిదిలోని 141 వార్డులలో 35 వార్డ్ సభలను అధికారులు నిర్వహించారు. గ్రామ సభలలో 357 మంది రైతు భరోసా కొరకు, 4593 మంది ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కొరకు, 4221 మంది కొత్త రేషన్ కార్డుల కొరకు, 4418 మంది ఇందిరమ్మ ఇండ్ల కొరకు ధరఖాస్తు చేసుకున్నారు. మున్సి పాలిటీ పరిధిలో నిర్వహించిన వార్డ్ సభలలో 50 మంది మంది రైతు భరోసా కొరకు, 07 గురు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కొరకు, 676మంది కొత్త రేషన్ కార్డుల కొరకు, 717 మంది ఇందిరమ్మ ఇండ్ల కొరకు ధరఖాస్తు చేసుకున్నారు. జిల్లా వ్యాప్తంగా 407 మంది రైతు భరోసా కొరకు, 4600 మంది ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కొరకు, 4897 మంది కొత్త రేషన్ కార్డుల కొరకు, 5135 మంది ఇందిరమ్మ ఇండ్ల కొరకు ధరఖాస్తు చేసుకున్నట్లు జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తెలిపారు.

## డ్రగ్స్ రహిత సమాజం కోసం యువత పాటుపడాలి

మోతె.. జనవరి 22 ప్రభాతవార్త..




డ్రగ్స్ రహిత సమాజం కోసం యువత పాటుపడాలని ఎస్సై యాదవేందర్ రెడ్డి అన్నారు. బుధవారం పోలీస్ స్టేషన్ లో డివైఎఫ్ఐ మండల కమిటీ ఆధ్వర్యంలో రూపొందించిన" గంజాయి, డ్రగ్స్ నిర్మూలిద్దాం! యువతనుకాపాడుకుందాం!!"అను పోస్టర్ ను ఆయన ఆవిష్కరించి మాట్లాడుతూ ఎంతో భవిష్యత్తు ఉన్న యువత మారక దవ్యాలకు, గంజాయికి అలవాటు పడి ఎంతోమంది తమ జీవితాలను చిన్నాభిన్నం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దేశ భవిష్యత్తు యువత చేతిలో ఉందని, తాత్కాలిక ఆనందాల కోసం యువత వారి భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని సూచించారు.ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ మాజీ రాష్ట్ర నాయకులు మట్టిపల్లి సైదులు, డివైఎఫ్ఐ మోతే మండల అధ్యక్షులు వెలుగు మధు, మాజీ డివైఎఫ్ఐ నాయకులు కిన్నెర పోతయ్య, దోస పాటి శ్రీను, ఎల్ల సైదులు తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలు అమలు నిరంతరం ప్రక్రియ

### -సబ్ కలెక్టర్ నారాయణ్అమిత్

మిర్యాలగూడ, జనవరి 22 ప్రభాతవార్త




అర్హులైన పేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్అమిత్అన్నారు. ప్రజాపాలన గ్రామసభల్లో భాగంగా మిర్యాలగూడ మండలం యాద్గార్పల్లి గ్రామంలో నిర్వహించిన గ్రామసభను ఆయనపరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామసభలో ప్రభుత్వం ఈనెల 26 నుండి అమలు చేయనున్న ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, రేషన్కార్డులు,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలకు ఈనెల 16 నుండి 20 వరకు అధికారులు చేపట్టిన క్షేత్రస్థాయి పరిశీలనలను గుర్తించిన అర్హుల ముసాయిదాజాబితాను గ్రామసభలో చదివి వినిపించి, అభ్యంతరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పై సంక్షేమపథకాల జాబితాలో తమ పేర్లు రాకుంటే అందోళన చెందాల్సి న అవసరం లేదని, గ్రామసభల్లో అర్హులైన లబ్దిదారులు తమ దరఖాస్తులను అధికారులకు అందజేయవచ్చునన్నారు. అర్హుల తుది జాబితా ప్రకారంగానే వారికి ఆయా పథకాల లబ్ది చేకూరుతుందన్నారు. గ్రామసభలకు రాని లబ్దిదారులుమండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌంటర్లో తమ దరఖాస్తులను సమర్పించుకోవ్చన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి దేవ్సింగ్, తహశీల్దార్ హరిబాబు, ఎంపిడిఓ శేషగిరిశర్మ, కాంగ్రెస్ సీనియర్ నాయకులు గాయం ఉపేందర్రెడ్డి, పంచాయతీ కార్యదర్శి విజయ్కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీగణపతిస్వామివారికి ఘనంగా అభిషేకములు, అర్చనలు

మేళ్లచెరువు జనవరి 22 ప్రభాతవార్త



స్థానిక శ్రీఅరకల గణపతి ఆలయంలో, సువర్ణ కాలనీలో వేంచేసియున్న శ్రీవిఘ్నేశ్వరస్వామి ఆలయంలో, ప్రియానగర్లో వేంచేసియున్న శ్రీవి జయగణపతి దేవాలయంలో బుధవారం సందర్భంగా గణపతి స్వామివారికి పంచామృత అభిషేకములు, సహస్రనామ అర్చనలు, హోర తులు, లక్ష్మీగణపతి హోమములు, దైవనామ స్మరణ భజనలు, గుడి ోనవలు, విశేష అర్చనలు, పూజలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్ర ామాల్లో కొంకపాక రాధాకృష్ణమూర్తిశర్మ, యాతవాకిళ్ల భానుకిరణ్శర్మ, స్వర్ణయాజి వెంక టనారాయణ, వామదేవ శివాచార్యతోపాటు అదిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నా న్నరు.

# అర్హులందరికీ నూతన రేషన్కార్డులు అందజేస్తాం

### - తహసిల్దార్ జ్యోతి

మేళ్లచెరువు జనవరి 22 ప్రభాతవార్త



మండలంలోని రేవూరు, వెల్లటూరు, రామాంజనేయతండా, హేమ్లతండా గ్రామ పంచాయితీలలో బుధవారం జరిగిన గ్రామసభలలో తహసిల్దార్ పోలేని జ్యోతి మాట్లాడుతూ మండలంలోని 14 గ్రామ పంచాయితీలలో బియ్య o రేషన్కార్డులు లేని పేద కుటుంబాలు అందరికీ అర్హులకు తప్పనిసరిగా నూతన రేషన్ కార్డులను అందజేస్తామని అన్నారు. రైతు భరోసా, నూతన రేషన్కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయభరోసా, లబ్దిదారుల వివరాలను ప్రజలకు తెలియపరిచారు. ప్రభుత వ ప్రజా సంక్షేమ పథకాల గురించి సుదీర్ఘంగా వివరించారు. గ్రామాల ప్రజల నుంచి దరఖాస్తులు తీసుకున్నారు. ఈ గ్రామసభలలో జిల్లా కోఆపరేటివ్ బ్యాంక్ల అధికారి,మండల స్పెషల్ ఆఫీసర్ గజవెల్లి శ్రీనివాస్,ఎంపిడివో ఖాజ అజ్గర్ అలీ,ఎస్ఐ పరమేష్,మహ్మద్ అబ్దుల్ ఫరీద్,కన్నెకంటి శైలజ,హసావత్ సుశీల,మహ్మ ద్ మోషిన్ బాబా,మహ్మద్ అబ్దుల్ సుభానీ,చలికంటి నరేష్,చింతలచెరువు గోపి,వరకాల వినోద్కుమార్,జాతోత్ పద్మ,కాంపాటి వెంకటేశ్వర్లు,కొత్త ఉపేందర్,చక్కెర రాజశేఖర్రెడ్డి,కనిశెట్టి నాగేంద్రబాబు,మొర్రిమేకల అన్ని శాఖల అధికారులు,ఉద్యోగులు,సిబ్బంది, మాజీ ప్రజాప్రతినిధులు, పెద్ద సంఖ్యలో

## పిడిఎస్ బియ్యం అక్రమ రవాణా లో నిందితుల పట్టివేత

### వివరాలు వెల్లడించిన మిర్యాలగూడ డిఎస్పి రాజశేఖర్ రాజు

మిర్యాలగూడ, జనవరి 22 ప్రభాతవార్త

అక్రమంగా పిడిఎస్ బియ్యం తరలిస్తూ పట్టుబడ్డ కేసులో బుధవారం కీలక నిందితుడిని అరెస్టు చేసినట్లు మిర్యాలగూడ డి.ఎస్.పి కె. రాజశేఖర్ రాజు తెలిపారు. బుధవారం కేసు వివరాలు వెల్లడిస్తూ ఈనెల 12వ తారీఖున ఈదులగూడా చౌరస్తా వద్ద ఆంధ్రకు అక్రమంగా తరలిస్తున్న బియ్యం వాహనాన్ని వన్ టౌన్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. డ్రైవర్ మచ్చ రవి ని విచారించగా పోతుగంటి శ్రీనివాస్ అలియాస్ పల్లీల శ్రీను అనే బియ్యం వ్యాపారి సూచనల మేరకు కేతావత్ తండా కు చెందిన కోటమ్మ లబ్దిదారుల వద్ద కొనుగోలు చేసి నిల్వచేసిన 50 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యాన్ని అశోక్ లేలాండ్ వాహనంలో ఆంధ్రకు తరలిస్తున్నట్లుగా తెలిపాడు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు బుధవారం పట్టణంలోని రాజీవ్ చౌక్ వద్ద నిందితులిద్దరిని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు. కేసును చాకచక్యంగా ఛేదించిన వన్ టౌన్ ఎస్ఐ సైదిరెడ్డిని ప్రత్యేకంగా అభినందించారు.

## సైబర్ మోసాలపై జాగ్రత్త వహించాలి

### సైబర్ మోసాలపై జాగ్రత్త వహించాలి
### - సాంకేతిక పరిజ్ఞానంతో పెరుగుతున్న మోసాలు
### - ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

- ఎస్ఐ జి.ముత్తయ్య

హుజూర్నగర్టౌన్ జనవరి 22 ప్రభాతవార్త



రోజు రోజుకు పెరుగుతున్న సైబర్ మోసాల పట్ల ప్రతి ఒక్క రు జాగ్రత్త వహించాలని ఎస్ఐ జి.ముత్తయ్య అన్నారు. బుధవారం హుజూర్నగర్ పట్టణంలోని గ్రీన్ఉడ్ పాఠశాలలో విద్యార్థులకు సైబర్ నేరాలు, డ్రగ్ ్స వినియోగం, రహదారి భద్రత విషయాలమీద అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ సాంకేతిక పరిజ్ఞానం పెరిగిన తర్వాత స్మార్ట్ ఫోన్ వినియోగం వల్ల అనేక మంది సైబర్ నేరగాళ్ల మాయలో పడి ఖాతాలోని డబ్బులు పోగొట్టుకుంటున్న సంఘటనలు ఎన్నో జరుగుతున్నాయన్నారు. ఈ విషయంలో అపరిచిత వ్యక్తులకు, సోషల్ మీడియా అకౌంట్లలో వ్యక్తిగత వివరాలు, బ్యాంక్ వివరాలు తెలపవ ద్దని, అలాగే సెల్ఫోన్కు వచ్చే అపరిచిత బ్లూ లింక్లను ఎట్టి పరిస్థితుల్లో ఓపెన్ చేయకూడదని హెచ్చరించారు. ఒకవేళ అలా చేస్తే ఫోన్ నెంబర్కు లింక్ అయిన ఖాతాల నుంచి తెలియకుండానే నగదు మాయమవుతుందన్నారు. అలాగే యువత గంజాయి, ఇతర మత్తు మందులకు బానిసలుగా మారి జీవితాలను నాశనం చేసుకోవద్దని తెలిపారు. ఎవరైనా విద్యార్థులు మత్తు మందులు సేవిస్తున్నట్లు, అమ్ముతున్నట్లు తెలిసినా వెంటనే 1930 లేదా సమీపంలోని పోలీస్స్టేషన్లో తెలపాలని అన్నారు. ఈవ్ టీజింగ్, ర్యాగింగ్ చేసే వారిపై కఠిన చర్యలుంటాయని హెచ్చరించారు. అలాగే రహదారిపై ప్రయాణం చేస్తున్న సందర్భంలో ద్విచక్ర వాహన దారులు హెల్మెట్, కారు ఇతర వాహనాలు నడిపేవారు సీట్ బెల్ట్ తప ్పనిసరిగా ధరించాలని తెలిపారు. రహదారుల మూలమలుపుల వద్ద,

## ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులకు అందేలా కృషి

### - ఆర్డీవో వి.శ్రీనివాసులు

హుజూర్నగర్టౌన్ జనవరి 22 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత ్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న అన్ని సంక్షేమ పథకాలను అర్హులకు అందించేలా కృషి చేస్తామని ఆర్డీవో వి.శ్రీనివాసులు అన్నారు. బుధవారం హుజూర్నగర్ మున ్సిపాల్టీ పరిధిలో 8, 9, 10, 11, 12, 13, 14 వార్డులలో వార్డుసభలు నిర్వహించారు. అందులో భాగంగా పట్టణంలోని 10వవార్డులో పాల్గొ ని మాట్లాడుతూ రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకున్న అర్హులైన లబ్దిదారులు పట్టణంలోని వార్డులవారీగా తమ పేర్లను సరి చూసుకొనిమార్పులు, చేర్పులు ఉంటే సంబంధిత అధికారులకు తెలియజేసి సరి చేసుకోవాలని తెలిపారు. ఈ కార ్య క్రమంలో కమీషనర్ శ్రీనివాసరెడ్డి,తహసిల్దార్ నాగార్జునరెడ్డి,కౌన్సిలర్ గుండా ఫణికుమారి,రాంరెడ్డిలు పాల్గొన్నారు. అలాగే పట్టణంలోని 11వ వార్డులో జరిగిన కార్యక్రమంలో కమీషనర్ కె.శ్రీనివాసరెడ్డి,మున్సిపల్ వైస్ చై ర్మన్ కోతి సంపత్రెడ్డి,కస్తాల శ్రావణ ్కుమార్,గల్లా వెంకటేశ్వర్లు,ఆట్లూరి హరిబాబు,దేవరం అనిత తదితరులు పాల్గొన్నారు.

## అర్హులందరికి సంక్షేమ పథకాలు అందుతాయి

### తహశీల్దార్ హరిబాబు

*మిర్యాలగూడ, జనవరి 22 (ప్రభాతవార్త*

అర్హులైన పేదలందరికి సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తామని మిర్యాలగూడ తహశీల్దార్ హరిబాబు అన్నారు.ప్రజాపాలన గ్రామసభల్లో భాగంగా బుధవారం మిర్యాలగూడ మండలం తక్కెళ్లపాడ్ గ్రామంలో నిర్వహించిన గ్రామసభలో అయనమాట్లాడుతూ ప్రభుత్వం ఈనెల 26 నుండి అమలు చేయనున్న ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా లబ్దిదారులఎంపికకు క్షేత్రస్థాయిలో అధికారుల పరిశీలన అనంతరం రూపొందించిన ముసాయిదా జాబితాను గ్రామసభలో చదివి వినిపించారు. దీనిపై అభ్యంతరాలుఉంటే తెలియజేయాలని వాటిని సమగ్రంగా వడపోసిన తర్వాతనే తుది జాబితా రూపొందిస్తామన్నారు. జాబితాలో పేరు లేని అయా పథకాలకు అర్హులైన లబ్దిదారులు ఉంటే



గ్రామసభలో దరఖాస్తులు అందజేయాలన్నారు. సంక్షేమ పథకాల అమలు, లబ్దిదారుల గుర్తింపు నిరంతరం ప్రక్రియ అనిదీనిపై ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. లబ్దిదారుల ఎంపికలో పూర్తి పారదర్శకంగా వ్యవహరించి అర్హులైన వారందరికి పథకాలు అందేలా చూడాలనిమాజీ సర్పంచ్ చౌగాని బిక్షంగౌడ్ అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ సత్యనారాయణ, పంచాయతీ కార్యదర్శులు కోడిరెక్క శైలజా, ఎఇఒ గోపి తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన వారిని గుర్తించడంలో ప్రభుత్వం విఫలం

### -మాజీ సర్పంచ్ బిక్షంగౌడ్

*మిర్యాలగూడ, జనవరి 22 (ప్రభాతవార్త*

నిజమైన లబ్దిదారులను గుర్తించి వారికి సంక్షేమ పథకాలు అమలు చేయడంలో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందనిమిర్యాలగూడ మండలం తక్కెళ్లపాడ్ గ్రామ మాజీ సర్పంచ్ చౌగాని బిక్షంగౌడ్ అన్నారు. బుధవారం మిర్యాలగూడ మండలం తక్కెళ్లపాడ్ గ్రామంలో జరిగిన గ్రామసభలో అయన మాట్లాడుతూ వ్యవసాయ భూములు, ప్రభుత్వ ఉద్యోగులు, కార్లు, అస్తులు ఉన్న కుటుంబాలను అయా పథకాలజాబితాలో అనర్హుల పేర్లను ఏలా చేర్చారని, అర్హుల పేర్లను జాబితాలో ఎందుకు ఇవ్వలేదని అధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు.



అనర్హులకు రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇళ్లు వచ్చాయని గ్రామసభలో తహశీల్దార్ దృష్టికి తీసుకెళ్లగా అయన సంబంధిత అధికారులతో విచారణ చేసి నిజమైన లబ్దిదారులకు అందేలా చూస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఇప్పటికైనాప్రభుత్వం వెంటనే అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్‌కార్డు ఇవ్వాలన్నారు.

## అర్హులైన లబ్దిదారులకు రేషన్‌కార్డులు, ఇండ్ల స్థలాలు ఇవ్వాలని బిఆర్ఎస్ నాయకుల వినతి

*మిర్యాలగూడ, జనవరి 22 (ప్రభాతవార్త*



అర్హులైన లబ్దిదారులందరికి రేషన్‌కార్డులు, ఇల్లు, ఇళ్ల స్థలాలు అందజేయాలని బిఆర్ఎస్ నాయకులు ఘంటా శ్రావణ్‌రెడ్డి, ధీరావత్‌రవినాయక్‌లు డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరిగిన ప్రజాపాలన కార్యక్రమంలో వినతిపత్రాన్ని సమర్పించి మాట్లాడారు. రేషన్‌కార్డు, ఇంటి స్థలం, ఇళ్ల కేటాయింపులో పార్టీలకతీతంగా మంజూరు చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు సక్రునాయక్, హేమ్లానాయక్, అంజి, సైదానాయక్ తదితరులు పాల్గొన్నారు.

## పారదర్శకంగా లబ్ధిదారుల ఎంపిక

*మాడుగులపల్లి, జనవరి 22 (ప్రభాతవార్త.*

తెలంగాణ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టి, పేదలకు అందించనున్న, నాలుగు సంక్షేమ పథకలైన, రేషన్ కార్డుల జారీ, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల లబ్దిదారులఎంపికల కోసం మండలం లోని, మాడుగులపల్లి, పూసల పాడు, గజాల పురం, ధర్మపురం, కొత్తగూడెం, నారాయణ పురం, చెరువుపల్లి గ్రామాలలో గ్రామసభలు నిర్వహించి అర్హుల జాబితాను గ్రామ కార్యాలయంలలో ప్రదర్శిస్తున్నట్లు తెలిపారు.ఇంకా అర్హులైన వారు, పేదలు ఉన్నట్లయితే దరఖాస్తు చేసుకోవాలని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమం లో, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గడ్డం వేణుగోపాల్ రెడ్డి. కాంగ్రెస్ నాయకులు ప్రభుత్వ అధికారులు, నాయకులు ప్రజలు పాల్గొన్నారు.



## అర్హులైన పేదలను గుర్తించండి

*మాడుగులపల్లి, జనవరి 22 (ప్రభాతవార్త*

.కాంగ్రెస్ ప్రభుత్వం అందించనున్న నాలుగు సంక్షేమ పథకాలైన, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా వంటి పథకాల ఎంపిక కు , గ్రామ కమిటీల తో, పాటు అధికారులు,గ్రామాలలో చేసేధి ఉత్త అడావుడి మాత్రమేన ని, గ్రామ కమిటీ లలో, కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా ఉండి, కాంగ్రెస్ పార్టీ లో తిరిగే వారినే, అర్హులుగా గుర్తిస్తున్నారని, ఇది ఏమాత్రం సరైనది కాదని, అధికారం శాశ్వతం కాదని, గ్రామాలలో అర్హులైన ప్రతి పేదవానికి ప్రభుత్వ పథకాలు , అందేలా చూడాలని,అందుకు అధికారులు న్యాయంగా వ్యవహరించాలని, (బిఆర్ఎస్) పార్టీ నాయకులు, నిడమానూరు మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఖాసీం అధికారులను కోరారు. కొందరు గ్రామాల లో, బోగస్ జాబితాలను సృష్టించి ప్రజలలో లేని, పోనీ అపోహలు సృష్టిస్తున్నారని, నిజమైన లబ్దిదారుల ఎంపిక జాబితా ను,మండల, జిల్లా అధికారుల చేతనే ధ్రువీకరించడం జరుగుతుందని తెలిపారు. లబ్దిదారుల ఎంపికలో నిజమైన లబ్దిదారులకు అన్యాయం జరిగితే మాత్రం ఊరుకునే ప్రసక్తే లేదని,బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మండల కేంద్రం లో ధర్నాలు చేయడానికైనాసిద్దమని, ప్రభుత్వాన్ని హెచ్చరించారు

## రైతు భరోసా పథకానికి దరఖాస్తూ చేసుకోవాలి.

*:మాడుగులపల్లి, జనవరి 22 (ప్రభాతవార్త.*



ర్తు భరోసా పథకం కింద 2024 డిసెంబర్ 31 వరకు, కొత్తగా వచ్చిన పట్టాదారు పాస్ పుస్తకం గల మాడుగులపల్లి మండలానికి చెందిన రైతులు, ఇదివరకు పాస్ పుస్తకం వచ్చి రైతులు. రైతు భరోసా /రైతుబంధు పథకం కింద దరఖాస్తు చేయని రైతులు 1. పట్టాదారు పాస్ పుస్తకం జిరాక్స్ 2. ఆధార్ కార్డు జిరాక్స్ తో మరియు 3. బ్యాంక్ ఎకౌంటు సేవింగ్ ఖాతా ఈ కేవైసీ అయిన జిరాక్స్ 4. దరఖాస్తు ఫారం నింపి, మండల వ్యవసాయ శాఖ కార్యాలయంలో లేదా మీ,మీ గ్రామాలకు సంబంధించిన వ్యవసాయ విస్తీర్ణ అధికారులకు మధ్యాహ్నం ఒంటి గంట తర్వాత ఇవ్వగలరు. దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి శివరాం తెలిపారు. ధరకాస్తూకు చివరి తేదీ 26 వ తారీకు వరకు ఉన్నదని . రైతు భరోసా పథకం కింద అకౌంట్ నెంబర్ మార్పులు లేదా వేరే కారణాలతో ఎకౌంట్ నెంబర్లు మార్చాలనుకునే రైతులు 24 జనవరి వరకు దరఖాస్తు ఫారం నింపి వ్యవసాయ శాఖ కార్యాలయంలో దరఖాస్తు ఫారం మీద రాసి ఇవ్వగలరు. ఇదివరకే వ్యవసాయ శాఖ కార్యాలయంలో దరఖాస్తు ఇచ్చినవాళ్ళ మళ్లీ ఇవ్వవలసిన అవసరం లేదని తెలిపారు.



## నేడు మిర్యాలగూడకు తమ్మినేని వీరభద్రం రాక

### -సిపిఎం రాష్ట్ర కమిటి సభ్యులు మల్లేష్

*మిర్యాలగూడ, జనవరి 22 (ప్రభాతవార్త*

మిర్యాలగూడ పట్టణంలోని నల్లగొండ రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన కామ్రేడ్ గాదె శ్రీనివాస్‌రెడ్డి విగ్ర హావిష్కరణ కుసిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం హాజ రుకా నున్నట్లు సిపిఎం రాష్ట్ర కమిటి సభ్యులు డబ్బీకార్ మల్లేష్ తెలిపారు.బుధవారం స్థానికంగా అయన మాట్లాడుతూ ఈదులగూడెంలోని సుందరయ్యవిగ్రహం నుండి నల్లగొండ రోడ్డులోని గాదె శ్రీనివాస్‌రెడ్డిస్తూపం వరకు ద్విచక్రవాహనాల ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విగ్రహావిష్కరణ అనంతరం సభ నిర్వహిస్తున్నట్లు చెప్పారు.తమ్మినేని వీరభద్రంతో పాటు కేంద్ర కమిటి సభ్యులు చెరుపల్లి సీతారాములు, సిపిఎం రాష్ట్రకార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డిలుహాజరవుతున్నట్లు తెలిపారు. సిపిఎం పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజా సంఘాల బాధ్యులు పార్టీ సభ్యులు అధిక సంఖ్యలోహాజరై విజయవంతం చేయాలన్నారు.

## రైతు భరోసాకు దరఖాస్తు చేసుకోవాలి

### ఎడిఏ దేవ్‌సింగ్

*మిర్యాలగూడ, జనవరి 22 (ప్రభాతవార్త*



సాగుకు యోగ్యమై గత ఏడాది డిసెంబర్ 31 నాటికి నూతనంగా పట్టాదార్ పాస్ పుస్తకాలు పొందిన రైతులు/పాత పట్టాదార్‌పాస్‌పుస్తకాలు ఉన్నప్పటికీ ఇప్పటి వరకు రైతు భరోసాకు దరఖాస్తు చేసుకోని రైతులు ఈనెల 26లోగా దరఖాస్తులుచేసుకోని రైతులు ఈనెల 26లోగా దరఖాస్తులు చేసు కోవాలని మిర్యాలగూడ వ్యవసాయ సహాయ సంచాలకులు దేవ్‌సింగ్ తెలిపారు.బుధవారం అయన ఈ మేరకు ప్రకటన విడుదల చేస్తూ దరఖాస్తుదారులు పట్టాదార్ పాస్‌పుస్తకం, అదార్‌కార్డు, ఈకేవైసి అయిన పొదుపు ఖాతా జిరాక్స్‌తో నిర్ణీత నమూనాలో దరఖాస్తులను పూర్తి చేసి అయా క్లస్టర్ల పరిధిలో గత రైతులు సంబంధితవ్యవసాయ విస్తరణాధికారికి మధ్యాహ్నం ఒంటి గంట తర్వాత ఇవ్వాలన్నారు. అదే విధంగా రైతు భరోసా పథకంలో లబ్దిపొందేరైతులు తమ పొదుపు ఖాతా నెంబర్లు మార్చుకులనుకునే రైతులు ఈనెల 21లోగా దరఖాస్తు నింపి వ్యవసాయాధి కార్యాలయంలోఅందజేయలన్నారు. ఇంతకుముందు వ్యవసాయ కార్యాలయంలో దరఖాస్తు ఇచ్చిన వాళ్ల మళ్లీ ఇవ్వాల్సిన అవసరం లేదన్నారు.

## ఘనంగా అనగాష్టమి వ్రతపూజలు

*మిర్యాలగూడ, జనవరి 22 (ప్రభాతవార్త*



మిర్యాలగూడ పట్టణ శివారు రైల్వేకాలనీలోని శ్రీసాయిదత్త ఆశ్రమంలో బుధవారం అనగాష్టమి వ్రత పూజలు ఘనంగా నిర్వహించారు.తెల్లవారుజామునే స్వామి వార్లకు అభిషేక పూజలు నిర్వహించి అనంతరం చేపట్టిన అగాష్టమి వ్రతంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.పూజల అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అలయ అధ్యక్షుడు గుండా శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు ప్రతాప్,ప్రధానకార్యదర్శి నరేందర్, కోశాధికారి మట్టయ్య, జానకిరాముడు, పద్మ, భాగ్యలక్ష్మి, ప్రియాంకం తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఒత్తిడికి భయాందోళనకు గురికావద్దు

నేరేడుచర్ల జనవరి 22 (ప్రభాతవార్త)

విద్యార్థులు ఒత్తిడికి, భయాందోళనకు గురికాకుండా పరీక్షలకు హాజరు కావాలని వ్యక్తిత్వ వికాసం, ప్రేరణ ఉపన్యాసకులు వై ఉపేందర్ అన్నారు ఆయన బుధవారం నేరేడుచర్లలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వ్యక్తిత్వ వికాసం పై నిర్వహించిన అవగాహన సదస్సులో విద్యార్థులకు పలు సూచనలు ఇచ్చారు విద్యార్థులు భయాందోళనలు లేకుండా పరీక్షలకు సంసిద్ధం కావడం, గోల్ సెట్టింగ్, మంచిజ్ఞాపకశక్తికై మెలకువలు నేర్చుకోవాలన్నారు, పరీక్షలు సమీపిస్తున్న ప్రస్తుత సమయంలో విద్యార్థులు భయాందోళనలు, ఒత్తిడి, తదితర సమస్యలను అధిగమించి ప్రశాంతతో పరీక్షలకు సిద్ధం కావాలన్నారు, అనంతరం ఉపన్యాసకులు వై ఉపేందర్ ను ఘనంగా సన్మానించారు కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు



బట్టు మధు, ఉపాధ్యాయులు పి వీరబాబు ఎం సైదులు రషీద్ ఖాన్ జానకి రాములు శౌరి వెంకటేశ్వరరావు అన్నపూర్ణ నరసింహారావు మాధవి హస్రోన్, ఎన్ వి, భానుమతి, వెంకట్ రెడ్డి బికోజి యాదగిరి రామ్మూర్తి బాలు శ్రీనివాసరెడ్డి శ్రీనివాసరావు లాలు విజయలక్ష్మి సరస్వతి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు

## దరఖాస్తుల పేరుతో కాలయాపన చేస్తే ప్రజా పోరాటాలు

హుజూర్ నగర్ రూరల్,జనవరి 22,(ప్రభాతవార్త) :

రైతులు కార్మికులు శ్రమ జీవుల కోసం నిత్యం ప్రజా పోరాటాలు చేస్తున్న సీపీఎం పార్టీ ని ఆదరించాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నాగారపు పాండు కోరారు . ఈ నెల 25నుండి 28వరకు సంగారెడ్డి లో జరుగుతున్న సీపీఎం పార్టీ రాష్ట్ర మహాసభ లను జయ ప్రదం చేయాలని కోరుతూ బుధవారం మండల పరిధిలో ని లింగగిరి గ్రామం లో చేసిన ఇంటింటి ప్రచారం లో పాల్గొన్నారు.ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ దరఖాస్తుల పేరుతో సంక్షేమ పథకాలు అమలు చేయకుండా కాలయాపన చేస్తే ప్రజా పోరాటాలు తప్పవు అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రం లో



విచ్ఛిన్న శక్తులు బలపడకుండా రాష్ట్ర మహాసభల లో భవిష్యత్తు పోరాటాల కు కార్యాచరణ రూపొందిస్తున్నట్లు చెప్పారు. ఈప్రచార కార్యక్రమము లో మండల కార్యదర్శి పోసన బోయిన హుస్సేన్, శాఖ కార్యదర్శి యల్లంశెట్టి వీరస్వామి, మండల కమిటీ సభ్యులు పిన్నపురెడ్డి వెంకటరెడ్డి ,బండి గోపి, కొరివి శీను, బుజ్జి ,బాబు, సైదులు తదితరులు పాల్గొన్నారు.




## అయోధ్య బాలరాముడి మొదటి వార్షికోత్సవం

### - అన్నదానం నిర్వహించిన నిర్వాహకులు

హుజూర్‌నగర్‌టౌన్ జనవరి 22 (ప్రభాతవార్త)

హుజూర్‌నగర్ పొట్టి శ్రీరామ ులు సెంటర్‌లో అయోధ్యలో బాలరాముడి విగ్రహ ప్రతిష్ఠ జరిగి ఒక సంవత్సరం కావడంతో మొదటి వార్షికోత్సవాన్ని స్థానిక రామదండు కమిటి ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎస్ఐ జి.ముత్తయ్య మాట్లాడుతూ ఆధ్యాత్మిక చింతన మానవ జీవన విధానంలోభాగం కావాలని, ఇలాంటి అన్నదాన కార్యక్రమం వల్ల పేదలకు ఆకలి బాధ తీర్చినట్లు అవుతుందని పేదలకు అన్నదానం కూడా భగవంతుని సేవగా భావించాలని తెలిపారు. ఈ కార్య క్రమంలో నిర్వాహకులు గుర్రం శ్రీనివాస్,శివకుమార్,నామని మధు,భూపతి శ్రీనివాస్,లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.



## నేరేడుచర్ల లో ఆర్. టి.ఓ కార్యాలయం ఏర్పాటు చేయాలి

నేరేడుచర్ల జనవరి 22 (ప్రభాతవార్త)



నేరేడుచర్ల మున్సిపల్ కేంద్రంలో ఆర్ టి ఓ కార్యాలయాన్ని ఏర్పాటు చేయాలని మాజీ సర్పంచ్, సామాజిక కార్యకర్త సుంకర క్రాంతి కుమార్ కోరారు బుధవారం నేరేడుచర్లలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ సూర్యాపేట కేంద్రంగా ఉన్న ఆర్ టి ఓ కార్యాలయం నేరేడుచర్ల మండలం తో పాటు పాలకీడు గరిడేపల్లి చుట్టుపక్క మండలాలకు సుదూర ప్రాంతంలో ఉండి వాహనదారులకు, ప్రజలకు తీవ్ర అసౌకర్యంగా ఉన్నందున నేరేడుచర్ల మున్సిపల్ కేంద్రంగా ఆర్ టి ఓ కార్యాలయాన్ని ఏర్పాటు చేస్తే వేలాదిమంది ప్రజలకు అనుకూలంగా ఉంటుందని మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి నేరేడుచర్లలో ఆర్ టి ఓకార్యాలయం ఏర్పాటుకు చొరవ తీసుకోవాలని కోరారు

# చింతలపాలెం, నక్కగూడెం గ్రామ సభలు రసాభాస

### జాబితాలో పేర్లు రాలేదని సభల్లో లొల్లి అధికారులు మరల దరఖాస్తు చేసుకోవచ్చు అని తెలపడంతో ఆగిన రసా భాస

చింతలపాలెం ( ప్రభాత వార్త) జనవరి 22 :

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన గ్రామ సభల్లో భాగంగా రెండవ రోజు బుధవారం చింతలపాలెం, నక్కాగూడెం, వజినేపల్లి, పీక్లానాయక్ తండా గ్రామాల్లో నిర్వహించారు..ఈ క్రమంలో నక్కగూడెం, చింతలపాలెం గ్రామాల్లో నిర్వహించిన గ్రామ సభల్లో కొంత సేపు ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇళ్ల లబ్ది దారుల , అర్హుల జాబితాలో తమ పేర్లు రాలేదంటూ, అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేయడంతో సభల్లో కొంత గందరగోళం నెలకొంది..అక్కడున్న పోలీస్ సిబ్బంది గందరగోళం జరుగుతుండటంతో సభను అదుపులోకి తీసుకొచ్చారు.. అనంతరం అక్కడున్న అధికారులు మాట్లాడుతూ అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ



పథకాలు అందుతాయని తెలిపారు.. పేర్లు రాని వారు మరల దరఖాస్తు చేసుకోవాలని సూచించారు..దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరు దరఖాస్తును పరిశీలించి , ఉన్నత అధికారులకు జాబితా పంపించి ప్రభుత్వ పథకాలు అందేలా చర్యలు చేపడతామని తెలిపారు..ఆయా కార్యక్రమాల్లో అధికారులు, పెద్దలు తదితరులు పాల్గొన్నారు..

## నేరేడుచర్లను కమ్మేసిన మంచు

నేరేడుచర్ల జనవరి 22 (ప్రభాతవార్త)

నేరేడుచర్లలో గతంలో ఎన్నడూ కురవని విధంగా బుధవారం తెల్లవారుజామున పొగ మంచు తో నిండిపోయింది, దట్టమైన పొగ మంచు కారణంగా రహదారులపై ప్రయాణించే వారు వాహనాలకు లైట్లు వేసుకున్నా ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించక ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఉదయం 5. 00 గంటలకు ఒక మోస్తరుగా ప్రారంభమైన మంచు 7 గంటల నుంచి క్రమేపి 9.00 గంటల వరకు మంచు ఉధృతంగా పెరిగి. ఇండ్లు, పంట పొలాలు వాహనాలను మంచు దుప్పటి కమ్మేసింది. మంచు మయంతో నిండి ఉండడం వలన ప్రజలు తమ నిత్య పనులు ఆలస్యంగా చేసుకున్నారు, ప్రధాన రహదారులు అంతర్గత రహదారులు గృహాలు పూర్తిగా మంచమయం కావడంతో ఒకరినొకరు కనిపించకుండా ఉన్నారు,మరోవైపు పొగ మంచు అందాలు చూసి పట్టణ ప్రజలు సంబరపడ్డారు. ఆహ్లాదకరమైన వాతావరణం కనువిందు చేయడంతో కొంతమంది యువత ఫోటోలకు ఫోజులిస్తూ సోషల్ మీడియాలో షేర్ చేశారు. క్రమేపి 9 గంటల సమయంలో తగ్గు ముఖం పట్టి మంచు తగ్గడంతో తమ దైనందిన కార్యక్రమాల్లో నిమగ్నమైనారు

## క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయి

మఠంపల్లి జనవరి 22 (ప్రభాతవార్త):

క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని మఠంపల్లి ఎస్సై బాబు అన్నారు బుధవారం మండలంలోని పెదవీడు జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో గణతంత్ర దినోత్సవ సందర్భంగా నిర్వహిస్తున్న క్రీడా పోటీలను ఆయన ప్రారంభించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని శారీరక పెంపుదలకు ఉపయోగపడతాయని అన్నారు విద్యార్థులు చెడు వ్యసనాలకు అలవాటు పడకుండా చదువులలో



రాణించి తల్లిదండ్రులు చదువుకున్న పాఠశాలకు గుర్తింపు తేవాలని అన్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు దుర్గాప్రసాద్ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

## ఘనంగా నృసింహుని నిత్య కళ్యాణం

మఠంపల్లి. జనవరి 22 (ప్రభాతవార్త):

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీ రాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీ లక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణం ను అర్చకులు బుధవారంశాస్త్రోక్తంగా నిర్వహించారు . ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు ,అర్చనలు నిర్వహించారు . స్వామివారి కళ్యాణాన్ని తిలకించేందుకు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణాన్ని తిలకించి తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్త చెన్నూరి మట్టపల్లి రావు, విజయ్ కుమార్ ,ఆలయ కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు పద్మనాభాచార్యులు, రామాచార్యులు, లక్ష్మీనరసింహమూర్తి, బద్రి నారాయణ చార్యులు, ఆలయ సిబ్బంది, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## జాబితాలో పేర్లు లేని వారు ఆందోళన చెందవద్దు

### హుజూర్ నగర్ ఆర్డీవో శ్రీనివాసులు

హుజూర్ నగర్ రూరల్, జనవరి 22, (ప్రభాతవార్త):

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలుచేయనున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతీ ఒక్క రికి అందుతాయని హుజూర్ నగర్ ఆర్డీవో శ్రీనివాసులు అన్నారు. మండలంలోని బూరుగడ్డ , లింగగిరి , అంజలిపురం గ్రామాల్లో బుధవారం నిర్వహించిన ప్రజాపాలన గ్రామసభలలో తహసీల్దార్ నాగార్జునరెడ్డి, ఇంచార్జి ఎంపీడీవో లావణ్య లతో కలిసి పాల్గొన్నారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందేలా అదికారులందరూ కృషి చేస్తున్నట్లు చెప్పారు . అర్హత ఉండి జాబితాలో పేర్లు లేనివారుఆందోళన చెందవద్దని అన్నారు . సభలో ఏర్పాటు చేసిన కౌంటర్లలో మళ్ళీ ధరఖాస్తులను ఇవ్వాలని సూచించారు. లేదా ఈ నెల 26 లోపు ఎంపిపి కార్యాలయంలోని హెల్ప్ డెస్క్ లో కూడా ధరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. వేరిఫికేషన్ చేసి అర్హులైన అందరికీ కూడా పథకాలను వర్తింపచేయనున్నట్లు చెప్పారు . మూడు గ్రామాల్లో నిర్వహించిన గ్రామసభలలో రైతు భరోసా19, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా 373 , కొత్త రేషన్ కార్డుల కోసం 148 , ఇందిరమ్మ ఇల్లు 417 కొత్తగా ధరఖాస్తులు వచ్చినట్లు చెప్పారు . కార్యక్రమంలో సిబ్బంది ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు .



## జనవరి 26 నుండి 4 పథకాలను అమలు చేసి తీరుతాం

తుర్కపల్లి ,జనవరి 22 ప్రభాతవార్త

జనవరి 26 నుండి 4 పథకాలను అమలు చేసి తీరుతామని ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు, బుధవారం తుర్కపల్లి మండలం ధర్మారం, ఇబ్రహీంపూర్ గ్రామాల్లో నిర్వహించిన గ్రామ సభల్లో పాల్గొన్నారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజలందరికీ సంక్షేమ పథకాలు అందజేస్తున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం 200 యూనిట్ల ఉచిత కరెంటు, 500 కు గ్యాస్ సిలిండర్, ఉచిత బస్సు సదుపాయంతో పాటు జనవరి 26 నుండి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు పథకాలను అర్హులైన ప్రతి ఒక్క లబ్ధిదారునికి అందజేస్తామని అన్నారు. రైతు బంధు పథకం కింద సంవత్సరానికి రైతుకు 12 వేలు, భూమిలేని నిరుపేద కుటుంబాలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద సంవత్సరానికి 12 వేలు, గత ప్రభుత్వం పది సంవత్సరాలుగా రేషన్ కార్డులను ఇవ్వలేదని కాంగ్రెస్ ప్రభుత్వం రేషన్ కార్డు లేని కుటుంబానికి రేషన్ కార్డులను, ఇండ్లు లేని పేదలకు ఇందిరమ్మ ఇండ్లను అందజేస్తామని తెలిపారు. ప్రతి అర్హులైన లబ్ధిదారులకు ఇవ్వాలనే ఉద్దేశంతోనే ప్రజా పాలన లో భాగంగా గ్రామసభలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్రామ సభల్లో లబ్ధిదారులను ఎంపిక చేసి ఇంకా ఎవరైనా నిజమైన లబ్ధిదారులు ఉండి ఎంపిక కాకపోతే మళ్ళీ పేర్లు నమోదు చేసుకునే అవకాశం గ్రామసభల్లో



ఉందని అన్నారు. ఆలేరును అన్ని విధాలుగా అభివృద్ధి చేసి రాష్ట్రంలోనే అగ్రస్థానంలో నిలుపుతానని అన్నారు. రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలన్నారు .ఈ కార్యక్రమంలో మదర్ డైరీ చైర్మన్ గుడిపాటి మధుసూదన్ రెడ్డి, ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య మహేందర్‌రెడ్డి ,నియోజకవర్గ ఇన్చార్జ్, డిఆర్డిఓ నాగిరెడ్డి, మండల స్పెషల్ ఆఫీసర్ జగదీష్ కుమార్, తాసిల్దార్ దేశ నాయక్, ఎంపీడీవో ఝాన్సీ లక్ష్మీబాయి, హౌసింగ్ డిఇ శ్రీరాములు, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ధనావత్ శంకర్ నాయక్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు ఏలగల రాజయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి నరసింహులు, జిల్లా ఓబీసీ కోఆర్డినేటర్ దేవరుప్పల ఐలయ్య, బీసీ మండల అధ్యక్షుడు రామగోని వెంకటేష్ గౌడ్ ,యూత్ అధ్యక్షుడు వల్లపు రమేష్ ,మండల ఉపాధ్యక్షుడు రాజారాం నాయక్, మాజీ ఎంపీటీసీలు కానుగంటి శ్రీనివాస్ యాదవ్, కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి, మోహన్ బాబు నాయకులు రెవిన్యూ శాఖ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, గ్రామస్తులు పాల్గొన్నారు

## ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

ఆలేరు జనవరి 22 ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి కోరారు . బుధవారం ఆలేరు మండలం కొల్లూరు గ్రామం లో తహసీల్దార్ ఆంజిరెడ్డి అధ్యక్షతన ఏర్పాటుచేసిన గ్రామ సభకు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇల్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, వంటివి స్వీకరించుట కొరకై మరొకసారి ఎవరి గ్రామపంచాయతీలో వారు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఈనెల 26న ప్రభుత్వం నాలుగు కొత్త పథకాలను అమలు చేయడంలో భాగంగా మండల ప్రజలు వాటిని సద్వినియోగం చేసుకొని ప్రజా పాలనలో ప్రతి పేద ప్రజలు అభివృద్ధి మార్గంలో ప్రయాణించాలని కాంగ్రెస్ ప్రభుత్వం కోరుతుందని వారు పేర్కొన్నారు. ఆ పథకాలు పొందుటకై ప్రతి ఒక్కరు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి మరింత మెరుగుపడుతుందని ఆయన తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం పచ్చబడుతుందని వారు గుర్తు చేశారు.ఈ కార్యక్రమం లో గ్రామ శాఖ అధ్యక్షులు జనగాం శ్రీపాల్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ గాజుల వెంకటేష్, లావణ్య, దశరథ, శంకరయ్య,వినయ్, తదితరులు పాల్గొన్నారు.




## మోకాళ్లపై నిలబడి రాజపేట మండల రైతు జేపీసీ నిరసన

. రాజపేట, జనవరి 22 ప్రభాతవార్త.



రాజాపేట మండలంలో రైతులు జేపీసీ ఆధ్వర్యంలో బుధవారం మోకాళ్ళ మీద నిలబడి నిరసన వ్యక్తం చేశారు. వరుసగా ఐదవ రోజు ఈ కార్యక్రమాన్ని రాజాపేట మండల జేపీసీ రైతులు నిర్వహించారు. సాగు జలాలు సాధించేవరకు రైతులు విశ్రమించబోరని రాజపేట మండల రైతు జేపీసీ కన్వీనర్ ఎర్రగోకుల జస్వంత్ తెల్పి చెప్పారు. కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా 15 ప్యాకేజ్ కాలువ ద్వారా రాజపేట మండలంలోని అన్నిచెర్వుకు నింపాలని వేడుకున్నారు . ఈ కార్యక్రమంలో చలమల్లపల్లి లక్ష్మణ్ కోపరేట్ బ్యాంకు వైస్ చైర్మన్ కాకల ఉపేందర్ నాగపురి పుల్లయ్య ఎండి సలావుద్దీన్ మాజీ ఎంపీటీసీ ఎర్రగోకుల కృష్ణ రైతు మర్యాద బాల నరసయ్య గోల్కొండ లక్ష్మీనరసు లింగాల సీతారాములు సంగం వేణుగోపాల్ గొల్లపల్లి శ్రీనివాస్ చింతల కిష్టయ్య ఇంకా అనేక తదితరులు రైతులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ప్రజా పాలన గ్రామసభలను సద్వినియోగం చేసుకోవాలి

రాజాపేట, జనవరి 22 ప్రభాతవార్త



ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ప్రజా పాలన ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, పథకాల కోసం దరఖాస్తులు చేసుకోవాలని, ఎలాంటి రాజకీయ వత్తిళ్లు లేకుండా అర్హులందరికీ పథకాలు అందుతాయని మదర్ డైరీ డైరెక్టర్ గొల్లపల్లి రామ్ రెడ్డి అన్నారు. బుధవారం రాజపేట మండలం జాల గ్రామంలో నిర్వహించిన ప్రజా పాలన గ్రామసభలో ఆయన పాల్గొని మాట్లాడారు. మండలంలోని బసంతాపురం, నమిల, నరసాపురం, జాల, సోమవారం, సింగారం గ్రామాల్లో గ్రామసభలు జరిగాయి. దరఖాస్తు చేసుకున్న నాలుగు పథకాల జాబితా ప్రజల వివరాలను గ్రామసభలో చదివి వినిపించారు. ప్రత్యేక కౌంటర్లు మరికొందరు తమ దరఖాస్తులు అందజేసి రసీదు పొందారు. ప్రత్యేక అధికారి జినుకల శ్యాంసుందర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో టీం లీడర్లు దామోదర్, ఆవుల కిషన్, నాగవేణి, పద్మజ, చందా రమేష్ ప్రత్యేక అధికారులు పాల్గొన్నారు.

## క్రీడలు మానసిక శారీరక ఉల్లాసాన్ని కలిగిస్తాయి

..ఆలేరు జనవరి 22 ప్రభాతవార్త

క్రీడలు మానసిక శారీరక ఉల్లాసాన్ని కల్గిస్తాయని, యువత చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య అన్నారు. బుధవారం ఆలేరు మండలం కొలనుపాక గ్రామం లో కాంగ్రెస్ నాయకులు భీమ గాని సంతోష్, గాదె సోమిరెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జిల్లాస్థాయి క్రికెట్ టోర్నమెంట్ ముగింపు, కార్యక్రమం కు హాజరై గెలుపొందిన జట్లకు బహుమతులు ప్రధానోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ, చదువుతో పా టు క్రీడల్లో రాణించాలని సూచించారు. జిల్లాస్థాయి క్రికెట్ టోర్నమెంట్ నిర్వాహణ కమిటీకి అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమం లో టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి, మాజీ



సర్పంచ్ ఆరుట్ల లక్ష్మీ ప్రసాద్ రెడ్డి, మాజీ ఎంపీపీ గంధ మల్ల అశోక్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కండ్రాజ్ వెంకటేశ్వర్ రాజు,.ఎం ఏ ఏజాజ్, గ్రామ శాఖ అధ్యక్షులు విజేందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మైసయ్య, మాజీ డైరెక్టర్ మామిడాల నర్సింహులు, ప్రధానోపాధ్యాయులు, పి ఈ టీ జోసఫ్, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వాటర్ ఫిల్టర్ ఏర్పాటు

జనవరి 22 ప్రభాతవార్త

ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కంది శిఖర్ రెడ్డి ఫౌండేషన్ చైర్మన్ కంది చంద్రకళ వెంకట్ రాంరెడ్డి ఆధ్వర్యంలో నూతన సంవత్సరం, సంక్రాంతి పండుగ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేస్తూ ప్రభుత్వ వైద్యులు డాక్టర్ కట్ట విజయ్, డాక్టర్ ఎం మోజస్ రాజ్, హెచ్ ఈ ఓ జి. నరసింహను శాలువాతో సన్మానించి శిఖర్ రెడ్డి ఫౌండేషన్ మెమోంటోలు అందజేశారు.ఈ సందర్భంగా డాక్టర్ విజయ్ , మోజస్ రాజ్ మాట్లాడుతూ శిఖర్ రెడ్డి ఫౌండేషన్ నుంచి పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నందున ప్రభుత్వ ఆసుపత్రికి పేద ప్రజలు చాలామంది వస్తారని టాబ్లెట్స్ వేసుకొని తాగడానికి మంచినీటి సమస్య ఉన్నందున మీ ఫౌండేషన్ నుంచి వాటర్ ఫిల్టర్ కావాలని వైద్యులు కోరగా వెంటనే ఫౌండేషన్ చైర్ పర్సన్ కంది చంద్రకళ వెంకట్ రాంరెడ్డి సానుకూలంగా స్పందించి త్వరలో ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. శిఖర్ రెడ్డి ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి అనిల్ కుమార్ రెడ్డి శ్వేతా రెడ్డి హర్షవర్ధన్ రెడ్డి సూపర్వైజర్ అంజుమ్ స్టాఫ్ నర్స్ రజిత హెల్త్ అసిస్టెంట్ యాకయ్య ల్యాబ్ టెక్నీషియన్ సురేష్ సందీప్ ఆరోగ్య కార్యకర్త లావణ్య తదితరులు పాల్గొన్నారు


## రోడ్డు ప్రమాదాలపై అవగాహన

ప్రభాతవార్త, నడిగూడెం(సూర్యాపేట)

రోడ్లపై జరిగే వాహనాల ప్రమాదాలపై ప్రతి విద్యార్థి అవగాహన కలిగి ఉండాలని, విద్యార్థులు రోడ్లపై జాగ్రత్త ఉండాలని జిల్లా రవాణా శాఖ అధికారి జి సురేష్ రెడ్డి అన్నారు. బుధవారం స్థానిక స్వామినారాయణ గురుకుల పాఠశాల, ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థుల అవగాహన సదస్సులో ఆయన మాట్లాడుతూ రోడ్లపై వచ్చిపోవు వాహనాలను విద్యార్థులు గమనించి రోడ్డు దాటాలని అన్నారు. కారులో వెళ్లేవారు సీటు బెల్టు ధరించేలా చూడాలని తెలిపారు. సీటు బెల్టు ధరించడం ద్వారా ప్రమాదాలను నివారించుకోవచ్చు అని చెప్పారు. ప్రభుత్వం నిబంధనలను ప్రతి ఒక్కరూ తప్పక ఆచరించాలని తెలిపారు. వాహనదారుడు తన వాహనాన్ని పార్కు చేసేటప్పుడు నిర్దేశిత పార్కింగ్ ప్రదేశంలో ప్రజలకు, ఇతర వాహనాలకు ఇబ్బందులు కలగకుండా పార్కింగ్ చేయాలని కోరారు. వాహనాల లైట్లను లైట్ ను ఎక్కువ కాంతివంతంగా లేకుండా చూసుకోవాలని చెప్పారు. వాహనాలు యూటర్న్ తీసుకునేటప్పుడు ప్రమాదాలను నివారించడానికి సిగ్నల్ ఇస్తూ, ముందు వెనక చూసుకొని నెమ్మదిగా వెళ్లాలని తెలిపారు. క్రమం తప్పకుండా కారు మెయింటెనెన్స్ సరిగ్గా చూసుకోవాలని అన్నారు. అవగాహన కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో మోటార్ రవాణా అధికారి జయప్రకాష్ రెడ్డి, ఏ ఆదిత్య, సహాయ వాహనా అధికారులు పాల్గొన్నారు.

## అర్హులైన వారికి సంక్షేమ పథకాలు అందాలి

తుర్కపల్లి ,జనవరి 22 ప్రభాతవార్త



అర్హులైన వారికి సంక్షేమ పథకాలు అందాలని బహుజన సమాజ్ పార్టీ మండల ఇన్చార్జి నల్ల బిక్షపతి అన్నారు. బుధవారం తుర్కపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట ్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్నట వంటి గ్రామసభల్లో ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు ,రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలు అర్హులైన ప్రజలకు అందే విధంగా ప్రభుత్వ అధికారులు చూడాలని, గ్రామసభల్లో లేని వారికి ఎప్పుడైనా దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించాలని కోరారు .ఈ కార్యక్రమంలో బహుజన సమాజ్ పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి కోరబోయిన పాండు, సీనియర్ నాయకులు రాపోలు నరసింహారెడ్డి, బూరుగుపల్లి ప్రవీణ్ కుమార్, సిద్ధి నరసింహా చారి, పాల్గొన్నారు

## రాష్ట్ర అభివృద్దే ప్రభుత్వ లక్ష్యం

తుంగతుర్తి. జనవరి 22. ప్రభాతవార్త

రాష్ట్ర అభివృద్దే ప్రభుత్వ లక్ష్యంగా కాంగ్రెస్ పాలన సాగుతుందని స్థానిక ఎమ్మెల్యే మందుల సామేలు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని వంద పడకల ఆస్పత్రి నిర్మాణాన్ని పరిశీలించి, అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ప్రజారాజ్యం, ప్రజాపాలన, ప్రజా ప్రభుత్వం ప్రజల మధ్యనే గ్రామసభలు నిర్వహించి అర్హుల జాబితాను ప్రకటించడం జరుగుతుందన్నారు. గతంలో నిధులు లేక ఆగిపోయిన వంద పడకల ఆస్పత్రి నిర్మాణ పనులను సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి నిధులు మంజూరు చేయించినట్లు తెలిపారు. ప్రభుత్వం ఈనెల-26 నుంచి ఈ పథకాలను అమలు చేస్తుందని తెలిపారు. రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇండ్లకు దరఖాస్తులు పెట్టుకోనివారు ఎంపీడీవో కార్యాలయంలో అదనపు డెస్క్‌ను ఏర్పాటు చేస్తారని ప్రజలు అక్కడ తిరిగి దరఖాస్తులు చేసుకోవచ్చని సూచించారు. తుంగతుర్తిలో ఐటీఐ కళాశాలను మంజూరు చేయిస్తున్నట్లు తెలిపారు. తిరుమలగిరి ఇంటిగ్రేటెడ్ స్కూల్, మోత్కూర్ ఐటీఐ కళాశాల ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. తుంగతుర్తిలోని 365 జాతీయ రహదారి నుంచి రావులపల్లి వరకు రూ.16కోట్లతో రోడ్డు నిర్మాణ పనులు, తిమ్మాపురం నుంచి నూతనకల్ వరకు రూ.32కోట్ల రోడ్డు నిర్మాణ పనులు చేపట్టినట్లు తెలిపారు.. కాంగ్రెస్ హయంలో 70ఏళ్ల క్రితం నిర్మించిన నాగార్జునసాగర్, శ్రీశైలం ప్రాజెక్టులు నేటికి చెక్కుచెదరకుండా ఉన్నాయని, కేసీఆర్ నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్ట్ రెండేళ్లలోపే కుంగిపోయిందన్నారు. ప్రభుత్వాన్ని విమర్శించే నైతిక హక్కు కేటీఆర్‌కు, హరీష్‌రావులకు లేదన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు, మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, నరేష్, జనార్ధన్, శ్రీను, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



# అర్హత గల ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందజేస్తాం

..నూతనకల్.. జనవరి 22 ప్రభాతవార్త..

అర్హత గల పేదలందరికీ సంక్షేమ పథకాలు అందజేస్తామని తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి, పిఏసిఎస్ చైర్ పర్సన్ నాగం జయసుధ సుధాకర్ రెడ్డి లు అన్నారు. బుధవారం మండల పరిధిలోని మిర్యాల, బికుమల్ల, వెంకేపల్లి, బక్కహేమ్లా తండా, గ్రామాలలో నిర్వహించిన ప్రజా పాలన గ్రామసభలలో పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ ప్రజా పాలనలో, ప్రజా ప్రభుత్వంలో రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు వంటి పథకాలకు అర్హులైన వారికి పారదర్శకంగా పథకాలను అందజేయడం జరుగుతుందని అన్నారు. ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకోని వారు, జాబితాలలో పేర్లు రాని వారు, ఎలాంటి అపోహలను పెట్టుకోవద్దని, గ్రామసభలలోగాని, మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజా పాలన కేంద్రంలో గాని దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సునీత, తహసిల్దార్



శ్రీనివాసరావు, ఏవో మురళి బాబు, ప్రత్యేక అధికారి అశోక్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగం సుధాకర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పసుల అశోక్ యాదవ్, తుంగతుర్తి సేవాదళ్ అధ్యక్షుడు పాల్వాయి నాగరాజు, ప్రధాన కార్యదర్శి బంటు బద్రి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మెంచు చక్రయ్య, వీరన్న, గుగులోతు కృష్ణా నాయక్, తొణుకునూరి సైదులు గౌడ్, బద్దం ప్రశాంత్ రెడ్డి, కనకటి పల్ల వెంకన్న, శంకర్ నాయక్ బాల్ సింగ్ అన్ని శాఖల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ ప్రమాద బీమా చెక్కు అందజత

మోతె.. జనవరి 22 ప్రభాతవార్త

...మండలంలోని నేరేడు వాయి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త కొచ్చర్ల శ్రీను ఇటీవలే రోడ్డు ప్రమాదం లో మృతి చెందగా బుధవారం మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ బాధిత కుటుంబ సభ్యులు కొచ్చర్ల రమణకు కు పార్టీ ప్రమాద బీమా రూ .2 లక్షల విలువ గల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ ప్రతి కార్యకర్తకు అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు శీలం సైదులు యాదవ్ , మాజీ ఎంపీపీ ఆరె లింగారెడ్డి, మండల నాయకులు నూకల శ్రీనివాస్ రెడ్డి,



మిక్కిలినేని సతీష్, కండక్టర్ వెంకన్న, , మైనంపాటి శ్రీనివాస్ రెడ్డి, మండల యూత్ అధ్యక్షులు జానిపాషా, నాయకులు కుక్క బిక్షం, నరేష్ నాయక్, హనుమాన్ చారి, నరేష్, సతీష్, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## లింగమంతుల జాతర టెండర్లు ఖరారు

ప్రభాతవార్త, నడిగూడెం(సూర్యాపేట)



దురాజ్ పల్లి లింగమంతుల స్వామి జాతర సందర్భంగా సూర్యాపేట వారు పిలిచిన ఎగ్జిబిషన్, చిరు దుకాణంల కాళీస్థలం, మిఠాయి, స్వీట్స్, వరి పేలాలు, బొంగులు, చెరుకు గడలు, జాతర చుట్టూ విద్యుత్ సరఫరా కు టెండర్లు పిలువగా అట్టి టెండర్లను టెండరు దార్ల సమక్షంలో మున్సిపల్ కమీషనర్ బి.శ్రీనివాస్ టెండర్ బాక్స్ లను ఓపెన్ చేశారు. ఎగ్జి బిషన్ ఐటమ్స్ 15 దరఖాస్తులు జారీ చేయగా 7 మెంబర్స్ టెండర్లు సమర్పించగా 35 లక్షల 35 వేలకు తండ నాగేందర్, అత్యధిక రేటు రూ.35,50,000/ లకు ఎల్. గోపాల్ కృష్ణా టెండర్ దక్కించు కున్నారు,. చిరుదుకాణములు, కాళీ స్థలం లకు 9 మంది కి దరఖాస్తులు జారీ చేయగా 5 మెంబర్స్ టెండర్లు సమర్పించగా రూ 24,04,650/లకు మామిడి కిరణ్ టెండర్ దక్కించు కున్నారు, మిఠాయి స్వీట్లకు 8 దరఖాస్తులజారీ చేయగా 4 మెంబర్స్ టెండర్లు సమర్పించగా రూ 6,60,000/ లకు ఎం.ఏ.వాజిద్ మియా టెండర్ దక్కించుకున్నారు, మిఠాయి ,స్వీట్లకు 8 దరఖాస్తులు జారీ చేయగా 4 గురు టెండర్ సమర్పించారు కానీ అంచనా రేటు రూ 3,30,000/ ల కంటే తక్కువ రేటు కోట్ చేసినందున రీకాల్ టెండర్ పిలవడం జరుగుతుంది, వరి పేలాలు బొంగులకు 5 దరఖాస్తులు జారీచేయగా 2 మెంబర్స్ టెండర్ వేయగా రూ1,80,000/ లకు ఎండీ నశీరుద్దీన్ టెండర్ దక్కించు కున్నారు, అదే విధంగా జాతర చుట్టూ విద్యుత్ సరఫరా కు 2 దరఖాస్తు లు జారీ చేయగా 1 మెంబర్ టెండర్ సమర్పించి మొండికత్తి జానకి రాములు 89,000/ లకు టెండర్ ను దక్కించు కున్నారు.. 20222023 జాతరలో మున్సిపాల్టీకి టెండర్ల మీద ఆదాయం రూ 56,43,754/ రాగ ఈసారి రూ 68,83,650/ మున్సిపాల్టీకి సమకూరనుంది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ శానిటరి ఇన్స్పెక్టర్ సారగండ్ల. శ్రీనివాస్, ఎండి. గౌసుద్దీన్, యెస్. యెస్. ప్రసాద్, ఇంద్ల మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ సభలను సద్వినియోగం చేసుకోవాలి

మోతె.. జనవరి 22 ప్రభాతవార్త..

.గ్రామ సభలను ప్రజల సద్వినియోగం చేసుకోవాలని తహసిల్దార్ సంఘమిత్ర, ఎంపీడీవో ఆంజనేయులు అన్నారు. బుధవారం మండలంలోని విబలాపురం, మామిళ్లగూడెం, ఉర్లుగొండ, అన్నారిగూడెం , తుమ్మగూడెం, నరసింహాపురం, బల్లు తండా, బిక్యతండ , హుస్సేన బాధ గ్రామాలలో గ్రామ సభలు నిర్వహించారు. దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల జాబితాను గ్రామసభలో ప్రదర్శించారు. జాబితాలో పేరు లేని అర్హులైన ప్రతి ఒక్కరు దరఖాస్తులను చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# సూర్యాపేట వార్త

## తిరుమలగిరి మండలం లో గ్రామసభలు

తిరుమలగిరి జనవరి 21 ప్రభాతవార్త.

తిరుమలగిరి మండలంలోని వివిధ గ్రామాలలో రాఘవపురం ముందు చింత తండా మరికుంట తండా గ్రామపంచాయతీ కార్యాలలో ఆయా గ్రామ ప్రత్యేక అధికారుల ఆధ్వర్యంలో ఎంపీడీవో లాజర్ ఎంపీఓ భీమ్ సింగ్ మండల విద్యాధికారి ఐ.శాంతయ్య గార్ల అధ్యక్షతన ప్రజాపాలన గ్రామసభ నిర్వహించారు. ఇట్టి గ్రామ సభలో ప్రభుత్వం ప్రతిష్టాత్మక పథకాలైనటువంటి 1.ఇందిరమ్మ ఆత్మీయ భరోసా 2.రైతు భరోసా 3. కొత్త రేషన్ కార్డులు మరియు 4.ఇందిరమ్మ ఇండ్లు పథకాలకి అర్హులైన లబ్ధిదారుల యొక్క జాబితాను గ్రామసభలో చదివి వినిపించి చర్చించి గ్రామసభ యొక్క ఏకగ్రీవ తీర్మానాన్ని ఆమోదించడమైనది. ఇట్టి గ్రామసభలో మండల తాసిల్దార్ బి. హరిప్రసాద్ మరియు ఆర్ ఐ వి. సుజిత్ రెడ్డి ,పంచాయతీ కార్యదర్శి దీ. సరిత కిరణ్ మండల సర్వేయర్ జోసెఫ్ ,గితి విజయ్, ఫీల్డ్ అసిస్టెంట్ , అంగన్వాడీలు , ఆశాలు, జుత్తీర్ లు మండల రెవిన్యూ టీం, లబ్దిదారులు, గ్రామ ప్రజలు మరియు గ్రామ సభ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి

మోతె..జనవరి22,ప్రభాతవార్త.



.విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని ఎస్సై యాదవేందర్ రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని ఉర్లుగొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పోలీస్ శాఖ వారి ఆధ్వర్యంలో విద్యార్థులకు డ్రగ్స్, గంజాయి గురించి విద్యార్థులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్సై యాదవేందర్ రెడ్డి మాట్లాడుతూ డ్రగ్స్ ఎవరైనా విక్రయిస్తున్న లేదా సరఫరా చేస్తున్న పోలీసువారి సమాచారం ఇవ్వాలని కోరారు. విద్యార్థులు జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరుకునేందుకు పుస్తక పఠనం అలవాటు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ సత్యనారాయణ, పాఠశాల ఉపాధ్యాయులు , తదితరులు పాల్గొన్నారు

## సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన

మోతె.. జనవరి 22 ప్రభాతవార్త..



.మండల పరిధిలోని సిరికొండ ,లాల్ తండ , రాఘవపురం గ్రామాలలో జాతీయ ఉపాధి హామీ పథకం నుండి మంజూరైన 15లక్షల రూపాయల వ్యయంతో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు బుధవారం కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు కీసర సంతోష్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కిసాన్ సెల్ కోఆర్డినేటర్ ముది రెడ్డి మధుసూధన్ రెడ్డి,నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

## మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు

*చౌటుప్పల్, జనవరి 22 ప్రభాతవార్త*

ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు అన్నారు. ప్రజా పాలనలో భాగంగా బుధవారం రెండో రోజు మున్సిపాలిటీలోని 2,5,8,14,16 వార్డుల్లో ప్రత్యేక గ్రామ సభలను ఏర్పాటు చేశారు. 16వ వార్డులో నిర్వహించిన వార్డు సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి నాయకత్వంలో చౌటుప్పల్ మున్సిపాలిటీలోని ప్రతి పథకానికి అర్హులైన వారికి లబ్ది చేకూర్చేందుకు పాటుపడుతున్నామన్నారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల కు నిజమైన లబ్దిదారులను ఈ వార్డు సభల ద్వారా ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో ప్రజల సంక్షేమాన్ని విస్మరించడంతో నేటికీ పేదలు ప్రభుత్వ సంక్షేమ పథకాలకు దూరంగా ఉన్నారన్నారు. అధికారంలోకి వచ్చిన నాటి నుంచి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తూ పేదలకు బరోసా కల్పించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కిందన్నారు. రెండో రోజు జరిగిన సమావేశాల్లో మున్సిపల్ కమిషనర్ కోమటిరెడ్డి నర్సింహారెడ్డి, కౌన్సిలర్లు ఎండి.బాబా షరీఫ్, కొయ్యడ సైదులుగౌడ్, కాసర్ల మంజుల శ్రీనివాస్‌రెడ్డి, సందగళ్ల విజయ సతీష్‌గౌడ్, మాజీ ఎంపిపి చిక్కా నర్సింహా, షాదీకాణా చైర్మన్ ఎండి.కరీం, నాయకులు పాశం సంజయ్‌బాబు, గుండెబోయిన ఐలయ్య, గోపనబోయిన మహేష్, కానుగుల వెంకటయ్య, కానుగు శేఖర్




ముదారాజ్, ఎండి.ఖలీల్, అన్నుబాయి, ఊడుగు శ్రీనివాస్‌గౌడ్, చిలువేరు శ్రీశైలం,14వ వార్డు ఇంచార్జీ రవీందర్, వార్డు ఆఫీసర్ ధనమ్మ, ఇందిరమ్మ కమిటీ సభ్యులు కాంశెట్టి చంద్రశేఖర్, దొడ్డి గణేష్, తండ లక్ష్మమ్మ, ఊడుగు అర్చన, రమేష్, బిల్ కలెక్టర్ మల్లికార్జున్ తదితరులున్నారు. అదే విధంగా మండలంలోని పెద్దకొండూరు, గుండ్లబావి, నేలపట్ల, అల్లాపురం, తూఫ్రాన్‌పేట, దామె, మసీదుగూడెం, ధర్మోజిగూడెం గ్రామాల్లో ప్రజా పాలన ప్రత్యేక గ్రామసభలను నిర్వహించారు. తూఫ్రాన్‌పేటలో నిర్వహించిన ప్రజా పాలన లబ్దిదారుల ఎంపిక గ్రామ సభల్లో చౌటుప్పల్ ఎసిపి పటోళ్ల మధుసూదన్‌రెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొని ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి తాడూరి వెంకట్‌రెడ్డి, మండల వ్యవసాయ శాఖ అధికారి ముత్యాల నాగరాజు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## స్నేహపూర్వక వాతావరణంలో క్రీడా పోటీలు నిర్వహించుకోవాలి

*చౌటుప్పల్, జనవరి 22 ప్రభాతవార్త*

యువతలో క్రీడా పోటీలు శారీరక దారుడ్యంతో పాటు మానసిక ఉల్లాసినికి ఎంతగానో దోహదపడుతాయని, స్నేహపూర్వక వాతావరణంలో క్రీడా పోటీలను నిర్వహించుకోవాలని చౌటుప్పల్ ఎసిపి పటోళ్ల మధుసూదన్‌రెడ్డి అన్నారు. పంతంగిలో రాజన్నసైన్యం ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి వాలీబాల్ టోర్నమెంట్స్‌ను ఆయన బుధవారం ప్రారంభించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని యువతలో దాడియున్న క్రీడా నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు ఈ క్రీడా పోటీలు ఎంతగానో దోహదపడుతాయని, ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్స్‌పెక్టర్ మన్మదకుమార్, ఐఎన్‌టియుసి రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి బోయ



రామచంద్రం, మండల కాంగ్రెస్ అధ్యక్షులు బోయ దేవేందర్, బోయ అంబేద్కర్, కడగంచి వెంకటేశం, దూడల అశోక్, జాజుల అంజయ్య, చింతల దేవరాజు, మాదగోని అంజయ్య, బోయ నర్సింహా, బీర్ల యాదయ్య, వెలిజాల జగదీష్, బోడిగె ఉపేందర్, నిర్వాహకులు బోయ వెంకట్, అంతటి జగదీష్, కడగంచి అన్వేష్, బోయ సంపత్, తూర్పింటి వంశీ, బోయ అరవింద్, బోయ రాజు, ఆనంద్, అఖిల్, ఆకాష్, శశాంక్, గణేష్ తదితరులున్నారు.

# గాంధీ సుస్థిర విజ్ఞాన సదస్సును విజయవంతం చేయండి

## గాంధీ గ్లోబుల్ ఫ్యామిలీ ర్రాష్ట ఉపాధ్యక్షులు ప్రభాకర్

*చౌటుప్పల్, జనవరి 22 ప్రభాతవార్త*

గాంధీ సుస్థిర విజ్ఞాన సదస్సును జయప్రదం చేయాలని గాంధీ గ్లోబుల్ ఫ్యామిలీ రాష్ట్ర ఉపాధ్యక్షులు గాంధారీ ప్రభాకర్ అన్నారు. బుధవారం చౌటుప్పల్ గాంధీ గ్లోబుల్ ఫ్యామిలీ సర్వసభ్య సమావేశం అధ్యక్షులు వెన్‌రెడ్డి సంధ్య రాజు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 25న ఉదయం 9 గంటలకు స్థానిక గాంధీ పార్కులో గాంధీ సుస్థిర విజ్ఞాన సదస్సు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సదస్సులో 500 గాంధీ విగ్రహాలను ఏర్పాటు చేసి వంద చెరకాల ప్రదర్శన, 500 మందితో బాల గాంధీల వేషదారణ, గాంధీ ఫోటో గ్యాలరీ, ఎద్దు గానుగ, గాంధీ విజ్ఞానానికి సంబంధించిన ప్రదర్శనలు, సాంస్కృతిక కార్యక్రమాలను, గోపూజ నిర్వహించడం జరుగుతుందన్నారు. అనంతరం చౌటుప్పల్



పురపాలిక పాలకవర్గ సభ్యులకు వీడ్కోలు సభను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ సమావేశంలో కెవిపి కృష్ణారావు, యానాల ప్రబాకర్‌రెడ్డి, యానాల రాధిక, డా॥ఉజ్జిని మంజుల, పోలోజు శ్రీలత శ్రీనివాసచారి, బొబ్బిళ్ల సంధ్య మురళి, వనం మమత, భవానీ, ఝాన్సీ, బద్దం స్వప్న, సువర్ణ లక్ష్మీ, మునుకుంట్ల పద్మావతి, షామిని, లక్ష్మీ, విజయ, కీర్తన, చందన, సంధ్య, నికిత తదితరులున్నారు.

## అర్హులైన వారందరూ గ్రామసభల్లో దరఖాస్తు చేసుకోండి

### మండల ప్రత్యేకాధికారి రాజేశ్వరరావు

*నేరేడుచర్ల, జనవరి 22*

అర్హులైన వారందరూప్రభుత్వ మంజూరు చేస్తున్న సంక్షేమ పథకాలకు గ్రామ సభల్లో దరఖాస్తు చేసుకోవాలని మండల ప్రత్యేక అధికారి రాజేశ్వరరావు అన్నారు. బుధవారం మండలంలోని బోడల్ దిన్నె లో ప్రజాపాలనలో భాగంగా నిర్వహించిన గ్రామసభలో పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం ప్రకటించిన లిస్ట్ లో పేరు రాకపోయినప్పటికి ఆందోళన చెందాల్సిన పని లేదన్నారు. నిజమైన అర్హులకు పథకాలు అందుతాయని, రానివారు దరఖాస్తులు చేసుకోవాలని కోరారు. రెండవ రోజు మండలంలోని బోడల దిన్నె, సోమారం, కల్లూరు గ్రామాల్లో, మున్సిపాలిటీ పరిదిలోని 3,4,11 వార్డుల్లో గ్రామసభలు నిర్వహించి అర్హులైన లబ్దిదారుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. కార్యక్రమాలలో ఎంపీడీఓ సోమసుందర్ రెడ్డి. తాసీల్దార్ సురగి సైదులు, ఎంపీఓ హరిసింగ్ ,మున్సిపల్ చైర్మన్ బచ్చులకూరి ప్రకాశ్, కమీషనర్ యడవల్లిఅశోక్ రెడ్డి, మండల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొణతం చిన్న వెంకటరెడ్డి ,నూకల సందీప్ రెడ్డి ఎస్సై ఐరవీందర్ నాయక్, కౌన్సిలర్లు షేక్ బాషా, నూకల సుగుణమ్మ, రణపంగ నాగయ్య, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తాళ్ల సురేష్ రెడ్డి, ఏపీఓ శేఖర్, ఆర్ ఐ నరసయ్య,ఎపీఎం నాగేందర్, మండల వ్యవసాయ అధికారిజావిద్, డిప్యూటీ తాసిల్దార్ మోనిక, సీనియర్ అసిస్టెంట్ చంద్రమ్మ, కార్యదర్శులు, వార్డు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



## యూత్ కాంగ్రెస్ జాతీయ కార్యదర్శి సురభి ద్వివేదిని కలిసిన మౌనిక రమేష్‌గౌడ్

*చౌటుప్పల్, జనవరి 22 ప్రభాతవార్త*



హైద్రాబాద్‌లోని గాంధీ భవన్‌లో బుధవారం యువజన కాంగ్రెస్ రాష్ట్ర కమిటీ తొలి కార్యవర్గ సమావేశంలో జాతీయ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి, తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ఇంచార్జీ సురభి ద్వివేది ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పెద్దగోని మౌనిక రమేష్‌గౌడ్ మర్యాద పూర్వకంగా కలిశారు. కాంగ్రెస్ సంక్షేమ పథకాలను ప్రజలకు అందించడంతో పాటు యూత్ కాంగ్రెస్ బలోపేతం కోసం పాటుపడాలని సూచించినట్లు మౌనిక రమేష్‌గౌడ్ తెలిపారు.

## అన్ని దానాల్లో కెళ్ల విద్యాదానం గొప్పది



### డిఈఓ సత్యనారాయణ

*సంస్థాన్‌నారాయణపురం, జనవరి 22 ప్రభాతవార్త*

అన్ని దానాల్లో కెళ్ల విద్యాదానం గొప్పదని, ప్రభుత్వ విద్యా వ్యవస్థను మరింత బలోపేతం చేయడం కోసం ప్రతి ఒక్కరు పాటుపడాలని డిఈఓ సత్యనారాయణ అన్నారు. రిలయబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రభుత్వ విద్యాలయాల్లో పదో తరగతి చదువుతున్న విద్యార్థినీ, విద్యార్థులకు ఉదయం, సాయంత్రం సమయాల్లో రూ.1.50 లక్షలతో సమకూర్చిన అల్పాహారం పొట్లాలను అందజేశారు. ఈ సందర్భంగా డిఈఓ సత్యనారాయణ మాట్లాడుతూ పేద విద్యార్థులకు తమ వంతు సహాయంగా దాతలు ముందుకు వచ్చి ఇలాంటి ప్రోత్సాహాలను అందించాలన్నారు. తాను ప్రభుత్వం ఏర్పాటు చేసిన నవోయద విద్యాలయాల్లోనే విద్యను అభ్యసించానన్నారు. తాను సంపాదించిన దాంట్లో కొంత భాగాన్ని పేద విద్యార్థుల అభ్యున్నతికి కేటాయించాలన్న లక్ష్యంతో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ట్రస్టు మేనేజింగ్ ట్రస్టీ తుపాకుల రవిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంఇఓ గోళి శ్రీనివాస్, సుక్కా సుదర్శన్, ప్రధానోపాధ్యాయులు రమాదేవి, ఉషారాణి, హనుమంతు, కె.ఉదయ, నర్రా నర్సింహారెడ్డి, దీపా జోషి తదితరులున్నారు.

## చివరి లబ్దిదారుడికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించాలి

*సంస్థాన్‌నారాయణపురం, జనవరి 22 ప్రభాతవార్త*



గ్రామీణ ప్రాంతాల్లోని చివరి అర్హుడైన ప్రతి లబ్దిదారుడికి ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందించాలన్న లక్ష్యంతో అధికారులు ముందుకు సాగాలని చౌటుప్పల్ ఆర్డిఓ శేఖర్‌రెడ్డి అన్నారు. ప్రజా పాలన గ్రామ సభల్లో భాగంగా బుధవారం గుడిమల్కాపురం గ్రామంలో నిర్వహించిన గ్రామ సభలో ఆయన పాల్గొని ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరు గ్రామ సభలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో మన్నె నర్సింహారెడ్డి, అంతటి ధన్‌రాజుగౌడ్, సుర్వి శంకర్‌గౌడ్, మన్నె అనంతరెడ్డి, ఊడుగు సందీప్, సయ్యద్ బాషా, సాహేబ్ హుస్సేన్, గాదె సైదులు తదితరులున్నారు.

# దివిస్ లేబరేటరీస్ గ్రామాల అభివృద్ధికి తోడ్పాటు అందించడం అభినందనీయం

వలిగొండ డిసెంబర్ 22 ప్రభాతవార్త:

గ్రామాల అభివృద్ధికి చౌటుప్పల్ మండలంలోని దివిస్ లేబరేటరీ తోడ్పాటు అందించడం అభినందనీయమని పంచాయతీ కార్యదర్శి అపర్ణ అన్నారు. బుధవారం మండలంలోని జాలికాలువ గ్రామంలో నూతనంగా అంగన్వాడి భవన నిర్మాణం, పిల్లాయపల్లి కాలువలో గుర్రపు డెక్క తొలగింపునకు పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భవన నిర్మాణానికి గుర్రపు డెక్క తొలగింపుకు 25 లక్షల రూపాయలు వెచ్చించి నిర్మించడం జరుగుతుందని, గ్రామంలో అంగన్వాడి భవనం లేదని అధికారుల దృష్టికి తీసుకెళ్లిన వెంటనే విధులు మంజూరు చేసి భవన నిర్మాణానికి శ్రీకారం చుట్టడం అభినందనీయమని కొనియాడారు. ఈ



కార్యక్రమంలో దివిస్ ప్రతినిధులు సాయి కృష్ణ, వెంకటేశ్వర్లు, స్థానికులు మద్దెల సందీప్, నరేందర్ రెడ్డి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా మల్లికార్జున స్వామి కళ్యాణం

రామన్నపేట జనవరి 22 ప్రభాతవార్త



రామన్నపేట పట్టణ కేంద్రంలో బుధవారం బెక్కం నిఖిల్ స్వామి ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీశ్రీశ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి దేవాలయం ఆరవ వార్షిక మహోత్సవం సందర్భంగా స్వామివారి దివ్య కళ్యాణ ంను కన్నుల పండుగ గా నిర్వ హించారు. గణపతి పూజ అనంతరం ఎదుర ఎదురుకోళ్లకార్యక్రమం నిర్వహించారు. జంధ్యాధారణ, జీలకర్ర బెల్లం ధారణ, కన్యాదానం, మాంగల్య ధారణ వేడుకలను శాస్త్రం నిర్వహించారు. ఒగ్గు కళాకారుల బృందం స్వామి వారి దివ్య చరిత్రను వినిపించారు. మహిళలు వడి బియ్యం పోశారు. ఆలయ నిర్వహకుడు బెక్కం నిఖిల్ స్వామి,మఠం శశిధర్,వీర మహేశ్వర ఆర్చక బృందం ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించి భక్తులకు అన్నదానం చేశారు.ప్రాంత ప్రజలు మల్లన్న స్వామి ఆశీస్సులతో సుఖసంతోషాలతో వర్ధిల్లాలినకిరేకల్ ఎమ్మెల్యే వీరేశంమలన్న స్వామి ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో వర్ధిల్లాలని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం తెలిపారు. బుధవారం ఆయన మల్లికార్జున స్వామి దేవాలయం లో స్థానిక నాయకులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ ప్రజలు భక్తి భావన పెంపొందించుకోవాలని కోరారు. ఆయన వెంట మాజీ సర్పంచులు గోదాసు శిరీష పృథ్వీరాజ్,ఉప్పు ప్రకాష్,జినుకల ప్రభాకర్, జెల్ల వెంకటేష్, ఎండి రెహాన్,సాల్వేరు రోజా లింగం కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు ఎండి జమీరుద్దీన్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బట్టే సంతోష్ కుమార్, ఎండి అక్రమ్, కోట సుధాకర్, మోటి రమేష్, గొలుసుల ప్రసాద్, మాంద్ర నరేష్ (బుల్లెట్) మరియు భక్తులు పాల్గొన్నారు.

# అర్హులందరికీ ప్రభుత్వ పథకాలను అందిస్తాం ఎమ్మెల్యే కుంభం

భువనగిరి రూరల్ జనవరి 22 ప్రభాతవార్త

: అర్హులైన నిరుపేద ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తామని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. పట్టణ కేంద్రంలోని23 వ వార్డులో వార్డు సభకు ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలనలో భాగంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం 6 గ్యారంటీ పథకాలను ప్రజలందరికీ అందించాలని ప్రజా సమస్యలను పరిష్కరించడానికి ప్రజల వద్దకే అధికారులను వచ్చే విధంగా వార్డు సభలు ఏర్పాటు చేసి ప్రజల నుండి నేరుగా అర్జీలను తీసుకోవడం జరుగుతుందని ఖాళీ స్థలం కలిగి ఉండి ఇండ్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా 5 లక్షల రూపాయలతో ఇండ్లు నిర్మాణం చేపిస్తామని, గత పది సంవత్సరాల నుండి నూతనంగా వివాహాలు చేసుకున్న దంపతులకు రేషన్ కార్డు లేక అనేక ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందకపోవడం వల్ల పేద ప్రజలకు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొన్నారాని రేషన్ కార్డు లేని ప్రతి ఒక్కరికి నూతనంగా రేషన్ కార్డులు అందిస్తామని అన్నారు, అలాగే రైతు భరోసా పథకం ద్వారా



వ్యవసాయ యోగ్యమైన భూములకు 12000 రూ, పంట పెట్టుబడి అందిస్తామని అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం కాలంలోనే పేద ప్రజలకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రజలందరికీ అందే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, గ్రంథాలయ చైర్మన్ అవేస్ చిస్తీ, మున్సిపల్ కమిషనర్ రామానుజుల రెడ్డి,మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్, వార్డు కౌన్సిలర్ పడిగల ప్రదీప్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కొల్లూరి రాజు, బర్రె మహేందర్, తోట మహేందర్, బర్రె నరేందర్, కసరబోయిన సాయి ప్రభాకర్, పోకల నాగరాజు,పట్నం వేణుగోపాల్, బర్రె క్రాంతి, గోపేరాజు, బుషపాక రవి, పూజిత,రాధిక,ఇందిరా వార్డు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అధికారుల అలసత్వానికి నిదర్శనం ఈ (సి సి) రోడ్డు నిర్మాణం

: వేములపల్లి, జనవరి 22 ప్రభాత వార్త.

అది బజారు కాకున్నా, వారి సొంత గృహానికి,సి సి రోడ్డు వేసిన, అధికారు లు, కాంట్రాక్ టర్ల నిర్వాహకం, ప్రభుత్వ సొమ్ము రోడ్డు పాలు, కాదు కొందరి ఇంటిపాలు, పల్లెలు పరిశుభ్రంగా ఉండాలనే లక్ష్యంతో ప్రభుత్వం సీసీ రోడ్లను ఇటీవల మంజూరు చేసింది. కాగా సంబంధిత శాఖ అధికారుల పర్యవేక్షణ లోపంతో, కాంట్రాక్టర్ల ఇష్టా రాజ్యంతో సీసీ రోడ్ల నిర్మాణ పనుల్లో పలు అవకతవకలు చోటు చేసుకుంటున్నాయని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇందులో భాగంగా వేములపల్లి మండలం తిమ్మారెడ్డిగూడెం గ్రామంలో ఉపాధి హామీ పథకంలో భాగంగా పది లక్షల రూపాయలు సీసీ రోడ్ల నిర్మాణానికి మంజూరు అయ్యాయి. అయితే ఆ గ్రామంలో సంబంధిత శాఖ అధికారుల పర్యవేక్షణ లోపమో, లేక కాంట్రాక్టర్లతో అధికారులు కుమ్మక్కయ్యారో తెలియదు కానీ.. గ్రామంలోని వాళ్ళు కాలనీలో వేయాల్సిన సీసీ రోడ్లను కొంతమంది ఇంటి ఆవరణలో వేయడం ఎందని గ్రామంలోని పలు వీధుల్లో వేయాల్సిన సీసీ రోడ్లను, ఇళ్లల్లో వేయాల్సిన అవసరం ఏముందని పలువురు గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు. బజార్ల లో ఎస్తే బాత్రూం బజార్లో ఎలా ఉందని ప్రజలు వాపోతున్నారు ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘించి ఇక్కడ సీసీ రోడ్ల నిర్మాణం జరిగిందని ఆరోపించారు.

# .పారదర్శకంగా లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ

తిపురారం. ప్రభాతవార్త:

అర్హులైన పేదలకు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల లబ్ధిదారుల ఎంపిక పార దర్శకంగా చేపడుతున్నట్లు తహసీల్దార్ గాజుల ప్రమీల అన్నారు. ప్రజా పాలన గ్రామసభల్లో భాగంగా బుధవారం మండలములోని బొర్రాయిపాలెంలో నిర్వహించిన గ్రామ సభలో ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈనెల 26 నుండి అమలు చేయనున్న ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలలో అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేసే ప్రక్రియలో భాగంగా ఈనెల 16 నుండి 20 వరకు అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి రూపొందించిన ముసాయిదా జాబితా గ్రామ సభలో చదివి వినిపించారు. వాటిపై అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలని, అర్హులైన లబ్ధిదారులు జాబితాలో పేర్లు లేనప్పటికీ ప్రస్తుత గ్రామసభలో దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. పథకాల అమలు లబ్ధిదారుల ఎంపిక నిరంత ర ప్రక్రియని లబ్ధిదారులు ఆందోళన చెందకుండా గ్రామ సభకు అందుబాటులో లేకున్నప్పటికీ మండల పరిషత్ కార్యాలయంలో ప్రత్యేక ఏర్పాటు చేసిన కౌంటర్లు తమ దరఖాస్తులను అందజేసుకోవచ్చన్నారు. రైతు భరోసా పథక క్షేత్రస్థాయి అమలులో భాగంగా ఏ ఈ ఓ ఎల్.స్వాతి గ్రామ సభలో సాగుకు యోగ్యం కాని భూముల వివరాలపై అభ్యంతరాలు వ్యక్తం కాగక్షేత్రస్థాయి పరిశీలన అనంతరం పూర్తి పారదర్శకతతో జాబితా రూపొందించాలని ఆదేశించారు. ఏఆర్ఐ సంతోషి, పంచాయతీ కార్యదర్శులు గజ్జె ల అనిత, అజ్మత్, తదితరులున్నారు.

# మళ్లీ దరఖాస్తు చేసుకోవాలని మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

. రాజాపేట జనవరి 22 ప్రభాతవార్త

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రజా పాలన పేరుతో గ్రామసభ నిర్వహించి ప్రజల నుంచి దరఖాస్తుల స్వీకరించిందని, ఆ తర్వాత సమగ్ర సర్వే ప్రతి ఇంటికి వెళ్లి అధికారులు సర్వే చేశారని మళ్లీ ఇప్పుడు దరఖాస్తులు చేసుకోవాలని గ్రామ సభలు నిర్వహించడం ప్రజలను మోసం చేయడమేనని ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్ ఆరోపించారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ప్రభుత్వం దగ్గర పూర్తి సమాచారం ఉన్నప్పటికీ ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులు, రైతు భరోసా ఆత్మీయ భరోసా లబ్ధిదారులను మోసం చేయడానికి కాలయాపన చేయడానికి ప్రభుత్వ మళ్ళీ మళ్ళీ దరఖాస్తులు తీసుకుంటుంది అన్నారు. ప్రతి గ్రామ సభలో టిఆర్ఎస్ కార్యకర్తలు ప్రజలకు అవగాహనపరిచి ప్రభుత్వం చేసే మోసాన్ని ఎండగట్టాలని పిలుపునిచ్చారు. 26వ తేదీ లోపు అర్హులను గుర్తించి పథకాలు అందించకుండా కాలయాపన చేస్తే ప్రభుత్వం పతనం ఖాయమని ప్రజల ఈ ప్రభుత్వానికి రానున్న ఎన్నికల్లో బుద్ధి చెబుతారని పిలుపునిచ్చారు.

# ఎమ్మెల్యే సునీత రాజపేట టిఆర్ఎస్ శ్రేణులు

రాజపేట, జనవరి 22 ప్రభాతవార్త



ఎమ్మెల్సీ కవిత, మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత తో పాటు రాజపేట టిఆర్ఎస్ నాయకులు, ప్రతినిధులు, కార్యకర్తలు బుధవారం జరిగిన యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి గిరి ప్రదక్షణ, పూజా కార్యక్రమంలో అధిక సంఖ్యలో పాల్గొన్నారు. రాజపేట మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్ ఆధ్వర్యంలో టిఆర్ఎస్ శ్రేణులు పాల్గొన్నారు. ఉదయం 5 గంటలకు యాదగిరిగుట్టకు చేరి ఎమ్మెల్సీ కవిత మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీతతో పాటు గిరిప్రదక్షిణలో పాల్గొన్నారు. అనంతరం శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్, ఉపాధ్యక్షులు ఎర్రగోకుల జశ్వంత్, మాజీ ఎంపీపీ గోపగాని బాలమణి యాదగిరి గౌడ్, సర్పంచ్ల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు గుంటి మధుసూదన్ రెడ్డి, టిఆర్ఎస్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి మొలుగు సోమలింగం, కొత్తజాల తాజా మాజీ సర్పంచి ఠాగూర్ ధర్మేందర్ సింగ్, కనకయ్య తదితరులు పాల్గొన్నారు

# విగ్రహం తొలగించాలని నోటీసులు

మిర్యాలగూడ,జనవరి 22 ప్రభాతవార్త



మిర్యాలగూడ పట్టణంలోని ఎంపిడిఓ కార్యాలయం ప్రాంగణంలో ఉన్న మున్సిపల్ పార్క్‌లో అనుమతి లేకుండా ఏర్పాటు చేసిన గంగాధర్‌విగ్రహాన్ని తొలగించాలని మిర్యాలగూడ మున్సిపల్ కమిషనర్ యూసుఫ్ కోరారు. బుధవారం టీపిఎస్ సిబ్బందితో కలిసి పార్క్‌ని పరిశీలించినోటీసులు అతికించి మాట్లాడారు. పాలకవర్గం తీర్మాణం మేరకు విగ్రహం ఏర్పాటు చేసినట్లు చైర్మన్ భార్గవ్ పేర్కొనగా అది చెల్లదని అన్నారు.జిల్లా కలెక్టర్ అధ్యక్షతన, మున్సిపల్ పంచాయతీరాజ్, టిపిఎస్, అర్‌అండ్‌బి అధికారుల కమిటి అనుమతి మాత్రమే చెల్లుబాటు అవుతుందన్నారు.తక్షణమే ఏర్పాటు చేసిన వారే విగ్రహం తొలగించాలని లేదంటే మున్సిపల్‌శాఖ అధ్వర్యంలో తొలగిస్తామని కమిషనర్ హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో టిపివో సోమయ్య, డిఈ వెంకన్న, టిపిఎస్ అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆధార్ కేంద్ర సేవలను వినియోగించుకోండి

. త్రిపురారం.ప్రభాతవార్త:

స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రభుత్వశాశ్వత ఆధార్ కేంద్ర సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో కున్ రెడ్డి విజయ కుమారి అన్నారు. బుధవారం ఆమె స్థానికంగా మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల మేరకు వినియోగదారులు చిన్నపిల్లలకు నూతన ఆధార్ కార్డులు, పేరు, చిరునామా మార్చుకోవడం, బయోమెట్రిక్ ఆధార్ కార్డులో మార్పులు, చేర్పుల కొరకు విద్యార్థుల ఆధార్ నవీకరణ, ఫోన్ నెంబర్ను అనుసంధానం చేసుకోవడం తదితర సేవలు ప్రభుత్వ శాశ్వత ఆధార్ కేంద్రంలో లభ్యం అవుతాయన్నారు. పూర్తి సమగ్ర సమాచారంతో ఆధార్ కేంద్రం పనివేళల్లో ఈ అవకాశం వినియోగించుకోవాలన్నారు.

# ఐదుగురు సీఎంలు మారినా

**.అడుగులు ముందుకు పడని బునాదిగాని కాల్వ పనులు, అసంపూర్తిగా కాల్వల నిర్మాణం**


**భూ నిర్వాసితులకు పరిహారం చెల్లించని ప్రభుత్వం, సాగునీటి కి ఆశగా ఎదురు చూస్తున్న రైతులు**

**టెండర్ దశలోనే ఆగిన పనులు**

*భువనగిరి ,జనవరి 22 ప్రభాతవార్త :*

ఐదు ముఖ్యమంత్రులు మారిన ఈ ప్రాంత వ్యవసాయ రైతంగానికి పెద్దదిక్కుగా మారిన పునాదిగాని కాలువ దశ దిశ మాత్రం మారడం లేదు .సాగునీటి వనరులు లేకుండా ఎడారిగా మారిన యాదాద్రి భువనగిరి జిల్లాను శాసశ్యామలంగా తీర్చిదిద్దాలనే మహోన్నత లక్ష్యంతో నేతలు శ్రీకారం చుట్టిన బునాది గాని కాలువ తవ్వకంపనులు అసంపూర్తిగానే ఆగిపోతున్నాయి. వృథాగా పోతున్న మూసీ జలాలను వినియోగంలోకి తెచ్చేందుకు, చిన్న నీటి వనరులకు మళ్లించి సాగునీరు అందించి బీడు భూములను సస్యశామలం చేయాలన్న లక్ష్యంతో చేపట్టిన బునాదిగాని(ధర్మారం) కాల్వ పనులు నత్తనడకన సాగుతున్నాయి. సుమారు 15 ఏళ్ల క్రితం చేపట్టిన ఈ కాల్వ పనులు అక్కడక్కడ తవ్వి వదిలేయడంతో ఆ కాలువ కూడా పూడిపోతున్నది. బీబీనగర్, భువనగిరి , వలిగొండ , మోటకొండూర్, ఆత్మకూర్ (యం), మోత్కూర్ ,అడ్డగూడూర్ మండలాల్లోని సుమారు 20 వేల ఎకరాల బీడు భూములకు సాగు నీరు అందించేందుకు బునాదిగాని కాల్వకు రామన్నపేటలో 2005 ఏప్రిల్ 10న దివంగత సీఎం వై ఎస్.రాజశేఖర్ రెడ్డి, 2006 ఏప్రిల్ 24న మోత్కూర్ మండలం ధర్మారం చెరువు వ ద్దఅప్పటి రామన్నపేట ఎమ్మెల్యే ఉప్పునూతల పురుషోత్తం రెడ్డి, మంత్రి శత్రుచర్ల విజయరామరాజు ల చేతుల మీదుగా శంకుస్థాపన చేశారు. 19 ఏళ్లు గడిచిపోతున్న నేటికీ ఈ కాలం నిర్మాణ పనులు అసంపూర్తిగానే అర్ధాంతరంగా ఆగిపోయాయి. వాస్తవంగా ఈ కాలువ నిర్మాణం 19 గ్రామాల మీది నుంచి వెళ్తుంది .బీబీనగర్ మండలం మక్తాఅనంతారం నుంచి మోత్కూరు మండలం ధర్మారం వరకు బునాదిగాని కాలువ నిర్మాణానికి ప్రభుత్వం రూ14.53 కోట్ల నిధులు మంజూరు చేసింది. కాగా కాల్వ నిర్మాణాన్ని మూడు దశల్లో చేపట్టగా బీబీనగర్ మండలం మక్తా అనంతారం నుంచి ముగ్ధదుంపల్లి కత్వ వరకు(28 కిలోమీటర్లు) మొదటి దశకు రూ.3 కోట్లు, అక్కడి నుంచి వలిగొండ మండలం పాహిల్వాన్ పురం వరకు(20 కిలోమీటర్లు) రెండో దశకు రూ.2.23 కోట్లు, పాహిల్వాన్ పురం నుంచి మోత్కూర్ మండలం ధర్మారం చెరువు వరకు చేపట్టిన మూడో దశకు(43 కిలోమీటర్లు) ఖి ధర్మారంఖి కాలువగా అధికారులు నామకరణం చేశారు. దీని నిర్మాణం కోసం రూ.9.30 కోట్లు కేటాయించారు. మోత్కూర్, అడ్డగూడూర్ మండలాల్లోని 23 గ్రామాల్లో 25 చెరువులను నింపడం తో పాటు 11,844 ఎకరాలకు సాగు నీరందించాల్సి ఉంది. కాలువ పనులు 2009లో పూర్తి కావాల్సి ఉన్నా కాంట్రాక్టర్ల అలసత్వం, అధికా రుల పర్యవేక్షణ లోపంతో కాల్వ పనులు అస్తవ్యస్తంగా, అసంపూర్తిగా ఉన్నాయి. పరిహారం కోసం పనులను అడ్డుకుంటున్న రైతులు కాలువ నిర్మాణంలో భూములు కోల్పోయిన రైతులకు సరైన పరిహారం ఇవ్వక పోవడంతో రైతులు పనులను అడ్డుకుంటున్నారు. అప్పట్లో భూముల ధరలు తక్కువగా ఉండటం, సాగునీరు వస్తుందన్న ఆశతో రైతులు పరిహారం విషయంలో డిమాండ్ చేయలేదు. అప్పటి ప్రతి పాదనల ప్రకారం కొంత మంది రైతులకు పరిహారం చెల్లించగా, నిధుల కొరత కారణంగా మిగతా రైతులకు





చెల్లించలేదు. 2010లో మళ్లీ భూ సేకరణకు సర్వే చేయడంతో భూముల ధరలు పెరగడంతో పరిహారం అమాంతం పెరిగిపోయింది. దీంతో మార్కెట్ రేట్ ప్రకారం పరిహారం ముందుగానే చెల్లించాలని డిమాండ్ చేయడంతో మోత్కూరు మున్సిపల్ పరిధిలోని కొండగడప వరకు వచ్చి కాల్వ పనులు ఆగిపోయాయి. గతంలో అప్పటి జాయింట్ కలె క్టర్ నీతు ప్రసాద్, భువనగిరి ఆర్డీవో ముత్యంరెడ్డి కాలువ పనులను పరిశీలించి పనకబండ, ఆరెగూడెం బుజిలాపురం గ్రామాల్లో పలువురు రైతులకు ఎకరాకు రూ.5.20 లక్షల చొప్పున పరిహారం అందించారు. మిగతా వారు ప్రభుత్వం ప్రకటించిన పరిహారంకుఅంగీకరించకపోవడంతో పనులు ముందుకు సాగలేదు.సాగునీరు అందే గ్రామాలివే... బీబీనగర్, భువనగిరి, వలిగొండ, మోటకొండూర్, ఆత్మకూరు(ఎం), మోత్కూర్, అడ్డగూడూర్ మండలాల్లో 89.60 కిలోమీటర్ల కాల్వ పనులు పూర్తయితే 541 చెరు వులు, 49 గ్రామాల రైతులకు సాగునీరు అందనుంది. నేరుగా లబ్దికూరే గ్రామాలు బ్రహ్మణపల్లి, ఎర్రబేటితండా, మగ్దుంపల్లి, నవాత్ పల్లి, తుక్కాపురం, ఎర్రంబల్లి, ఎడ్లమోటబావి, తుర్కపల్లి, అనాజిపురం, నందనం, పహిల్వాన్‌పురం, బునాదిగానిచెరువు, టేకుల సోమారం, ఎదుళ్లగూడెం, రెడ్లరేపాక, జుట్నిబావితండా, లింగరాజుపల్లి, పులిగిళ్ల, కాటెపల్లి, సర్వేపల్లి, నాంచారిపేట, రాయిపల్లి, కొండాపురం, తుక్కాపురం, ర హీంఖాన్‌పేట, కూరెళ్ల, పుల్లాయిగూడెం, పనకబండ, రాజన్నగూడెం, ఆరెగూడెం, మోత్కూరు, బుజిలాపురం, కొండగడప, పాటిమట్ల, దాచారం, డి.రేపాక, అడ్డగూడూరు, ధర్మారం గ్రామాలు ఉన్నాయి.బునాదిగాని కాల్వ పునరుద్ధరణ, ఆధునికీకరణ పనులకు సీఎం కేసీఆర్ రూ.85.60 కోట్లు ప్రకటించడంతో కాల్వ పనులకు మోక్షం లభించేనా అని రైతులు ఆశగా ఎదురు చూశారు. 55.35 క్యూసెక్కుల కెపాసిటీ తో 2.50 మీటర్ల వెడల్పు, మీటర్ లోతు తో ప్రారంభించిన కాల్వతో చివరి వరకు నీరు రాదని గుర్తించి 300 క్యూసెక్కుల కెపాసిటీ, 13 మీటర్ల వెడల్పు, 4 మీటర్ల లోతుతో కాల్వ పునరుద్ధరణకు, రైతులకు పరిహారం కోసం 2017 మేలో చౌటుప్పల్ వచ్చిన సీఎం కేసీఆర్ రూ.85.60 కోట్లు ప్రకటించారు. మోత్కూర్ మండలం పనకబండ వద్ద 2017 నవంబర్ 5న తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్, మోటకొండూర్ మండలం నాంచారిపేట వద్ద ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత కాల్వ పునరుద్ధరణ పనులకు శంకుస్థాపన చేశారు. కాల్వ పునరుద్ధరణ పనులు ప్రారంభించి కొన్ని రోజులు చేసినా బండరాళ్లు వచ్చిన చోట, అక్కడక్కడ అసంపూర్తిగా వదిలేశారు. కల్వర్టులు నిర్మించలేదు. దశాబ్దాలు గడిచిపోతున్న బునాది గాని కాలువ ద్వారా సాధునీరు లభిస్తుందని గంపల ఆశలతో అన్నదాతలు ఆశగా ఎదురుచూస్తున్నారు. ఇటీవల ఆలేరు, బోనగిరి ,మునుగోడు, తుంగతుర్తి ఎమ్మెల్యే లు బీర్ల ఐలయ్య, కుంభం అనిల్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, మందుల సామేల్ తో పాటు భువనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డిలు పట్టుబట్టి అసంపూర్తిగా ఆగిపోయిన బునాదిగాని కాలులను యుద్ధ ప్రాతిపదిక మీద పూర్తిచేయాలని కోరుతూ సాక్షాత్తు ఇరిగేషన్ శాఖ మంత్రి దృష్టికి సమస్యను తీసుకుపోయి నిధులను మంజూరు చేయించుకోగలిగారు. ప్రభుత్వం ఇటీవల 290 కోట్ల నిధులను మంజూరు చేస్తున్నట్లు ప్రకటించింది. ఇందుకు అవసరమైన పనులను చేపట్టేందుకు గుత్తదారులు సైతం ముందుకు వచ్చినట్లు తెలుస్తుంది. ప్రస్తుతం ఈ కాల్వ హైదరాబాద్ సీఈ కంట్రోల్ లో ఉంది. బునాదిగాని కాల్వ పై ఇటీవలే హైదరాబాద్ లో అధికారులతో సమావేశం జరిగిందని, త్వరలోనే అధికారిని నియమిస్తారని చెబుతున్నారు. ఈ కాల్వ నిర్మాణంలో సుమారుగా 287 ఎకరాల భూమిని రైతుల నుంచి సేకరించి 23.36 కోట్ల నిధులను రైతులకు నష్టపరిహారం చెల్లించాల్సి ఉంది .ఇప్పటివరకు కేవలం నూట తొంబై ఎకరాలకు మాత్రమే 13.50 కోట్ల రూపాయలను రైతులకు నష్టపరిహారం చెల్లించింది. మరో 97 ఎకరాలకు సంబంధించిన నష్టపరిహారం సుమారుగా 10.18 కోట్ల రూపాయలను రైతులకు చెల్లించాల్సి ఉంది. ప్రభుత్వం పూర్తి స్థాయిలో నిధులు విడుదల చేసి రైతులకు పరిహారం ఇవ్వడంతో పాటు కాల్వను పూర్తి చేయాలని రైతులు కోరుతున్నారు. చిన్న నీటి వనరులను బలోపేతం చేసి రైతులకు సాగునీరు అందించాలని, బునాదిగాని కాల్వను బస్వాపురం రిజర్వాయర్ కు అనుసంధానం చేయాలని రైతు సంఘాలు డిమాండ్ చేస్తున్నారు. ఇటీవలికాలంలో మూసీ జలాలు ఫ్యాక్టరీల రసాయనాలతో తీవ్రంగా కలుషితం కావడంతో ఆ నీటితో పంటలకు, భూములకు నష్టం వాటిల్లుతుందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో బస్వాపురంకు బునాదిగాని కాల్వను అనుసంధానం చేసి గోదావరి జలాలు అందించాలని రైతులు, ప్రజా ప్రతినిధులు కోరుతున్నారు.

# ఇంకెన్ని సార్లు దరఖాస్తులు పెట్టాలి?



## గ్రామ సభల్లో అధికారులు నిలదీసిన గ్రామస్తులు

## ప్రజలు ఎలాంటి ఆందోళన గురికావొద్దు

*బీబీనగర్ జనవరి 22, ప్రభాతవార్త:*

మండలంలోని రాఘవాపురం, నెమురగొముల, జమిలాపేట, అన్నం పట్ల, పడమటి సోమారం, రావిపాడ్ తండా, పెద్ద పలుగు తండా, లక్ష్మీదేవి గూడెం, భట్టుగూడెం, గ్రామాల్లో బుధవారం ప్రజాపాలన గ్రామసభలు నిర్వహించారు. నెమురగొముల, రాఘవాపురం గ్రామాల్లో జరిగిన ప్రజాపాలన కార్యక్రమంలో గ్రామస్తులతోపాటు బీఆర్ఎస్ నాయకులు అధికారులను నిలదీశారు. లబ్దిదారుల జాబితాలో తమ పేర్లు లేవని, ప్రజాపాలన పేరు చెప్పి ఉన్నోడికి అన్ని పథకాలు వర్తింపజేస్తూ అసలైన పేదవాడిని విస్మరిస్తున్నారని ప్రజలు ఆందోళన వ్యక్తం చేశారు. గుంట భూమిలేని నిరుపేదలమైన మాకు రేషన్ కార్డులు ఇవ్వకుండా ఎకరాలకేకరాల భూములు ఉన్న వారి పేర్లు లిస్ట్ లో ఉంటున్నాయని అన్నారు. ఇంకా ఎన్నిసార్లు దరఖాస్తు పెట్టుకోవాలని అన్నారు. అధికారులు మళ్లీ దరఖాస్తు చేసుకోవాలి అనడంలో అర్థం లేదని గతంలో ప్రజా పాలనలో దరఖాస్తులు పెట్టిన వాటి పరిగణలకు తీసుకోరా అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ నాయకులు సంకూరి నాగరాజు, జక్కి నగేష్ మాట్లాడుతూ అధికార పార్టీ చెందిన వారికి మాత్రమే ప్రభుత్వ పథకాలను వర్తింప చేస్తున్నారని ఆరోపించారు. నిజమైన లబ్ధిదారులను విస్మరిస్తూ ఉన్న వారికే ప్రభుత్వ పథకాలను అప్పజెప్తున్నారని అన్నారు. అధికారులు, పోలీసులు సర్ది చెప్పడంతో పరిస్థితి సర్దుమనిగింది.



జిల్లా కలెక్టర్ హనుమంతరావు రాఘవాపురం గ్రామంలో జరుగుతున్న ప్రజాపాలన గ్రామసభను జిల్లా కలెక్టర్ హనుమంతరావు సందర్శించారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల గురించి గ్రామస్తులకు కలెక్టర్ వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అర్హులైన ప్రతి పేదవాడికి ప్రభుత్వ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ప్రజలు ఎలాంటి ఆందోళనకు గురికావద్దని చెప్పారు. ఆయా కార్యక్రమాల్లో తహసిల్దార్ శ్రీధర్, ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి, ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.